ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

గురువారము, ఫిబ్రవరి 25, 2010

13 వ శా. స. IV సమావేశము, వాల్యూం -- II నంబరు --2

శక సంవత్సరము – 1931, ఫాల్గుణం – 6

**THURSDAY, THE 25th FEBRUARY, 2010**

13 L.A. IV SESSION, VOL—II No. - 2

6- **Phalgun**, 1931 - S.E.

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి |
| ఉప సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| కార్యదర్శి | ః | శ్రీ ఎస్. రాజ సదారాం |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ ఎ. రాంరెడ్డి<br>శ్రీమతి వి.గిరిజాసుందరి |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయిలక్ష్మి<br>శ్రీ జి. వెంకటకృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వి. ప్రభ<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీమతి బి. నర్సమ్మ<br>శ్రీ పి. రవీందర్ రెడ్డి<br>శ్రీమతి ఎ. బెనడిక్టా స్వామి<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ ఎమ్.వి.ఎస్. బాపిరాజు |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ ఎల్. తిరుమలరావు |

------------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

( 13వ శాసనసభ : )
(4వ సమావేశము : 8వరోజు)

గురువారము, ఫిబ్రవరి 25, 2010

సభ ఉ. గం. 9.00 లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు )

----------

# విషయ సూచిక

**1.** సభా కార్యక్రమము
చీరాల ఎం.ఎల్.ఏ. అక్రమాలపై చర్చ గురించి
2. సభా కార్యక్రమము
వాయిదా తీర్మానముల గురించి
3. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
4. సభా కార్యక్రమము
చీరాల ఎం.ఎల్.ఏ. అక్రమాలపై చర్చ గురించి (కొనసాగింపు)
5. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (కొనసాగింపు)
6. సభా కార్యక్రమము
చీరాల ఎం.ఎల్.ఏ. అక్రమాలపై చర్చ గురించి (కొనసాగింపు)
7. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (కొనసాగింపు)
8. అర్జీల సమర్పణ
9. ప్రభుత్వ తీర్మానం
ఒకరోజు అంతర్జాతీయ క్రికెట్ పోటీలో 200ల పరుగులు సాధించిన సచిన్ టెండూల్కర్‌కు అభినందనల గురించి
10. సభాసమక్షంలో ఉంచిన పత్రం
11. ప్రభుత్వ బిల్లు
2010, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనముల (సవరణ) బిల్లు (ప్రవేశపెట్టబడినది)
12. సభా కార్యక్రమము
ముస్లిం మైనారిటీలకు ప్రతిపాదించిన 4 % రిజర్వేషన్లపై లఘుచర్చ సందర్భంలో అడ్వకేటు జనరల్ హాజరు గురించి (కొనసాగింపు)
13. సభా కార్యక్రమము
బడ్జెటుపై చర్చ సమయంలో ముఖ్యమంత్రి హాజరు గురించి
14. 2010–2011 సంవత్సరపు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) పై సాధారణ చర్చ

**&&&&&&&&&**

(సభ ఉదయం గం. 09.00 ని.లకు ప్రారంభమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు.)

* * *

## సభా కార్యక్రమము

## చీరాల ఎం.ఎల్.ఏ. అక్రమాలపై చర్చ గురించి

(ప్రతిపక్షపార్టీ అయినటువంటి తెలుగు దేశం పార్టీ సభ్యులు సర్వశ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు, మోత్కుపల్లి నర్సింహులు, దేవినేని ఉమామహేశ్వరరావు, పయ్యావుల కేశవ్, కె.దయాకర్ రెడ్డి, గంగుల కమలాకర్ మరియు తదితర సభ్యులు వారి స్థానాల్లో నిలబడి '' స్పీకర్ గారు నిన్న సభను అర్థాంతరంగా వాయిదా వేశారు'' అని, ''నిన్నటి అంశమైన చీరాల ఎమ్మెల్యే, శ్రీ ఆమంచి కృష్ణమోహన్ గారి అవినీతి అక్రమాలకు సంబంధించిన చర్చపై మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలి'' అని కోరారు.)

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల అనుమతి గురించి

MR.SPEAKER: Adjournment motion given notice of by Smt. Vanga Geetha Viswanath Garu and others regarding the delay in payment of arrears pertaining to mid day meals scheme and the need to provide nutritious food to children is disallowed.

Adjournment motion given notice of by Sri Akbaruddin Owaisi Garu and others regarding the publication of a provocative book against "Islam, Holy Quran, Prophet Muhammad, and Muslims" in Khammam Town is disallowed.

Adjournment Motion given notice of by Sri G.Mallesh Garu and others regarding the need for immediate payment of arrears to the workers of the mid day meals scheme and payment of wages from the State Government funds is disallowed.

Adjournment Motion given notice of by Sri Julakanti Ranga Reddy Garu regarding the need for immediate payment of arrears to the workers of the mid day meals scheme and payment of wages from the State Government funds is disallowed.

మిడ్ డే మీల్ అంశానికి సంబంధించి, స్టేట్‌మెంట్ సభకు ఇవ్వడానికి సిద్ధంగా వున్నారు. స్కాలర్‌షిప్స్‌కు సంబంధించిన అంశానికి కూడా ముఖ్యమంత్రిగారు చెప్పారు కాబట్టి, Minister for Education will make a statement on the mid day meals during the course of the day.

Yes, Chief Minister garu,

డా.కె. రోశయ్య(ముఖ్యమంత్రి): అధ్యక్షా, నిన్నటి చర్చ అయినటువంటి విద్యార్థులకు ఇచ్చే స్కాలర్‌షిప్స్ మరియు మెస్ ఛార్జీలకు సంబంధించిన వాటిపైన సభలో వున్న గౌరవనీయులైనటువంటి మిత్రులు ప్రస్తావన చేశారు.

(అంతరాయం)

అధ్యక్షా, దాని ప్రాధాన్యతను గుర్తించి నిన్ననే సంబంధితమ్మైనటువంటి మంత్రిగారిని మరియు ఒకరి ద్దరు ఉన్నతాధికారులను పిలిపించి స్టేట్‌మెంట్ ప్రిపేర్ చేయించి, ప్రభుత్వం వైపు నుంచే అడ్జార్న్‌మెంట్ మోష న్‌తో నిమిత్తం లేకుండానే సంపూర్ణమ్మైనటువంటి వివరాలను సభకు తెలియపరచమని చెప్పాను. తమరికి నోటీస్ రేపటిరోజున ఇచ్చి, మీ అనుమతితో సమాచారాన్ని మొత్తం సభకు వివరిస్తారు.

MR.SPEAKER: Question No. 1405.

( Sri Akbaruddin Owaisi stood in his seat trying to speak )
Mr. Akbaruddin , come in some other form. We will take it for discussion.

MR.AKBARUDDIN OWAISI (CHANDRAYANAGUTTA): Thousands of people are coming in a rally. The people responsible should be arrested. Tomorrow is Friday and day after tomorrow is festival. It will be creating communal tensions.

MR.SPEAKER: Yes, Chief Minister garu,

డా.కె.రోశయ్య: అధ్యక్షా, మిత్రులు అంటే అక్బరుద్దీన్ గారు ఇచ్చినటువంటి అడ్జార్న్‌మెంట్ మోషన్‌ను చూశాను. దీనికంటే ముందు ప్రభుత్వం నోటీస్‌కు రాగానే, ఇమ్మీడియెట్‌గా బుక్స్ అన్నింటిని సీజ్ చేసి, రైటర్ ఎవరైతే వున్నారో అతని అరెస్టు చేసి అతనిపై కేసు కూడా బుక్ చేయడం జరిగింది. అంతేగాకుండా, దీని వెనుక ఎవరు వుండి దీన్ని ప్రోత్సాహించారు, ఆర్థికంగా గానీ, మిగిలిన విషయాలన్నింటినీ కూడా విచారిస్తున్నాం. అది కొంచెం నిర్ధారణ అయిన తరువాత వారిపైన కూడా చర్య తీసుకుంటాం.

(అంతరాయం)

( ప్రజారాజ్యం పార్టీ సభ్యులైన శ్రీమతి వంగా గీతా విశ్వనాధ్, శ్రీమతి భూమా శోభానాగిరెడ్డి, మరియు సి.పి.ఐ.పార్టీ ఫ్లోర్ లీడర్ అయినటువంటి శ్రీ గుండా మల్లేష్ గారు తదితరులు విద్యార్థులకు సంబంధించిన స్కాలర్‌షిప్పులపై మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు).

మిస్టర్ స్పీకర్: ఆ విషయానికి సంబంధించి ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఇస్తుందని ముఖ్యమంత్రి గారు ఇందాకనే చెప్పారు కదా! క్వశ్చన్ నెంబర్. 71 (1405).

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## ప్రొద్దుటూరులోని పశువైద్య కళాశాలకు నిధులు

ప్రశ్న నెం. 71 (1405)

శ్రీ జి. వీర శివారెడ్డి (కమలాపురం)– గౌరవనీయులైన పశు సంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమలు, వి.యు. శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) కడప జిల్లా, ప్రొద్దుటూరులోని శ్రీ వెంకటేశ్వర పశు వైద్య విశ్వ విద్యాలయానికి అనుబంధంగా వున్న పశు వైద్య కళాశాలకు సౌకర్యాలను అందించడం కోసం నిధులను విడుదల చేయడం లేదన్న విషయం వాస్తవమేనా;

ఆ) పరిపాలనా భవనం, ఆడిటోరియం, హాస్టళ్లు, సిబ్బంది క్వార్టర్ల కోసం ఇప్పటి వరకు విడుదల చేసిన నిధులు ఎన్ని;

ఇ) భారత పశు వైద్య మండలి ఆదేశాల ప్రకారం ప్రొఫెసర్లు, అసిస్టెంటు ప్రొఫెసర్లను నియమించని విషయం వాస్తవమేనా;

ఈ)బోధనేతర సిబ్బందిని కూడా నియమించని విషయం వాస్తవమేనా; అయితే, వారిని ఎప్పటిలోగా నియమిస్తారు?

**పశు సంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రి గారి (శ్రీ కొలుసు పార్థసారధి):**

అ) లేదండి.

ఆ) రూ.8.00 కోట్లను విడుదల చేయడమయింది.

ఇ) లేదండి.

ఈ ) లేదండి. ఔట్ సోర్సింగ్ (పొరుగు సేవల) ద్వారా బోధనేతర సిబ్బందిని నియామకం చేయడానికి ఇది

వరకే అనుమతినివ్వడమయింది. ఔట్ సోర్సింగ్‌పై అమలులో వున్న నియమాల ప్రకారం ఆమో దిత

ఔట్ సోర్సింగు ఏజెన్సీని గుర్తించిన తరువాత ఆ సిబ్బందిని రిక్రూటు చేయడమవుతుంది.

( ప్రతిపక్షపార్టీ సభ్యులచేత సభకు అంతరాయం)

శ్రీ జి. వీర శివారెడ్డి: స్పీకర్ సార్.........

(అంతరాయం)

MR.SPEAKER: Take your seat. Go through the Rules and Regulations and come back to the House. You are disturbing the proceedings of the House. It is not expected of a main Opposition Party. ప్రధానమైన ప్రతిపక్షపార్టీ సభ్యులకు నేను మనవి చేసేదేమిటంటే, సభా సమయాన్ని సజావుగా ఉపయోగించుకునేది నేర్చుకొండి. This is not proper. మనకు ప్రజా సమస్యలు ముఖ్యం. రాష్ట్రంలో చాలా ప్రజా సమస్యలు వున్నాయి. వాటిని గురించి చర్చించుకోవాలి. సమస్యలను ప్రక్కన బెట్టి, ఈ విధంగా సభ సజావుగా సాగనీయకుండా ఆటంకం కల్గించడమనేది మీకు మంచిది కాదు. మీరు ఇప్పటికైనా సరే ఆలోచన చేసుకొండి. Whether you want this House to run or not, it is left to you. Question Hour cannot be disturbed at any cost.

Yes. Veera Siva Reddy garu,

(Interruptions from main Opposition Party Members)

శ్రీ జి. వీర శివారెడ్డి: స్పీకర్ సార్, కడప జిల్లా ప్రొద్దుటూరులో రెండు సంవత్సరాల క్రితం శ్రీ వెంకటేశ్వర పశు వైద్య కళాశాలను ప్రారంభించడం జరిగింది.

ఉ.9.10

## సభా కార్యక్రమము

## చీరాల ఎం.ఎల్.ఏ. అక్రమాలపై చర్చ గురించి (కొనసాగింపు)

(తెలుగు దేశం పార్టీ సభ్యులు తమ స్థానాల వద్ద నిల్చొని "నిన్న ఒక మంచి సమస్య మీద హౌస్ వాయిదా వేసి పోయారు. సార్, ఆ సమస్య మీద మాట్లాడానికి కొంచెం సమయం ఇవ్వండి'' అంటూ కోరసాగారు.)

శ్రీ జి. వీర శివారెడ్డి: ఈ కళాశాలకు ఇంత వరకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరగలేదు. కడప జిల్లా ప్రొద్దుటూరులోను మరియు కొరట్లలోను రెండు పశువైద్య కళాశాలలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కళాశాలలో.......

(తెలుగు దేశం పార్టీకి చెందిన కొంత మంది గౌరవ సభ్యులు ''సార్, ఒక మంచి సమస్య మీద మాట్లాడానికి కొద్దిగా టైమ్ ఇవ్వండి'' అంటూ స్పీకర్ పోడియం దగ్గరకు వెళ్లారు.)

MR. SPEAKER: You want the House to run like this. This is not the way to run the House. Main Opposition Party is not behaving properly. You are responsible to the people. You are not abiding by the Rules and Regulations. I am sorry.

The Housed is adjourned for 15 minutes.

(At 9-12 a.m. The House adjourned for 15 minutes.)

ఉ. 9.40

( సభ తిరిగి ఉ.9.45 గంటలకు ప్రారంభమైనది.  గౌ. సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

(ప్రతిపక్షానికి చెందిన పలువురు  సభ్యులు తమ సీట్ల నుంచి ముందుకు వచ్చి తమకు మాట్లాడే అవకాశం ఇవ్వాలని గట్టిగా అభ్యర్థించారు. అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : ప్రశ్న నెం. 71 (1405)

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు (కొనసాగింపు)

### ప్రొద్దుటూరులోని పశువైద్య కళాశాలకు నిధులు

ప్రశ్న నెం. 71 (1405)

శ్రీ జి. వీర శివారెడ్డి  - గౌరవనీయులైన పశు సంవర్థక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమలు, వి.యు. శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ. కడప జిల్లా ప్రొద్దుటూరులోని శ్రీ వెంకటేశ్వర పశు వైద్య విశ్వ విద్యాలయానికి అనుబంధంగా వున్న పశు వైద్య కళాశాలకు సౌకర్యాలను అందించడం కోసం నిధులను విడుదల చేయడం లేదన్న విషయం వాస్తవమేనా;

ఆ. పరిపాలనా భవనం, ఆడిటోరియం, హాస్టళ్లు, సిబ్బంది క్వార్టర్ల కోసం ఇప్పటి వరకూ విడుదల చేసిన నిధులు ఎన్ని;

ఇ. భారత పశు వైద్య మండలి ఆదేశాల ప్రకారం ప్రొఫెసర్లు, అసిస్టెంటు ప్రొఫెసర్లను నియమించని విషయం వాస్తవమేనా;

ఈ. బోధనేతర సిబ్బందిని కూడా నియమించని విషయం వాస్తవమేనా; అయితే, వారిని ఎప్పటిలోగా నియమిస్తారు?

**పశు సంవర్థక, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కె. పార్థసారథి ) :**

అ. లేదండీ.

ఆ. రూ.8.00 కోట్లను విడుదల చేయడమయింది.

ఇ. లేదండీ. ఔట్ సోర్సింగ్ (పొరుగు సేవల) ద్వారా బోధనేతర సిబ్బందిని నియామకం చేయడానికి ఇది వరకే అనుమతినివ్వడమయింది.  ఔట్‌సోర్సింగ్‌పై అమలులో వున్న నియమాల ప్రకారం ఆమోదిత ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీని గుర్తించిన తరువాత ఆ సిబ్బందిని రిక్రూటు చేయడమవుతుంది.

( ప్రతి పక్ష సభ్యుల నుంచి అంతరాయం)

## సభా కార్యక్రమము

## చీరాల ఎం.ఎల్.ఏ. అక్రమాలపై చర్చ గురించి (కొనసాగింపు)

MR. SPEAKER: Please take your seats. I will talk to him. Please take your seats. I will talk to him. Please take your seats. I will talk to him. Do not you want to listen?

శ్రీ జి. వీరశివారెడ్డి : అధ్యక్షా, ప్రొద్దుటూరులో పశు వైద్య కళాశాల ఏర్పాటు చేయడం జరిగింది. ఇప్పటి వరకూ రెండు సంవత్సరాలు క్లాసులు జరిగాయి. అవసరమైన సదుపాయాలు .. ...

MR. SPEAKER: The Opposition party will decide? The Floor Leaders will decide how to run the House? I cannot run the House like this. You discuss and come to the House how to run the House. మీరు డిసైడ్ చేసుకుని రండి.

( సభ్యులు తమ తమ స్థానాలకు వెళ్లి కూర్చున్నారు. )

శ్రీ జూలకంటి రంగారెడ్డి (మిర్యాలగూడ): అధ్యక్షా, తమరు ఈ హౌస్‌ను నడిపించాలి. ప్రతిపక్ష పార్టీలకు సంబంధించి మేము ఏ విషయం పైన అయినా ప్రభుత్వాన్ని అడగటం మా బాధ్యత. సమాధానం చెప్పాల్సిన బాధ్యత వారిది. ఏ సమస్య పైన అయినా పదే పదే ప్రస్తావన వచ్చినపుడు ఆ సమస్య పైన చర్చించడానికి ఏదో ఒక పద్ధతిలో తమరు కూడా అనుమతి ఇవ్వాలి. అనుమతిస్తామని తమరు కూడా చెప్పాల్సిన అవసరం ఉంది. ఆ రకంగా ఈ హౌసును నడుపుకోగలుగుతాము. మేము అడగటం, ప్రభుత్వం వైపు నుంచి దానికి సమాధానం ...

MR. SPEAKER: Do not accuse the Government. It is not correct. Please sit down. I will explain. Please sit down. I will explain to you. Please sit down.

(Interruptions)

Please sit down. Nageswara Rao, what is this?

(At this juncture, almost all the Hon'ble Members belonging to TDP were on their legs.)

Please take your seats. Yes. Minister garu.

శ్రీ ధర్మాన ప్రసాద రావు (రెవిన్యూ శాఖమంత్రి): సార్, ప్రతి రోజూ క్వశ్చనవర్ కోసం గంటన్నర కేటాయించుకుని, ప్రతి రోజూ ఆ క్వశ్చనవర్‌ను కంప్లీట్ చేయలేని పరిస్థితి ఉత్పన్నం అవుతోంది. సమస్యలు లేవని కాదు. నిజానికి శాసన సభను సమావేశ పరచుకున్నది ఆ సమస్యలను చర్చించుకోడానికే. క్వశ్చన్స్ అన్నీ సమస్యలకు సంబంధించినవే. అడ్జర్నుమెంటు మోషన్సు ఇచ్చారు. మీరు డిసెలవ్ చేశారు. డిసెలవ్ చేశాక, ఏదో ఒక రూపంలో మీరు రండి నేను ఎలవ్ చేస్తానని మీరు అన్నాక, క్వశ్చనవర్‌లోనే దానికి సమాధానం కావాలని అంటే, కేవలం ఇది హౌస్‌ని స్టాల్ చేయడానికి చేస్తున్న ప్రయత్నంగా కనిపిస్తుంది తప్ప, లేదా మీరు ఏదైనా

సూచన చేస్తే, స్పీకరుకు ఏవో మోటివ్స్ అట్రిబ్యూట్ చేయడం అనేది హౌసును నడిపించుకునే పద్ధతి కాదు. ప్రతి రోజూ ఇలా జరుగుతోంది.

ఉ.9.50

మీకేదైనా వీలై 304 నిబంధన క్రింద మీరు అలౌచేస్తే డిస్కషన్‌కి రమ్మనండి. లేకపోతే, బడ్జెట్‌పై చర్చిస్తున్నప్పుడు దాంట్లో మాట్లాడమనండి. లేకపోతే, డిమాండ్స్‌పై మాట్లాడమనండి. సమస్యను ప్రభుత్వం దృష్టికి తెచ్చినప్పుడు, మీరు అలౌ చేస్తే ప్రభుత్వం స్పందిస్తుంది. మీరు డిజ్ అలౌ చేసిన తరువాత, దీని పైనే చర్చించాలని వారంటే, క్వశ్చన్ అవర్‌ని రానీయకుండా చేసే ప్రయత్నం కాక మరొకటి కాదని తెలియజేస్తున్నాను. రాష్ట్ర వ్యాప్తముగా ఉన్న సమస్యలు క్వశ్చన్స్ రూపంలో వచ్చే అంశాలు సభలో చర్చించకుండా పోయే పరిస్థితి ఇప్పుడు ఉన్నది. ఈ విధంగా వారు చేయడం కరెక్టుకాదు.

MR.SPEAKER: Ranga Reddy Garu why I asked you not to attribute to the Government is జీరో అవర్‌లో నిన్న వచ్చిన అంశం it was an allegation on one of the Members. I did not allow it. దాని తరువాత సభ 15ని.ల పాటు వాయిదా పడింది. వాయిదా పడ్డ సమయంలో వారు నా ఛేంబర్‌కి వచ్చారు. ఇది విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రిపోర్ట్. కాబట్టి, we would like to put it in the House అన్నారు. సంతకం చేసి నాకు పంపించండి అని అన్నాను. సైన్డ్ కాపీ నాకు ఇంతవరకు రాలేదు. in spite of that I allowed it. Then they made allegation against the Member and that is when I said please stop it. The Minister noted down the issue. The issue is closed. How is the Government concerned about this? నా నిర్ణయం ప్రకారం We have given a bulletin No.39. I request the Secretary to please circulate the rules and regulations regarding Zero-Hour once more to all the Hon'ble Members who want to raise the Zero-Hour mentions. మరో మారు సర్క్యులేట్ చేయండి. జీరో అవర్‌లో ఒక సభ్యునిపై అలిగేషన్స్ చేయడానికి ఆస్కారం లేదు. నోటీస్‌లను మీరు వేరే రూపంలో ఇవ్వండి. That Member will answer. It is as simple as that.

శ్రీ జూలకంటి రంగారెడ్డి: అధ్యక్షా, సభలో ఉన్న ఇరుపక్షాల సభ్యులు, ఎవరమైనా అన్‌పార్లమెంటరీ ల్యాంగ్వేజీ వాడితే తప్పు పట్టాలి. తమకు, మాకు కూడా కొన్ని పరిమితులు ఉన్నాయి. అందరూ వారి వారి పరిమితులను దాటి మాట్లాడితే బాగుండదు. అది అగౌరవంగా ఉంటుంది. ప్రతిపక్ష పార్టీలుగా మేము అనేక సమస్యలను ప్రస్తావిస్తాము. కొన్ని సందర్భాల్లో మేము మాట్లాడుతుంటేనే మీరు బ్రేక్ చేస్తున్నారు. దయచేసి అర్థం చేసుకొని తమరు సహకరించాలని కోరుతున్నాము. ఈ అంశంపై నిన్న చర్చ జరిగింది. సభ వాయిదా పడింది. ఈ రోజు కూడా మళ్లీ కొనసాగుతోంది. అవసరమైతే మళ్లీ ఫ్లోర్ లీడర్స్ అందరిని పిలిపించుకొని ఈ సమస్యపై.....

మిస్టర్ స్పీకర్ : ఏ రూల్ క్రింద చేయమంటారు? నిన్ననే, నేను జీరో అవర్‌లో వద్దని, వేరే రూపంలో నోటీస్ ఇవ్వండని చెప్పాను.

శ్రీజూలకంటి రంగారెడ్డి : సభ్యునిపై ఆరోపణలు ఉన్నప్పుడు, వారు కూడా వారి చిత్తశుద్ధిని నిరూపించుకోడానికి, వారిక్కూడా మాట్లాడ్డానికి అవకాశం ఉంటుంది. ఆ రకమైన పద్ధతిలో నడుస్తే తమరికీ, మాకు కుడా గౌరవం ఉంటుంది. ఒకరిపై ఒకరు వ్యంగ్యంగా మాట్లాడుకోవడం, సవాలు, ప్రతి సవాలు విసురుకోవడం వల్ల పత్రికల్లో వస్తాయే తప్ప సమస్యలపై మాట్లాడడానికి అవకాశం కోల్పోతాము. అధ్యక్షస్థానంలో మీరు కూర్చొన్నారు. కాబట్టి, సభని సజావుగా నడపాలని మేము కోరుకొంటున్నాము. సభ సజావుగా సాగడంలో మీతో సహకరించాలని మేమూ కోరుకొంటున్నాము. అధికార పక్షం వారు ఎక్స్ట్రా మట్లాడితే వారిని మందలించండి. ఇటు ప్రతిపక్షం సభ్యులు కూడా ఎక్స్ట్రాగా మాట్లాడితే వారిని కూడా మందలించండి. సభని ఆర్డర్‌లోపెట్టి నడిపించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : నిన్న జరిగిన ఇస్యూలో అధికార పక్షం ఎక్కడా లేదు. మీరు గవర్నమెంట్‌ని అన్నప్పుడు that is what exactly I said. It is the rules and regulations which prevented me from taking up the subject. సీనియర్ మెంబర్స్‌వచ్చి నాతో మాట్లాడినప్పుడు నోటీస్ ఇవ్వండని నేను క్లియర్‌గా వారికి చెప్పాను. జీరో అవర్‌లో కాకుండా వేరే రూపంలో రండి అని చెప్పాను. మెంబర్ కూడా he will answer అని చెప్పాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : సభ వాయిదా వేసుకొని వెళుతుంటే అసమర్ధత అనుకొంటారు.

MR.SPEAKER: What do you want me to do? ఒకసారి వాయిదా వేశాము. రెండోసారి వాయిదా వేశాము. ఎన్నిసార్లు చెప్పమంటారో చెప్పండి. I requested three times. జీరో అవర్‌కి సంబంధించిన రూల్ అందరికీ తెలుసు కదా. Then what do you want me to do? The Minister will note down. Yes.

శ్రీమతి బి. శోభా నాగిరెడ్డి(ఆళ్లగడ్డ): అధ్యక్షా, చాలా ముఖ్యమైన అంశాలను సభ దృష్టికి తీసుకురావాలని అనుకొంటున్నాము. ప్రతి పది నిమిషాలకు ఒక పర్యాయం సభని వాయిదా వేస్తున్నారు. 12 గంటలకే సభని వాయిదా వేసి వెళ్లిపోయే పరిస్థితి వస్తున్నది. ఈ సభ అన్నది ఏ ఒక్కరికో, కొంతమందికో సంబంధించింది కాదు. సభలో కొత్తగా ఎన్నికైన సభ్యులు చాలా మంది ఉన్నారు. క్వశ్చన్ అవర్‌లో మేము వేసిన ప్రశ్నలు వస్తున్నాయి. 'దీపం పథకం' క్రింద లబ్ది పొందిన మహిళలు ఎంతో మంది ఈ రోజు అవస్థలు పడుతున్నారు. ఈ అంశాలపై ప్రస్తావించి ప్రభుత్వంపై వత్తిడి తెచ్చి సాధించుకోవాలని అనుకొంటున్నాము. కానీ, ఏదో విధంగా ఈ సభని డిస్టర్బ్ చేసుకొంటూ వెళుతుంటే , మా హక్కులను మేం కోల్పోతున్నాము. సభని సజావుగా నడిపించాల్సిన బాధ్యత మీపై ఉంది. సభని మాటిమటికి వాయిదా వేయకండి.

మిస్టర్ స్పీకర్ : సభ్యులు 'వెల్'లోకి వచ్చి ప్రొసీడింగ్స్‌ని జరుగకుండా చేస్తే నన్నేమి చేయమంటారమ్మా? మీరేచెప్పండి.

శ్రీమతి బి. శోభా నాగిరెడ్డి: సభ్యులు అడిగే అంశంపై ఏదో ఒక రూపంలో మీరు చర్చకు అనుమతి ఇవ్వండి. ప్రతిపక్షాలు లేవనెత్తే అంశాలపై జీరోఅవర్‌లో సమాధానాలు ఇవ్వలేరు. కాబట్టి, ఏదో ఒక రూపంలో వారికి అవకాశం ఇవ్వండి. అంతేగానీ, సభ్యులు తమ హక్కులను కోల్పోయే విధంగా సభని వాయిదా వేయకండి

సార్. సభని నడపాలి. మేమందరం అడాగాల్సిన ప్రశ్నలు చాలా ఉన్నాయి. క్వశ్చన్ అవర్‌ని నడపాలని కోరుతున్నాను.

శ్రీ జి. మల్లేష్ (బెల్లంపల్లి): అధ్యక్షా, శాసనసభ ఇప్పుడే ప్రారంభమైంది కాదు. ఇటువంటి అనేక రకాలైన సమస్యలపై, అరోపణలు, ప్రత్యారోపణలు ఉన్నప్పుడు, అధ్యక్ష స్థానంలో ఉండే వారి బాధ్యత చాలా బరువుతో కూడుకొన్నది. రోజూ ఉదయం ఏదో ఒక బర్నింగ్ ప్రాబ్లంపై వాయిదా తీర్మానాలు ఇవ్వడం జరుగుతోంది. అడ్జర్న్‌మెంట్ మోషన్ అంటే అడ్జర్న్‌చేసుకొని పోయే విధంగా మారరాదు. అడ్జర్న్‌మెంట్ మోషన్‌పై సంబంధిత శాఖ మంత్రి ఏదో పరిమిత సమయంలో మాట్లాడతామని చెప్పే విధంగా, లేకపోతే సరైన స్పందన ఉండడం వల్ల ఇంత వేడి వచ్చే అవకాశం ఉండదు. మాటి మాటికి సభను వాయిదా వేయకుండా చూడాలి. మా వైఖరి మీకు తెలుసు. మేము పోడియం వద్దకు రాము. ఏదైనా అసందర్భమైన అంశం ఉంటేనే వస్తాము. రెచ్చగొట్టే కామెంట్స్‌ని మీరు తగ్గించాల్సిన అవసరం ఉంది. పది, పదిహేను శాఖలకు సంబంధించినటువంటి ముఖ్యమైన చర్చలకు, సమాధానాలను చెప్పడానికి మంత్రులందరూ రాత్రంతా నిద్రపోకుండా ప్రిపేరై రెడీగా ఉంటారు. మేము తెలుసుకోవాల్సిన ప్రశ్నలు కూడా రావడం లేదు. ఇది బాధాకరమైంది. మీరు ప్రతిపక్షాలను దృష్టిలో పెట్టుకొని వారి ఆవేదనను అర్థం చేసుకొని, అందరు సభ్యులను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకొని సభని హుందాగా నడిపించాల్సిందిగా కోరుతున్నాను.

డా.జయప్రకాష్ నారాయణ్ (కూకట్‌పల్లి) : అధ్యక్షా, మీ పని చాలా బాధాకరమైంది. బాధ్యతాయుతమైంది. మీరు ఏమి చేసినా కూడా అటో ఇటో తిట్లు తప్పవు. మూడు అంశాలను మీ దృష్టికి తెస్తున్నాను. అన్ని పక్షాల వారు సహకరించి మీతో కూర్చొని చర్చించి అడ్జర్న్‌మెంట్ మోషన్స్‌ని క్వశ్చన్ అవర్ తరువాత తీసుకొంటే బాగుంటుంది. లేకపోతే, సభలోకి రాగానే మొట్టమొదటి అరగంట ఏదో ఒక అంశాన్ని తీసుకు వచ్చి, గందరగోళం చేసి, సభను అడ్జర్న్ చేసి, సమయాన్ని పోగొడితే .....

(అంతరాయం)

నిజాయితీగా నేను నమ్మతోందేమంటే, ఈ సభలో ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టడానికి కీలకమైన అవకాశం క్వశ్చన్ అవర్. ప్రశ్నల రూపంలో ప్రశ్నోత్తరాల సమయంలో ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టవచ్చు. తప్పులను బయట పెట్టవచ్చు. సవరించే ఏర్పాట్లు కూడా చేయవచ్చు.

రెండవ విషయాన్ని నేను చాలా బాధతో చెపుతున్నాను. సభలో గట్టి చర్చలు జరగాలన్న కోరిక ఉన్నట్లు నాకు కనిపించడం లేదు. ఏదో పై పైన చర్చిస్తున్నాము. ప్రజలు మన నుండి చాలా లోతైన చర్చలను ఆశిస్తున్నారు. కోట్ల మందికి ప్రాతినిధ్యం వహిస్తున్న మనం, ఏ పార్టీ అధికారంలో ఉన్నా, ప్రజల ఆశలు నెరవేరడం లేదు. రాజకీయాలపై ప్రజల్లో ద్వేషం పెరుగుతోంది. కాబట్టి చర్చల్లో నిండుదనం, లోతు కావాలి.

ఉ.10.00

గవర్నరు గారి ప్రసంగం మీద చర్చ చాలా కీలకమైనది. ఆ చర్చ ఎంత అర్థంతరంగా ముగిసిపోయిందంటే , కేవలంరెండు మూడు పార్టీల వారికి తప్ప మిగతా పార్టీల వారికి క్లారిఫికేషన్ అడిగే

అవకాశం కూడా రాలేదు. ఈ సభలో మనం ఎలాంటి సంకేతాలను యిస్తున్నాం అంటే నిబంధనలను సభ్యులు పాటించినట్లైతే వారి మాటకు విలువ వుండదు. గొడవ చేస్తే మాత్రమే మాటకు విలువుంటుంది అని.

ఉదాహరణకు సభలో ఎక్కడా కూడా నిబంధనల ప్రకారం నుంచుని మీ దృష్టిని ఆకర్షించకూడదు. అరవ కూడదు. కేవలం సభ్యులు ఒకసారి చేయి ఎత్తినట్లైతే వారి చెప్పేది ఏదైనా పస వున్నట్లైతే మీరు అవకాశం యిచ్చే ప్రయత్నం చేయాలి. ఆ పరిస్థితి లేకుండా పోతున్నది. దానివల్ల ఏమవుతోంది మనకు. ఏమని, ఎలాంటి సంకేతాలిస్తున్నాం. పిల్లలందరూ కూడా టి.వి.లు చూస్తూవుంటే అసెంబ్లీలో లాగా వుంటున్నావనే పరిస్థితి వస్తున్నది. అందుచేత నేను కోరేది, పార్టీలుంటాయి. ఎన్నోరకాల భేద భావాలుంటాయి. కాని ప్రభుత్వాన్ని మనం ఇరుకున పెట్టే ప్రయత్నం చేయకుండా, ప్రభుత్వం తప్పించుకునే ఏర్పాటు మనం చేస్తున్నాం .

రెండవది, ఎన్నో అంశాలను మనం తీవ్రంగా చర్చించకుండా, లోతుగా చర్చించకుండా, నిజాయితీగా చర్చించకుండా, పరిష్కారాలన్వేషించకుండా, పై పైన చేస్తున్నాం . సభా సమయం వృధా అవుతున్నది.

మూడు, నిబంధనలను పాటించినట్లైతే మనకు విశ్వాసం వుంటుందనే గౌరవం లేకుండా చేస్తున్నాం. ఈ మూడింటినీ మీ ద్వారా సభలో వున్నటువంటి అందరి పెద్దలకు మనవి చేస్తున్నాను, పార్టీలకు అతీతంగా సభను బాగా నడుపుకోవడంలో మనం కలిసుండక పోయినట్లైతే , చివరకు ఈ సభలో ఎందుకున్నామనిచెప్పి, చాలా మంది అన్ని పార్టీల సభ్యులూ వాపోతున్న మాట వాస్తవం . దయచేసి తొందరపడి ఈ పరిష్కారాన్ని చేపట్టవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పయ్యావుల కేశవ్ (ఉరవకొండ): అధ్యక్షా, సభ ప్రారంభమై యిప్పటికి 8 రోజులైంది. ఈ రోజు వరకూ మనం ఎజెండా చూసుకుంటే కూడా 304 లు గానీ, కాలింగ్ ఎటెన్షన్ నోటీసులు గాని.........(అధికార పార్టీ నుండి అంతరాయం) ముందు వాళ్లనే మాట్లాడమనండి సార్. అంటే మేం మాట చెప్పగానే వారికి అసహనం ఎందుకు సార్? సార్, ఇవ్వాళ ఈ సభలో ఒక పెక్యులర్ సిచ్యుయేషన్ ఏమిటంటే నండీ, సభ మొదలై 8 రోజులు అయింది. 8 రోజులుగా సభలో ఒక్క 304 రాలేదు, కాలింగ్ ఎటెన్షన్ నోటీసులు తక్కువ వస్తున్నాయి. లేకపోతే షార్ట్‌నోటీసు క్వశ్చన్స్ రాలేదు. కాబట్టి, మా ఆవేదన మాకు వుంటుంది.

సార్, అనేక ప్రజా సమస్యలను సభ దృష్టికి తీసుకు వచ్చి, ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకువచ్చి వాటికి పరిష్కార మార్గాలు చూపాలన్నది ప్రతిపక్షాలకు ఖచ్చితంగా ఆందోళన వుంటుంది. వాళ్లకు అక్కడ ఏదో ప్లజెంటరీస్ చెప్పడానికో, వాళ్లు చెప్పే నీతి సూత్రాలు వినడానికో మేము యిక్కడకు రాలేదు. ప్రజలు మామీద బాధ్యత పెట్టారు. దానిని నిర్వర్తించడానికి మా పర్సనల్ ఆబ్లిగేషన్సును కూడా కాదనుకుని మేం ఈ రోజు చేస్తున్నాం సార్.

ఈ రోజు ఈ సభలో ఇంకో పెక్యులారిటీ వుంది సార్. ఈ సభలో ( అధికార పక్ష సభ్యులను ఉద్దేశించి) ఈ రోజు వాళ్లెంతమంది వున్నారో ప్రతిపక్షం కూడా దాదాపు అంతేమంది వున్నటువంటి సభలో సభను జరపడం మీకు చాలా క్లిష్టమైనటువంటిది అనేది కూడా మాకు తెలుసు సార్. ఈ పరిస్థితులలో మేము అనేకమైనటువంటి సమస్యల మీద ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకువచ్చాం .

నిన్న జరిగినటువంటిది. ఒక సమస్య మీద మేము నిన్న జీరో అవర్‌లో ఎత్తాము. నిబంధనల గూర్చి మాట్లాడితే ఒక రోజంతా చర్చపెట్టుకుందామని మీరు అన్నారు. అది జరగలేదు సార్. ఈ సభలోనే జీరో అవర్ మీద గంటలు గంటలు చర్చ జరిగిన సందర్భాలున్నాయి సార్. కాబట్టి అనుమతి యిస్తారా లేదాన్నది మీ విచక్షణాధికారం. దానిని మేం క్వశ్చన్ చేయడం లేదు. అయితే, దానికి ఒక పరిష్కారాన్ని సూచించవలసిన బాధ్యత ఛైర్ మీద వుంది సార్. అలాకాకుండా ప్రభుత్వానికి ఇబ్బందికరమైన పరిస్థితులు వచ్చినప్పుడు తమరు వాయిదా వేస్తే అది ప్రజలకు తప్పుడు సంకేతం బయటకు వెడుతుంది సార్. దయచేసి, మేం ఒక మంచి సూచన చేస్తున్నాం సార్. మీకేదో మోటివ్ యాట్రిబ్యూట్ చేసే ప్రయత్నం అసలు చేయడం లేదు. ప్రభుత్వానికి యిబ్బందికరమైన పరిస్థితి వస్తే , తమరు 15 నిమిషాలూ, అరగంటా, గంటా సభను వాయిదా వేస్తే బయటకు ఏమి మెసేజ్ పోతుంది సార్? స్పీకర్ ఎప్పుడూ కూడా చివరి నిమిషం వరకూ సభను నడుపుకునే ప్రయత్నం చేయాలి.

ఢిల్లీలో పార్లమెంట్‌లో మనం ఏమి చూస్తున్నాం సార్? మూడు రోజులుగా పార్లమెంటు ప్రయత్నం చేస్తూ వుంటే, ప్రతిపక్షాలు సభను జరగనీయకపోతుంటే , చివరి నిమిషం వరకూ కూడా ప్రభుత్వం వారు సభను నడిపే విధంగా ప్రయత్నం చేస్తున్నారు. ప్రతిపక్షాల వారిని బ్రతిమిలాడిన మీదట రైల్వే బడ్జెట్ ప్రవేశ పెట్టే అవకాశం నిన్న ఢిల్లీ పార్లమెంటులో వచ్చింది. ప్రతిపక్షాల ప్రాధాన్యతను ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. దయచేసి మేం అడిగేది ఒక్కటే సార్. మీరు సభను వాయిదా వేసేప్పుడు......

MR. SPEAKER : Please sit down. I don’t need your recommendation.

శ్రీ పయ్యావుల కేశవ్ : మా సబ్మిషన్ ఒకటే సార్. సభలో చాలా యిబ్బందికరమైన స్టేట్‌మెట్స్..... వస్తాయి. ఆ విధంగా వచ్చినప్పుడు మీరు రెఫరీగా వ్యవహరించాల్సిన పరిస్థితులలో మీరు సభను వాయిదా వేసుకోవడం అన్నది బయటకు బాగా తప్పుడు సంకేతాలను పంపుతుంది. ప్రభుత్వం యిబ్బందికరమైన పరిస్థితులలోకి వచ్చినప్పుడు, సమాధానం చెప్పుకో లేనప్పుడు సభ వాయిదాపడుతోందనే సంకేతం బయటకు పోయింది. ఈ విధమైన సంకేతం పోవడం మీకూ మంచిది కాదు, ప్రభుత్వానికీ మంచిది కాదు. కాబట్టి, దయచేసి వాయిదాల విషయంలో మీరు వెంటనే , ప్రతి పక్షసభ్యులను ఉద్దేశించి తమరు కొంచెం రెస్ట్రెయిన్ట్‌గా వుండవలసిందిగా కోరుతున్నాం సార్. ఈ విషయాన్ని సభలో కూడా రెండు మూడు సార్లు చెప్పడం జరిగింది. మీరు కొత్తగా ఛైర్ మీద అలవాటు పడుతున్న వారు. మా రిక్వెస్ట్ ఏమిటంటే, కొంచెం రెస్ట్రెయిఇన్ట్‌గా కామెంట్స్ వుంటే బాగుంటుందని సార్.

శ్రీ ధర్మాన ప్రసాద్ రావు : సార్ . మళ్లీ నేను గౌరవ సభ్యులు కేశవ్ మాట్లాడిన మాటలను అబ్జెక్ట్ చేస్తున్నాను. వారు మాట్లాడింది, అది చాలా సీరియస్ ఎలిగేషన్. వారు, ప్రభుత్వానికి యిబ్బంది వచ్చినప్పుడు స్పీకర్ గారు సభను వాయిదా వేస్తున్నారు అనే మాట అన్నారు. అది చాలా అభ్యంతర కరమైనది. దానిని వారు విత్‌డ్రా చేసుకో వలసిందిగా కోరుతున్నాను.

రెండవది, వారు 25 సంవత్సరాలు పార్టీకి అయింది అంటున్నారే, శాసన సభలో మీకు యింత ఎక్స్‌పీరియన్సు వుంది అని చెబుతున్నారే , మీరు ఒక ఇండివిడ్యువల్‌కు సంబంధించిన సమస్యను జీరో

అవర్‌లో ప్రస్తావన చేశారు. అతను కూడా సభకు సంబంధించిన సభ్యుడు. ఆ సభ్యుని గురించి ( అపోజిషన్ పార్టీ సభ్యులను ఉద్దేశించి) మీరు జీరో అవర్‌లో ప్రస్తావన చేసి, ఏమి చర్చ మీరు కోరుతున్నారు? ఏమిటి మీరు వైజ్‌గా అపోజిషన్ రోల్‌ని ఎన్‌లైటెన్ చేస్తున్నారు? ఈ 8 రోజులలో ఒక్క సందర్భంలో సభ ప్రభుత్వం వల్ల వాయిదా పడటాన్ని చూపించండి. ఈ శాసన సభలో ప్రభుత్వాన్ని అడగదలచిన పద్ధతే మీకు యింకా రాకపోతే , యింక ఏ విషయాలలో మీరు డిస్కషన్ చేస్తారు? నూటికి నూరుపాళ్లూ జయ ప్రకాష్ నారాయణ గారి అభిప్రాయంతో ఏకీభవిస్తున్నాను. ఏదైనా సమాధానం చెప్పే విధంగా మీరు ప్రశ్నలడిగారా? జీరో అవర్‌లో ఒక మెంబర్‌కు సంబంధించి అడిగి దానికి సంబంధించి సభను వాయిదా వేస్తున్నట్లు స్పీకరు గారు చేయాల్సిన అవసరమేముందని నేను వారిని అడుగుతున్నాను. ఒక సభ్యునికి సంబంధించిన విషయం ప్రభుత్వం మీద పెట్టగలరా మీరు? ఒక సభ్యుని గురించి అడిగితే సమాధానం ఆ సభ్యుడు చెప్పుకుంటాడు. ఏదైనా స్పెషల్ మెన్షన్ కింద అవకాశం యిస్తే మాట్లాడతారు. దానికోసం, దానిని ఒక ఇష్యూ కింద, ఓ స్టేట్ ఇష్యూ కింద చెప్పి, మెయిన్ అపోజిషన్ రోల్‌లో మీరు ..... (అంతరాయం ) ఇవి కేవలం కేశవ్ గారి అభిప్రాయాలుగా వాటిని నేను వ్యతిరేకిస్తున్నాను. నేను అబ్జెక్షన్ తెలియజేస్తున్నాను. స్పీకర్‌కు మోటివ్స్‌ను ఎట్రిబ్యూట్ చేసే పద్ధతి మంచి సంప్రదాయం కాదని మనవి చేస్తున్నాను.

( తెలుగు దేశం పార్టీ నుంచి అంతరాయం )

MR. SPEAKER: Please sit down. Let me now react to your comments. నిన్న జరిగిన అంశం. I think Kesav did not come to me. నిన్న ఒక సభ్యుడిపైన ఎత్తడానికి పోతే నేను అబ్జెక్ట్ చేశాను. మీరు వెల్‌లోకి వచ్చినప్పుడు టు దట్ – ఐ అడ్జోర్న్ ది హౌస్. ఆ బ్రేక్‌లో కొందరు సభ్యులు విజిలెన్సు రిపోర్టు .... మేక్ ఏ మెన్షన్ అన్నా. అయినా విజిలెన్సు రిపోర్టు అయినా కూడా మీరు యిచ్చేప్పుడు నోటీసు యిచ్చి చేయాలి. లేనప్పుడు వేరే రూపంలో రండి అని అన్నాను. కాని మీరు మేం జీరో అవర్‌లో లేపుతాము అన్నారు. ముద్దు కృష్ణమ నాయుడు గారూ యు హావ్ సమ్ పేషెన్సు. నో నోటీస్ వాజ్ గివెన్ ... నో డిస్కషన్..... జీరో అవర్‌లో యివ్వడం జరిగింది. ఐ సెడ్ సైన్ చేసి యివ్వమని. ఇప్పటి వరకూ మా సెక్రటరీ గారికి సైన్ చేసిన కాపీ రాలేదు. ఇన్‌స్పైట్ ఆఫ్ దట్ ఐ ఎలవ్డ్. ఐ సెడ్ సైన్ చేసి పంపించండి అని. రెండు సార్లు మైకులో చెప్పాను. సైను చేసి పంపించమని చెప్పాను. ఇంతవరకూ మాకు అది రీచ్ కాలేదు. విజిలెన్సు రిపోర్ట్ ఎప్పుడైతే సిగ్నేచర్ చేసి పంపించలేదో ఆ సబ్జెక్ట్ మీద మాట్లాడటానికి నేను అవకాశం యివ్వలేదు. వారు ఆ అంశం గురించి మాట్లాడారు. మాట్లాడిన తర్వాత నేను నోట్ చేసుకున్నాను. తర్వాత మీరు వెల్‌లోకి వచ్చారు. నేను త్రీ టైమ్స్ గో బ్యాక్ అని రిక్వెస్ట్ చేశాను. నో డిస్కషన్ వాజ్ గివెన్. జీరో అవర్‌లో యిచ్చాను. నేను సైన్ చేసి యివ్వమని చెప్పాను. ఇంతవరకూ సైన్ చేసిన కాపీ మాకు రాలేదు.

ఉ.10.10

గవర్నమెంట్‌ను క్వశ్చన్ అవర్‌లో స్క్రూటినైజ్‌చేసే అవకాశం పోగొట్టుకుంటున్నారు. అపోజిషన్ మెయిన్ డ్యూటీ స్క్రూటినైజ్ చేయటం. క్వశ్చన్ అవర్‌ద్వారా స్క్రూటినైజ్ చేస్తే బాగుంటుంది. ఇది అపోజిషన్ ముఖ్య కర్తవ్యమని నేను చెప్పాను. If you feel that it is unjustified, I am sorry about it. నేను మీ కర్తవ్యాన్ని గుర్తుచేశాను. అపోజిషన్ పార్టీస్ కృశ్చన్ అవర్‌లో స్క్రూటినైజ్‌చేస్తేనే ప్రభుత్వంలో, గవర్నమెంట్‌లో కదలిక

వస్తుంది, ఆ సమస్యకు పరిష్కారం లభిస్తుందని చెప్పేదాంట్లో భాగంగా నేను చెప్పాను. If you do not like it, o.k., I will withdraw my words. That is a different issue. క్వశ్చన్ అవర్ సక్రమంగా జరిగితేనే అపోజిషన్ పార్టీస్‌కు, ఈ హౌస్‌కు మేలు జరుగుతుందనే ఉద్దేశ్యంతోనే చెప్పాను. నేను చీఫ్ విప్‌గా ఉన్నప్పుడు చెప్పాను. స్పీకర్ అయిన తరువాత బి.ఎ.సి.లో కూడా చెప్పాను, మీ అందరి కోఆపరేషన్ అడిగాను. Question Hour is very valuable. అటువంటిది పోగొట్టుకుంటున్నామని కూడా నేను చెప్పాను. If you do not cooperate, I cannot help. Even if a single Member creates a problem, this House cannot go on. That is the unfortunate thing.

శ్రీ ఎమ్. లింగారెడ్డి(ప్రొద్దుటూరు): అధ్యక్షా, ........................(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: లింగారెడ్డిగారూ, please sit down. Question No.1405.

డా. కె. రోశయ్య: అందరూ సహకరిస్తే తప్ప సభ సజావుగా నడుపుకోవటానికి వీలుకాదు. సాధారణంగా కొన్ని వాదోపవాదాల మధ్య స్పీకర్‌గారు పరిష్కారం కల్పించినప్పుడు ఇరుపక్షాలలో ఒకరికి అంగీకారం కాకపోవచ్చు, ఒకరికి అంగీకారయోగ్యం కావచ్చు. అయినప్పటికీ నిబంధనల ప్రకారం స్పీకర్‌గారు అంతిమంగా ఇచ్చిన తీర్పును గుర్తించి సభను సజావుగా నడుపుకోవటానికి ప్రయత్నించాలి. స్పీకర్‌గారు ఎవరి వాదన అయితే అంగీకరించలేదో వారు మరొక రూపంలో ఆ విషయాన్ని ప్రస్తావించటానికి అవకాశం ఉన్నది. అలాకాకుండా నా వాదన నెగ్గలేదు, నేను చెప్పినట్లుగానే సభ నడవాలని ఎటువైపువారు భావించినప్పటికీ స్పీకర్‌గారి పరిస్థితి కష్టమౌతుంది. అందరికీ ఒకటి మనవిచేస్తున్నాను. సమస్యలు ఏవి ఉన్నప్పటికీ చర్చించుకుందాము. ఒక పద్ధతి ప్రకారం రండి. ఒకరు మాట్లాడుతూ ఉంటే, ఇందాక కేశవ్‌గారు మాట్లాడుతున్నారు. ఇవతల వైపునుండి ఎవ్వరూ లేవలేదు.

(''రన్నింగ్ కామెంట్రీ ఇచ్చారు'' అని తెలుగుదేశం పార్టీ సభ్యులు అన్నారు.)

శ్రీ పయ్యావుల కేశవ్: మంత్రులు లేచి మాట్లాడారు. మీరు లేదంటే ఎట్లా?

డా. కె. రోశయ్య: అధ్యక్షా, తమరు నాకు అనుమతించినందుకు ధన్యవాదాలు. కాని వినటానికి వారు తయారుగాలేరు. వారికి సహనం లేదు. వారు చెప్పినట్లుగానే నడవాలి. మేము మాట్లాడనే మాట్లాడకూడదంటే ఇదెట్లా సాధ్యమో నాకు అర్థంకావటంలేదు.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్రకుమార్(పొన్నూరు): అధ్యక్షా, నిన్న మా సభ్యులు రేవంత్‌రెడ్డిగారు మాట్లాడే ముందు నోటీసులమీద సంతకంపెట్టి సెక్రటరీగారికి ఇచ్చారు. అలాగే మిమ్మల్ని కలిసినప్పుడు మేము కూడా చెప్పాము. తమరు ఏమన్నారంటే, సభ్యుడిమీద ఆరోపణలు చేయటానికి వీల్లేదని అన్నారు. ఇది విజిలెన్స్ రిపోర్ట్. విజిలెన్స్ రిపోర్ట్ అనేది ప్రజలకు సంబంధించినది కాబట్టి అందులో ఎవరెవరి పేర్లు ఉన్నాయో ఖచ్చితంగా తెలియాలి. అది రహస్యమైన డాక్యుమెంట్ ఏమీ కాదు, మేము చెప్పాల్సిన అవసరం ఉన్నది. ప్రభుత్వం ధనం దుర్వినియోగం అవుతోంది కాబట్టి ఖచ్చితంగా మేము సభ దృష్టికి తీసుకురావలసిన అవసరం ఉందని చెప్పాము. అప్పుడు కూడా మేము మీ దృష్టికి తీసుకువచ్చాము. మేము నోటీసు ఇచ్చామంటే అప్పుడు తమరు కూడా అన్నారు. మాట్లాడేముందు ఇస్తే కాదు, దానికి ఒక ప్రొసీజర్ ఉందని చెప్పారు.

మిస్టర్ స్పీకర్: విజిలెన్స్ రిపోర్ట్‌ను సైన్‌చేసి ఇవ్వమన్నాను. What are you giving is the xerox copy of the Vigilance Report. మీరు సైన్‌చేసి నాకు పంపించండి. Then you can talk about it.. అని చెప్పాను. ఇంతవరకు అయితే సైన్‌చేసి రాలేదు.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్రకుమార్: ఒక్క నిమిషం సర్. తమరికి పంపించిన కాపీ తెప్పించండి సర్. దానిమీద సంతంకం పెట్టే మేము మీకు ఇచ్చాము. క్రింద రేవంత్‌రెడ్డిగారి సంతకంపెట్టి ఆ కాపీ మీకు సబ్‌మిట్ చేశాము. మీరు అది తెప్పించి చూడండి.

MR. SPEAKER: You have not given that.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్రకుమార్: మేము సెక్రటరీగారికి ఇస్తే ఆ కాపీలు లేవంటారు. మీకు ఇచ్చిన లెటర్‌పైన సంతకాలు లేవని ఈ సభలో చెబితే ఎట్లా సర్? రేవంత్‌రెడ్డిగారిచేత సంతకం పెట్టించిన కాపీ ఇక్కడనుండి పంపించాము. ఇది ప్రభుత్వానికి సంబంధించిన అంశం. ప్రభుత్వ ధనం దుర్వినియోగం అవుతున్నప్పుడు మేము అడుగుతున్నాము. ప్రభుత్వాన్ని నిలదీసే హక్కు మాకుంది. మా హక్కులను మేము అడుగుతున్నాము. ఎవరి మెర్సీ, దయాదాక్షిణ్యాలు మాకు అవసరం లేదు.

MR. SPEAKER: Yes, we will leave it. Question No.1405, Veerasivareddy garu.

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు(నగరి): దీనిపై పరిష్కారం లభించలేదు.

మిస్టర్ స్పీకర్: పరిష్కారం ఏమీ లేదండీ. జీరో అవర్‌లో ప్రస్తావించిన అంశాన్ని ప్రస్తావిస్తూ మరొక ఫామ్‌లో సర్క్యులేట్ చేయమన్నాను. I go through the rules and admit it, అంతే.

డా. కె. రోశయ్య: అధ్యక్షా, ముఖ్యమంత్రి అయినా, మంత్రులైనా, ఇతర శాసనసభ్యులైనా స్పీకర్‌గారి ఆదేశాల ప్రకారం కార్యక్రమాలను నడుపుకుంటే అనేకమైన ప్రజా సమస్యలను చర్చించటానికి అవకాశం ఉంటుంది. ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టటమా, ప్రతిపక్షాన్ని ఇరుకున పెట్టటమా, ప్రతిపక్షానికి స్వేచ్ఛ ఉందా, లేదా అనే వివాదం అక్కర్లేదు. మీరు నిబంధనలకు అనుగుణంగా ఉన్నప్పుడే అనుమతిస్తారు కాబట్టి తమ అనుమతితో ఏ సమస్య అయినా పద్ధతిలో లేవనెత్తి తగు సమాచారాన్ని పొందే హక్కు సంపూర్ణంగా ప్రతి సభ్యునికి ఉన్నది. దానివలన ప్రజలకు కూడా మేలు కలిగేటట్లు ఉండాలి. ఒకరు మాట్లాడుతుంటే అటువైపుగాని, ఇటువైపుగాని పదిమంది లేచి అడ్డగించటానికి ప్రయత్నంచేస్తే సభను నిర్వహించటం చాలా కష్టం. మనం సమయం మొత్తాన్ని వాదోపవాదాలతో కాలక్షేపం చేస్తున్నాము. ప్రజానీకం అందరూ మనగురించి ఏమనుకుంటున్నారో ఆలోచించుకోవాలి. మేమేదో పత్తిత్తులం, మీరు మాత్రమే చెడ్డవారని అనుకోవటంలేదు. ప్రజాధనంతో నడుస్తున్న సభలో, సభలో ఉన్నవారందరూ ప్రజోపయోగ కార్యక్రమాలపైన చర్చించకుండా వారివారి ఇష్టాఇష్టాలనుబట్టి అరుపులు, కేకలు, రంకెలతో సభ నడుపుకుంటున్నారని అనుకుంటున్నారు. తల్లి పిల్లలు గొడవ చేస్తుంటే ఇంట్లో మందలిస్తూ అంటూంటుంది, మీరు నాకంటే కూడా ఎక్కువగా ఎన్నో కార్టూన్లు చూసి ఉంటారు, "అరేయ్, ఇదేమైనా అసెంబ్లీ అనుకుంటున్నారా, కొట్టుకుంటున్నారు, తిట్టుకుంటారు" అని అంటుంటే మనందరి గౌరవం కూడా సన్నగిల్లుతుంది. నా మనవి ఒక్కటే. ప్రతిపక్ష నాయకులుగాని,

మరొకరుగాని, వేరొకరుగాని మీకేమైనా ఇష్యూ ఉంటే మీరు ఆర్డర్లీగా ఒక పద్ధతి ప్రకారం రండి. ఏ సమస్యపైన అయినా ప్రభుత్వం చర్చకు అడ్డుపడదు. సమాధానం చెప్పే బాధ్యతనుండి ప్రభుత్వం తప్పుకోవటం, పారిపోవటం అనే ప్రశ్నే లేదు. చాలా స్పష్టంగా చెబుతున్నాను. నిబంధనల ప్రకారంగా నడుపుకుందాము. దయచేసి ప్రతిఒక్కరూ కోఆపరేట్ చేయండి. మనం తయారుచేసుకున్న నిబంధనలను మనమే గౌరవించుకోకపోతే ఎట్లా? మనకెట్లా గౌరవం ఉంటుంది? దయచేసి ఆలోచించండి. నియమ నిబంధనల ప్రకారం నడుచుకుందాం. ప్రతిపక్షంగా ఉన్నారు కాబట్టి మీకు ఉన్నటువంటి స్వేచ్ఛ ఎక్కువ. జనరల్‌గా స్పీకర్ ఎప్పుడూ కూడా ప్రతిపక్షానికే కొంచెం ఎక్కువ అవకాశం ఇవ్వటానికి ప్రయత్నిస్తారు. అలాగే చూస్తూ ఉంటారు. ఇవతల...............

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు: చూడటంలేదు సర్.

డా. కె. రోశయ్య: అధ్యక్షా, రూలింగ్ పార్టీలో ఉన్నవారు ఎవరైనా సరే చంద్రబాబుగారు ఇక్కడ కూర్చున్న రోజుల్లోగాని, ఈరోజు నేను కూర్చున్న రోజుల్లోగాని జనరల్‌గా మాకు ఎక్కువ అవకాశం రావటంలేదు, వారికి ఎక్కువ అవకాశం వస్తుందని అంటాము. ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని స్పీకర్ వారి బాధ్యతను నిర్వర్తించాలి. ఇలాంటి సమయంలో అందరూ సహకరించి నిబంధనల ప్రకారం నడుపుకుందాము. మీ దృష్టిలో ఏ సమస్య ప్రధానమైనది అయినా ఏ ఒక్కదానికీ మినహాయింపులేదు. స్పీకర్‌గారి అనుమతి తీసుకుని ఆ ప్రకారం లేవనెత్తండి. ఒక సభ్యునిమీద ఆరోపణలు వచ్చాయి. పద్ధతి ప్రకారం మీరు చేసేదానికి ఆస్కారం ఉంటుంది. ఆ గౌరవసభ్యునికి కూడా నిబంధనల ప్రకారం జవాబు చెప్పుకునే సంపూర్ణ స్వేచ్ఛ, అవకాశం ఉంటుంది. ఆ రకంగా నడుపుకుందాం. మన సభ స్థాయి పెంచుకోవటానికి ప్రతి ఒక్కరు సహకరించాలని సభ్యులు ప్రతి ఒక్కరికి వినయపూర్వకంగా మనవిచేస్తున్నాను.

ఉ.10.20

శ్రీ నారా చంద్రబాబు నాయుడు(కుప్పం): అధ్యక్షా, పార్లమెంటు జరుగుతోంది. ఇక్కడ గవర్నర్స్ అడ్రస్ అయ్యింది. పార్లమెంటులో ప్రతిపక్షాలన్నీ కలిసి ప్రైస్‌రైజ్ పైన రెండు రోజులుగా పార్లమెంటు జరగనివ్వడం లేదు. నిన్న కూడా రైల్వే బడ్జెట్ బ్లాక్ చేయాలనే ప్రయత్నం చేసి, రైల్వే బడ్జెట్ వరకు వదిలి పెట్టి తరువాత బ్లాక్ చేయలనే నిర్ణయం తీసుకున్నారు. అదేమాదిరిగా పార్లమెంటులో స్పీకర్ గారు ఎప్పుడూ డెరెక్ట్ చేయలేదు. స్పీకర్ గారి డ్యూటి అసెంబ్లీని రన్ చేసేదానికి ప్రయత్నం చేయడం. ఒకసారి పార్లమెంటులో ఇదేమాదిరి బీజేపీని అవమానిస్తే, కడాన వారు బాయ్‌కాట్ చేస్తామంటే పిలిపించి రిక్వెస్ట్ చేసుకొని అపాలజీ చెప్పిన సందర్భాలున్నాయి. ఇప్పుడు ఈ హౌస్‌లో నేను మాట్లాడుతుంటే టకాలున మైక్ కట్ చేస్తారు. పేరుకు లీడర్ ఆఫ్ ది అపోజిషన్‌కు ఫ్రీగా మైక్ ఇస్తామంటారు. వాళ్లెవ్వరు మాట్లాడినా అవర్స్ టుగెదర్ మమ్మల్ని తిట్టిస్తారు. మీరు అందరి దగ్గరా అభిప్రాయాలు చెప్పిస్తారు.

(అధికార పక్ష సభ్యుల నుంచి అభ్యంతరాలు)

మిస్టర్ స్పీకర్: బాబు గారూ, డోన్ట్ మేక్ సచ్ అలిగేషన్స్.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: వినండి మీరు..... ఒక ఉదాహరణ చెబుతాను. ఇక్కడ ప్రధాన ప్రతిపక్షంగా మాకు బాధ్యత ఇచ్చారు తప్ప వేరే వాళ్లకి కాదు. మేం 92 మంది సభ్యులున్నాము. కాంగ్రెస్ పార్టీ

సభ్యులు 156 మంది ఉన్నారు. వాళ్లు అధికార పక్షంలో ఉన్నారు. మేం అపోజిషన్‌లో ఉన్నాం. వాళ్లకూ, మాకూ ఒక శాతమే ఓట్ల తేడా. ఒక శాతం తేడాతో వాళ్లు గెలిచారు. అంటే మీరు అర్థం చేసుకోండి. ప్రధాన ప్రతిపక్షంగా మాకు కూడా బాధ్యత ఉంది. కాబట్టి మేం సరిగా ప్రవర్తించకపోతే ప్రజలే నిర్ణయిస్తారు. అదేమాదిరిగా వాళ్లు సరిగా సమాధానం చెప్పకపోతే కూడా వాళ్లే నిర్ణయిస్తారు. అదిమరచిపోకూడదు మీరు. మేం ఆ ప్రయత్నం చేస్తున్నాము. ఇప్పుడు చూస్తే మీరు సంతకం పెట్టలేదు, అటెస్టేషన్ చేయలేదు అని పదే పదే చెప్పారు.

మిస్టర్ స్పీకర్: ఇప్పుడు కాదండీ..... నిన్న మైకులో రేవంత్ రెడ్డి గారు మాట్లాడేటప్పుడే సంతకంచేసి ఇవ్వమని చెప్పాను. నా దగ్గరకు వచ్చినప్పుడు చెప్పాను. రేవంత్ రెడ్డి గారు మాట్లాడేటప్పుడు చెప్పాను. మధ్యలో కూడా చెప్పాను.

శ్రీ గాలి ముద్దుకృష్ణను నాయుడు(మైకు లేకుండా): మీరు రూల్స్ కోట్ చేయండి.

మిస్టర్ స్పీకర్: ముద్దుకృష్ణమ నాయుడు గారూ, know your limitations please. You cannot ask the rules to be quoted by Speaker. You study the Rules and come. Books are given to you. Study the rules and come. Once I tell you, it is a direction. Please take your seat. Your leader is talking.

SRI GALI MUDDUKRISHNAMA NAIDU: (without mike) I have studied the rules.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, మీరు ఇప్పుడే మాట్లాడారు. రేవంత్ రెడ్డి గారికి అటెస్టేషన్ చేయమని సజెషన్ ఇచ్చానన్నారు. నేను కూడా 30 సంవత్సరాల నుంచి రాజకీయాల్లో ఉన్నాను. ఈ హౌస్‌లో ఏదైనా డాక్యుమెంట్ పంపిస్తే దానిని ఎగ్జామిన్ చేస్తారు, గవర్నమెంటుకు పంపిస్తారు. ఆయన సంతకం చేసి మీకు పంపించానని చెప్పడానికి పదే పదే ప్రయత్నం చేస్తే మీరు ఆయనకు తప్ప అందరికీ అవకాశమిచ్చారు. కనీసం అది ఎక్కడికి పోయిందని వెరిఫై చేయించకుండా ఒక మెంబర్‌ను డ్యామేజ్ చేసే విధంగా పదే పదే సంతకం పెట్టలేదండీ అంటే హౌస్ రన్ అవుతుందా అధ్యక్షా? మెంబర్స్‌గా మాకు హక్కులు లేవా?

మిస్టర్ స్పీకర్: చంద్రబాబు నాయుడు గారూ, హౌస్ ప్రొసీడింగ్స్‌లో నిన్న రేవంత్ రెడ్డి గారు మాట్లాడుతున్నప్పుడు ఆ ప్రొసీడింగ్స్‌లోనే నేను సైన్డ్ కాపీ రాలేదు రేవంత్ రెడ్డి గారూ, సైన్డ్ కాపీ పంపించిన తరువాత మాట్లాడమని నిన్ననే చెప్పాను.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: మీరు చెప్పేటప్పుడే ఆయన పంపించారు. ఆ విషయం చెప్పడానికే ఆయన ప్రయత్నం చేస్తున్నారు.

MR.SPEAKER: He has sent. It is not received. సెక్రటరీ దగ్గరకు రాలేదని చెప్పాను.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: మీరు వెరిఫై చేయించి చెప్పారా?

మిస్టర్ స్పీకర్: సంతకం లేదని, సంతకంచేసి పంపించమని చెప్పాను. That is exactly as to what I am telling. Please send me another copy.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: ఎవరికి ఇచ్చారో చెప్పడానికి వారికి అవకాశమివ్వాలి కదా? వారు ఎవరికిచ్చారో వారి నుండి కలెక్ట్ చేయించండి. అధ్యక్షా, ఆ ఇచ్చినవారెవరో మీకు ఇవ్వాలి కదా? ఈ హౌస్‌లో ఆయన ఇచ్చానని చెప్పటానికి ప్రయత్నంచేస్తే దానిని కూడా చెప్పనీయకుండా చేస్తున్నారు. కనీసం మీరు అవకాశం కూడా ఇవ్వకుండా ఉంటే ఎట్లా? మేము ఈ హౌస్‌లో ఏదైనా ప్రధానమైన సమస్య అడగటానికి ప్రయత్నంచేస్తుంటే ఈ మాదిరిగా చేస్తే నేను హౌస్‌ను ఎడ్‌జర్న్ చేస్తాను...... ఈమాదిరిగా చేస్తే ఎడ్‌జర్న్ చేస్తాను..... అని నిన్న హౌస్‌ను ఎడ్‌జర్న్ చేసుకుని వెళ్లిపోయారు. మమ్మల్ని ప్రతి ఒక్కసారి మీకు సభలో అవకాశాలను వినియోగించుకోవటం తెలియదని అంటున్నారు. అంటే అవన్నీ నేర్చుకోవటానికి మేము ఇక్కడకు వచ్చామనుకుంటున్నారా? రాజకీయ అనుభవం లేకుండా వచ్చామనుకుంటున్నారా? రాజకీయ అనుభవం లేకపోతే 17 సంవత్సరాలు మాకు ఏవిధంగా ప్రజలు అధికారం ఇచ్చారనుకుంటున్నారు? మనం ప్రజాస్వామ్యంలో ఉన్నాము. ప్రజాస్వామ్యంలో ఒక్కటే గుర్తుపెట్టుకోవాలి. అధికారంలో ఉండేవారు వారు చేసిన తప్పులను సమర్థించుకునే ప్రయత్నం చేస్తారు. మేము ప్రతిపక్షంగా వారి తప్పులను ఎండగట్టటానికి ఎన్ని మార్గాలు ఉన్నాయో అన్ని మార్గాలను ఉపయోగించుకుంటూ ముందుకుపోతాము. ఇక్కడ మీరు సంయమనంగా ఉంటే హౌస్‌ను సజావుగా రన్ చేయగలుగుతారు. అది ముఖ్యం. ఈ హౌస్‌లో నేను చాలామంది స్పీకర్‌లను చూశాను. మీరు కూడా చూశారు. నేను మీకొక సజెషన్ ఇచ్చాను. ప్రధాన ప్రతిపక్షమైన మమ్మల్ని కామెంట్ చేయటం కరెక్ట్ కాదు. ఇది ప్రజాస్వామ్యంలో సాంప్రదాయం కాదు.

MR. SPEAKER: I think you came late. Please listen to me. I will tell you. I made it very clear. నేను స్పష్టంగా please go to your seats అని చెప్పాను. My concern was 10 డిపార్ట్‌మెంట్స్‌కు సంబంధించిన క్వశ్చన్స్ వస్తాయి. ప్రధాన ప్రతిపక్షంగా మీరు వాటిని స్క్రూటినైజ్ చేయమని చెప్పాను. ఆవిధంగా చేయకపోతే మీరు మీ అవకాశాన్ని కోల్పోతారు, ప్రజలు నష్టపోతారని చెప్పాను. After that when Keshav said, మీరిట్లా మమ్మల్ని కించపరచేవిధంగా మాట్లాడారంటే, I said I am withdrawing that word. I said, If you feel hurt, I am withdrawing it. మీరు స్క్రూటినీ చేయాలనే కన్‌సర్న్‌తో చెప్పాను. Except that I have no motives. I said that I am withdrawing that word అని చెప్పాను. What else do you want? My intention is not to insult anyone. తరువాత మీ రెస్పాన్సిబిలిటి ఏదైతే ఉందో ప్రభుత్వ డిపార్ట్‌మెంట్‌లను scrutiny చూసే క్వశ్చన్ అవర్‌ను మీరు కోల్పోతున్నారని రిమైండ్ చేశాను. That is exactly what I said and I said I am withdrawing also. I said, if you feel hurt, I am withdrawing that word.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, మీరు సూచనలు మాకు ఇవ్వవచ్చేమో కాని మేం గత మేం గత 29 సంవత్సరాలనుండి అధికారంలో, ప్రతిపక్షంలో ఉన్నాము. ఇది మాకు తెలియదా? ప్రజాస్వామ్యాన్ని మీరు అర్థంచేసుకోవాలి. The spirit of democracy is important. ఆ spirit of democracy పోయి మమ్మల్ని బడిపిల్లల మాదిరిగా భావించి మాట్లాడుతున్నారు. అది కరెక్ట్ కాదు.

MR.SPEAKER: Even after I have withdrawn that word, you want to comment. It is not correct. What is this?

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఈ హౌస్‌లో బిజినెస్ విషయంలో అధికార పక్షం ఎంత ముఖ్యమో అదేవిధంగా ప్రధాన ప్రతిపక్షం కూడా అంతే ముఖ్యం. మీరు ప్రధాన ప్రతిపక్షంవైపు చూస్తేనే తప్ప సభ సజావుగా జరగదు. మాకు కూడా ప్రయారిటీస్ ఉంటాయి. వారాలు కాదు, నెలల తరబడి పార్లమెంట్‌లో బిజినెస్ జరగకుండా కొన్ని ఇష్యూస్‌పైన పట్టుపట్టారు. అంతేకాకుండా ప్రజలకు అది ముఖ్యం అనుకున్నప్పుడు డెఫినెట్‌గా మేము చేస్తాము. మీరు అది కూడా గుర్తుపెట్టుకోవాలి. ఇదే హౌస్‌లో గతంలో ఈవిధంగా జరిగింది. మేము మిమ్మల్ని కోరేది ప్రధాన ప్రతిపక్షంగా మమ్మల్ని కామెంట్ చేయటంగాని, మాకు తెలియనట్లు మీరు చెప్పటంగాని కరెక్ట్ కాదు.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ(భారీ పరిశ్రమలశాఖమంత్రి): అధ్యక్షా, .................(అంతరాయం)

శ్రీ నారా చంద్రబాబునాయుడు: మీరు కూర్చోమంటే కూర్చుంటాను.

MR. SPEAKER: You finish it.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: ఇప్పుడే ముఖ్యమంత్రిగారు మాట్లాడారు. వారిమీద మాకు చాలా గౌరవం ఉంది. మీరు ఎప్పుడూ వారిని ఆపలేదే? అధ్యక్షా, వారిని ఎందుకు ఆపలేదు? ఇప్పుడు నేను నిలబడి ఉండగా మీరు ఆయనను లేపితే what is the message?

MR. SPEAKER: Finish your speech.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: మీరు కూర్చోమంటే కూర్చుంటాను.

MR. SPEAKER: Finish your speech.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: ఈ హౌస్‌లో సభ్యులయొక్క ప్రవర్తనను మీరు అక్కడ కూర్చున్నవారుగా ఆలోచించాలి తప్ప ఇంకొక విధంగా కాదు.

మిస్టర్ స్పీకర్: బాబూగారూ, నా ప్రవర్తన ఎట్లా ఉందో నాకు తెలుసు. Please conclude.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: మీరు కూర్చోమంటే కూర్చుంటాను.

MR. SPEAKER: Please conclude.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: మేము ప్రధాన ప్రతిపక్షంగా మిమ్మల్ని బి.ఎ.సి.లో అడిగాము. మేము మిమ్మల్ని రిక్వెస్ట్ చేసిందేమంటే గత సెషన్‌లో ఒక 344కాని, ఒక కాల్ ఎటెన్షన్‌కాని, ఒక షార్ట్ డిస్కషన్‌కాని రాలేదు. కనీసం ఈసారైనా గవర్నర్స్ అడ్రస్‌పై రిప్లై ఇచ్చేలోపు అవన్నీ పోస్ట్ చేయమని మిమ్మల్ని రిక్వెస్ట్ చేశాము.

ఉ.10.30

అదేమాదిరిగా ఏదైనా షార్ట్ డిస్కషన్ వుంటే దాన్ని కనీసం బడ్జెటు ప్రవేశపెట్టిన తర్వాతైనా పోస్ట్ చేయమన్నాం . మీరు కనీసం ఒక్కటి కూడా పోస్ట్ చేయకపోతే ఇక మేము ఏ రూపంలో రావాలి? పోయిన సెషన్‌లో ఒక్క కాలింగ్ అటెన్షన్ రాలేదు, ఒక్క 344 రాలేదు, ఏదీ వచ్చే పరిస్థితి లేదు. దయచేసి మీరు కూడా అర్థం చేసుకోవలసిందేమంటే, మమ్మల్నందరినీ బిఏసి కి పిలిపించి మా ఒపీనియన్ తీసుకున్నపుడు, దాన్ని ఏవిధంగా అమలు చేయాలో ఆలోచించి చేయండి. ఇంకొక రిక్వెస్ట్ ఏమంటే ఇప్పుడు మా మెంబర్‌ను చెప్పనీయండి, ఏమి జరిగిందో ఆయన చెప్పిన తర్వాత ....

మిస్టర్ స్పీకర్ ః ఇప్పుడు చెప్పేదేమీ ఉండదండీ. After question hour, we will think of this.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు ః అందరికీ అవకాశం ఇచ్చారు కదా?

MR.SPEAKER: We are not discussing yesterday's zero hour. We are discussing only as to how to run the House. Yesterday, after adjournment, they came and requested me that they will appeal in the House that House should go on.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు ః మీరు ఏమన్నారంటే – మెంబర్ నాకు సంతకం పెట్టి ఇవ్వలేదని మీరు రికార్డులో చెప్పారు. ఇది ప్రజలకు వెళ్లింది.

మిస్టర్ స్పీకర్ ః ఈరోజు కాదండీ, నిన్న కూడా చెప్పాను.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు ః అదే చెబుతారు అధ్యక్షా, నిన్నటిదే చెబుతారు. క్లారిటీ ఇవ్వమనండి, క్లారిటీ ఇచ్చిన తర్వాత మీరు ఏదైనా టేకప్ చేయండి.

మిస్టర్ స్పీకర్ ః రేవంత్ రెడ్డిగారూ, మాట్లాడండి. వన్ మినిట్...... మినిష్టర్‌గారు మాట్లాడుతారట.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ ః అధ్యక్షా, గౌరవ ప్రతిపక్షనాయకులు పార్లమెంటును కోట్ చేశారు. పార్లమెంటులో రెండు రోజులుగా అధిక ధరల మీద హౌస్‌ను స్టాల్ చేశారు. కానీ ఇక్కడ దేని మీద ప్రతిపక్షనాయకులు హౌస్‌ను స్టాల్ చేశారు? అధ్యక్షా, ఆయనగారు మాట్లాడుతూ – నేను నేర్చుకోవాలా అని అన్నారు ఇంతకు ముందు. ప్రజాస్వామ్యంలో సభను నడపడానికి గానీ, ప్రజాస్వామ్యంలో పరిపాలన ఏవిధంగా వుండాలనే విషయాల గురించి ఆయన నేర్చుకోవలసిన అవసరం చాలా వుంది. ఎందుకంటే నిరంతరం★★*. 1989 నుంచీ చూస్తున్నాం సార్ హౌస్‌లో . ప్రతిపక్షనాయకులుగా వుండి నిరంతరం ★★హౌస్‌ను స్టాల్ చేయడం, ★★ బయటకు పోవడం తప్ప ఎప్పుడైనా ప్రజాసమస్యల మీద నిలబడి మాట్లాడారా? ★★ నిలబడి మాట్లాడండి, సమాధానం చెప్పడానికి మేమున్నాం .

(అంతరాయం)

* Expunged as ordered by the Chair

MR.SPEAKER: It will not go on record. Objectionable words will not go on record. రేవంత్‌రెడ్డిగారు సిగ్నేచర్ చేసి పంపించారా లేదా? అంతవరకే.

(INTERRUPTIONS)

“Dammu” is an unparliamentary word. No, it will not go on record.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి (కొడంగల్): అధ్యక్షా, ఒక స్పెసిఫిక్ ఎలిగేషన్ రెయిజ్ చేయవలసి వుందని నేను నిన్న ఆఫీస్ సబార్డినేట్ ద్వారా మీకు నోటీసు పంపించాను. మీరు ఎలా చేయలేదు. జీరో అవర్‌లో స్పెసిఫిక్ ఎలిగేషన్ రెయిజ్ చేయడానికి అవకాశం లేదు, మీరు ఆవిధంగా చేయడానికి వీలులేదన్నారు. హౌస్ ఎడ్జోర్న్ అయిన తర్వాత ... నాదగ్గర అవినీతికి సంబంధించిన డాక్యుమెంటు వుంది, దీన్ని జీరో అవర్‌లో మెన్షన్ చేస్తానని చెప్పడం జరిగింది. మీరు అవకాశం ఇచ్చారు. నేను లేచి మాట్లాడడం మొదలు పెట్టగానే , సిగ్నేటరీ కాపీ నాకు పంపించండని మీరంటే – ఆఫీస్ సబార్డినేట్ ద్వారా దాన్ని మీకే పంపించాను, సెక్రటరీగారికి కూడా కాదు. కాపీ మీదగ్గరే వుంది. మీదగ్గర వున్న కాపీలలో ఒకసారి చూడండి సార్, అందులోనే వుంటుంది.

మిస్టర్ స్పీకర్ : నాదగ్గరకు ఏమి వచ్చినా I will send them to the Secretary. It is not signed. That is why I requested you.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి : సార్, మీకు నేను పంపించిన కాపీని ఒకసారి తీయండి. దాని మీద నా సంతకం వుందో లేదో చూడండి. ఇసుక పంచాయతీలు తెంచడంలో ★★ కాబట్టి ~~ఈ~~ ఇసుక పంచాయతీని ఏవిధంగా తెంచుతారో అడుగుతున్నాం .

MR.SPEAKER: It will not go on record. Now, please take your seat. It is yesterday’s subject. It will not go on record. We will go on to the question hour.

(INTERRUPTIONS)

Where are we going? I just cannot understand. I am sorry. This is not the way we should run the House.

డాక్టర్ కె. రోశయ్య : అధ్యక్షా, రేవంత్‌రెడ్డిగారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రిగారి ప్రోత్సాహంతో , ప్రమేయం .... అని ఏదో అన్నారు, అంతే కద్దా

మిస్టర్ స్పీకర్ : సార్, ఇది yesterday's subject. మినిష్టర్‌గారు నోట్ చేసుకున్నారు. We have already closed that subject.

డాక్టర్ కె. రోశయ్య : సార్, తమరు రికార్డుల్లోకి వెళ్లవద్దని చెప్పారు. నేను ఏమంటున్నానంటే, వారు అన్న మాట రిపీట్ చేయడం కాదు, నా పైనా ఏదైనా ఎలిగేషన్ ఉంటే, I am open for an enquiry by Chandra Babu Naidu, the Leader of the Opposition. మీ ఇష్టమొచ్చిన ఎంక్వైరీ జరపండి. నేను ముద్దాయిలాగా మీదగ్గరకు వస్తాను. మీరు ఎంక్వైరీ చేయండి. ఇలాంటి దిక్కుమాలిన పనులలో నాకు

ప్రమేయం ఉందని మీరు రుజువు చేస్తే నేను ముఖ్యమంత్రి పదవి నుంచి వైదొలగడమే కాదు, శాశ్వతంగా రాజకీయాల నుంచి వైదొలగుతాను. నోరుంది కదా అని ఏమాట పడితే ఆ మాట అనడమే? ఎవరిని పడితే వారిపై మాట్లాడడమే? ఇది పద్ధతి కాదు. చంద్రబాబునాయుడుగారూ, మీపట్ల గౌరవంతో మనవి చేస్తున్నాను, ఈవిధంగా దుందుడుకుగా మాట్లాడే సభ్యులను కొంచెం మీరు సరిగా అడ్వయిజ్ చేయాలి. ఇది ప్రాపర్ కాదు. ఎక్కడో తగవు వుంటే నన్ను తీసుకొచ్చి ప్రమేయం వుందంటారా? నాపైన ఆరోపణలు చేసినటువంటి యువ మిత్రునికి ధైర్యం వుంటే, ఆత్మస్థైర్యం వుంటే, నీపైన ఉన్న ఆరోపణలకు సంబంధించి ప్రభుత్వపక్షంలో వున్న ఒక మంత్రిని ఎంక్వైరీ ఆఫీసర్‌గా వేస్తాం, అంగీకరించు, లేచి చెప్పు , come on.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : చంద్రబాబు నాయుడుగారూ, మీరు దయచేసి రియాక్ట్ కావాలి, Otherwise, we will close it. As a leader of your party, మీరు రియాక్ట్ కావాలి.

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు : (మైకు లేదు) రేవంత్ రెడ్డికి మైకు ఇవ్వండి సార్, ముఖ్యమంత్రిగారు సవాలు విసిరారు.

MR.SPEAKER: Yes, we will close it here.

శ్రీ దూళిపాళ్ల నరేంద్ర కుమార్ :(మైకు లేదు) సభా నాయకులు ఛాలెంజ్ చేశారు సార్.

SRI PAYYAVULA KESHAV: (without mike) We will take up the challenge. We are prepared to take up the challenge. Sir, Let them order a CBI probe.

MR.SPEAKER: Please take your seat.

ఉ.10.40

శ్రీ దూళిపాళ్ల నరేంద్ర కుమార్: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు, నిన్న టి.వి.లో వస్తుంటే కళ్లు, చెవులు మూసుకుని కూర్చున్నారా అని అడుగుతున్నాను.

(అంతరాయం )

శ్రీ ఎ.రేవంత్ రెడ్డి: అధ్యక్షా, నేను ఒకటే అడుగుతున్నాను. ముఖ్యమంత్రిగారు ఏదైతే నామీద వచ్చిన ఆరోపణల మీద ఎంక్వైరీకి సిద్ధంగా ఉన్నారా అని అడిగారు. నేను ఒకటే అడుగుతున్నాను. ఈ మధ్య కాలంలో మంత్రుల మీద వచ్చిన ఎలిగేషన్సు, దానితోబాటు నా మీద వచ్చిన ఎలిగేషన్సు మీద ముఖ్యమంత్రిగారు ఎవరికి ఆదేశాలు ఇచ్చినా, ఆ విచారణకు నేను సిద్ధంగా ఉన్నాను. నేను ముఖ్యమంత్రిగారి మీద ఆరోపణలు చేయలేదు. ముఖ్యమంత్రిగారు ఏమి విన్నారో తెలియదు కాని గతంలో తూర్పు గోదావరిలో ఇసుక పంచాయితీలు జరిగితే దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డిగారు ఆ పంచాయితీ తేల్చడానికి పెద్దలు రోశయ్యగారిని నియమించారు. ఆ పంచాయితీలో ఏమి తేలిందో ముఖ్యమంత్రిగారు సభలో చెప్పాలని

కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారు గతంలో ప్రాతినిధ్యం వహించిన నియోజక వర్గంలో వారి పేరును దుర్వినియోగం చేస్తున్నాడు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌వారు రు.5 కోట్లు ..........

(అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః మీరు సంతకం చేసి ఇవ్వండి. గవర్నమెంట్‌కు పంపిస్తాను. నిన్న కూడా చెప్పాను. I will send it to the Government. Now, please conclude.

శ్రీ ఎ.రేవంత్ రెడ్డిః నేను నిన్న సంతకం చేసిన కాపీ ఆఫీస్ సబార్డినేట్ ద్వారా మీకు పంపించాను.

మిస్టర్ స్పీకర్ః అది పోయిందో ఏమో తెలియదు. ఇంకొకటి పంపించండి.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డిః నేను ఇంకో కాపీ పంపిస్తాను. ఐ డోంట్ మైండ్. నేను పర్సనల్‌గా సబ్‌మిట్ చేస్తాను. ఈ సమస్య మీద జీరో అవర్‌లో లేవనెత్తే వాటిలో అవినీతి అంశంపై మాట్లాడవద్దని సభలో తీర్మానం చేస్తే నేను మాట్లాడను. కాబట్టి బోఫోర్స్ కుంబకోణం కూడా జీరో అవర్‌లో లేవనెత్తిన తరువాత దేశ రాజకీయాలను కుదిపివేసింది. అవినీతికి సంబంధించి ముఖ్యమంత్రిగారు ఖచ్చితమైన ఎంక్వైరీకి ఆదేశాలు ఇవ్వమనండి. నేను మరల పంపిస్తాను. నా మీద ముఖ్యమంత్రిగారు ఏ ఎంక్వైరీకి ఆదేశించినా అయామ్ రెడీ ఫర్ దట్. ముఖ్యమంత్రిగారిని ఎంక్వైరీ వేయమని చెప్పండి. అయామ్ రెడీ ఫర్ దట్.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క(మధిర)ః అధ్యక్షా, ఇది అత్యంత బాధాకరం . ప్రతి రోజు సభ్యులందరూ వచ్చి అన్ని పార్టీల నాయకులు సభ నియమ నిబంధనల ప్రకారం సభను జాగ్రత్తగా నడుపుకుందామని, ప్రజల సమస్యల మీద సీరియస్‌గా చర్చ చేసి సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నం చేద్దామని అందరం అనుకుంటున్నాము. తరువాత ప్రతిసారి అడ్జర్న్‌మెంట్ మోషన్స్ నుండి మొదలు పెట్టి క్వశ్చన్ అవర్‌లో ప్రతి రోజు అడ్డుకుంటున్నారు. Question hour is the right of every Member అని చెప్పకుంటూ క్వశ్చన్ అవర్‌లో సమస్యలన్నింటి గురించి చర్చించుకుందామని చెప్పుకుంటూ ప్రతి దానిని వదలి వేసి సభను ఏదో ఒక విధంగా అడ్డుకోవడం జరుగుతుంది. అడ్జర్న్‌మెంట్ మోషన్ ఏ సందర్భంలో తీసుకోవాలో, ఎప్పుడు తీసుకోవాలనే దాని గురించి, ఆ రూల్సు గురించి స్పీకర్‌గారు స్పష్టంగా చెప్పినప్పటికీ, సభ్యులందరికీ తెలిసి కూడా కేవలం సభను నడపకూడదనే ఏకైక లక్ష్యంతో ప్రతిపక్ష సభ్యులు చేసుకుంటూ పోవడమే వారి లక్ష్యంగా ఉంది. అలాగే జీరో అవర్‌లో సభ్యులందరికీ అవకాశం ఇచ్చినప్పుడు ఒక సభ్యుని మీద జీరో అవర్‌లో ఎలిగేషన్సు చేయకూడదని చాలా స్పష్టంగా నియమ నిబంధనలు ఉన్నప్పటికి అది కూడా హౌస్‌లో లేనప్పుడు నోటీసు ఇవ్వకుండా ఆ విధంగా మాట్లాడి అల్లరి చేసి ఏదో ఒక విధంగా సభను నడవకుండా చేయడం ఒక్కటే ప్రతిపక్షాల హక్కులాగా చేస్తున్నారు. ఆ విధంగా సభను అడ్డుకుంటూ సభను జరగనివ్వకపోవడం సరైంది కాదు. నియమనిబంధనలకు అడ్డు తగులుతూ సభకు అడ్డు తగలటం మంచిది కాదు. నియమనిబంధనల ప్రకారం సభను నడుపుకుందామని స్పీకర్‌గారు చెబుతున్నారు. కాని మా ఇష్టా రాజ్యంగా , మాకు మైకు వచ్చింది కాబట్టి ఏదోరకంగా మాట్లాడి నియమనిబంధనలను తుంగలో తొక్కి సభను అడ్డుకుంటూ ప్రతిపక్షాలు అదే మా హక్కులాగ చేయడం కరెక్ట్ కాదు. కౌల్ అండ్ షక్దర్‌లో చాలా స్పష్టంగా ఉంది.

I would like to draw your attention to Page 440 of Practice and Procedure of Parliament by M.N.Kaul and S.L.Shakdher which is as follows.

"Members against whom comments or criticism of a personal nature are made on the Floor of the House are entitled to make with the consent of the Speaker personal explanation in their defence though there is no question before the House ". వినండి సర్. అది ఒకటే కాదు. అధ్యక్షా,

"A Member has a right to make personal explanation not withstanding to the fact that the allegations made against him in the House do not relate to him in his capacity as a Member of Parliament but otherwise. The forum of the House should not however be used to make personal explanation to contradict or clarify reports not connected to the proceedings of the House but published in the press. Personal explanations may therefore be defined as a submission made by a Member with the previous permission of the Speaker explaining his conduct in regard to ........."

MR.SPEAKER: Yes let us leave it here Bhatti Garu.

(INTERRUPTIONS FROM MEMBERS, TDP)

SRI MALLU BHATTIVIKRAMARKA: "..... an occasion replying to an accusation made by another Member or correcting an alleged mis-representation. Personal explanation is made before the main business of the day is taken up unless the Member's question was permitted by the Speaker to make it during the course of the debate when the allegations against him were made". ఇంత స్పష్టంగా మనం అనుసరించే నియమాలు చెబుతున్నప్పటికీ వాటిని అతిక్రమించి గౌరవసభ్యులు మాట్లాడారు. వారు మాట్లాడుతూ మేము ప్రతిపక్ష సభ్యులము, దాదాపు మీతో సమానంగా ఉన్నామని చెబుతున్నారు. ఆ విధంగా చెబుతూ పార్లమెంట్‌ను quote చేశారు. ప్రతిపక్షాలన్నీ సభను అడ్డుకోవడానికి ప్రయత్నం చేస్తే ఆ ప్రతిపక్షాలను బ్రతిమిలాడి సభ నడుపుతున్నారని చెబుతున్నారు. ఏమిటండీ? Is it the right of the Opposition to stall the House?

MR.SPEAKER: We are going on to the question hour. Bhatti Garu, please take your seat. ప్రశ్న నెం .1405 వీరశివా రెడ్డి గారూ మాట్లాడండి.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(కొనసాగింపు)

### ప్రశ్న నెం71( 1405)(కొనసాగింపు)

శ్రీ జి. వీర శివారెడ్డి: పొద్దుటూరులో పశువైద్య కళాశాల ప్రారంభించడం జరిగింది. పశువైద్యకళాశాలకు ఇప్పటి వరకు మౌలికసదుపాయాలు కల్పించడంలో చాలా వెనుకబడి ఉన్నారు. ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డిగారు ప్రతిష్ఠాత్మకంగా భావించి పొద్దుటూరులో ఒకటి, గోరంట్లలో ఒకటి చొప్పున పశువైద్య కళాశాలలను ఏర్పాటు చేశారు. ఇప్పటికి రెండు సంవత్సరాలు గడచినా ఇప్పటి వరకు అక్కడ అధ్యాపకులను నియమించడం కాని నాన్ టీచింగ్ స్టాఫ్‌ను పెట్టడం కాని చేయలేదు. దానికి కావలసిన పరిపాలనా భవనం ఆడిటోరియం, హాస్టల్సు, సిబ్బంది క్వార్టర్సు కోసం ఇప్పటి వరకు రూ.7.79కోట్లు మాత్రమే రిలీజ్ చేశారు. రూ.79లక్షలు మాత్రమే అక్కడ ఖర్చు పెట్టారు. 2008 సెప్టెంబర్‌లో జి.ఒ.నెం .273 ప్రకారం రూ.144కోట్లు ఖర్చు పెట్టడానికి జి.ఒ. విడుదల చేశారు. వెటర్నరీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వారు ఈ రెండు కళాశాలలకు అనుమతిని రద్దు చేసే అవకాశం ఉంది. ఇప్పటికే రెండు సంవత్సరాల కోర్సు అయిపోయింది. మూడవ సంవత్సరం కూడా కోర్సు ప్రారంభం అవుతుంది. వెటర్నరీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వారు చాలా సీరియస్‌గా ఉన్నారు. అక్కడ మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడానికి బోధనకు ప్రొఫెసర్సు, అసిస్టెంట్ ప్రొఫెసర్సు నియమించడానికి

విద్యార్థులకు హాస్టల్ సౌకర్యాలు లేక చాలా ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి వెంటనే సదుపాయాలన్నీ ఈ కళాశాలలో ఏర్పాటు చేసి వెటర్నరీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వారి అనుమతి పొందడానికి తగిన చర్యలు తీసుకోవాలని మీనుండి ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఉ 10.50

శ్రీ ఎ. ప్రవీణ్ రెడ్డి (హుస్నాబాద్)ః సర్, కరీంనగర్ జిల్లాలోని కోరుట్లలో కూడా వెటర్నరీ కళాశాల......

మిస్టర్ స్పీకర్ ః ఇది ప్రొద్దుటూరు ఒక్కటే, మీరు మళ్లీ మాట్లాడండి.

శ్రీ ఎ. ప్రవీణ్ రెడ్డి ః కోరుట్లలో వున్నది, ప్రొద్దుటూరులో కూడా శాంక్షన్ చేయడం జరిగింది. కోరుట్లలో కూడా రెండు సంవత్సరాల నుండి చెయ్యలేదు. కాలేజీ శాంక్షన్ అయినప్పటికీ కూడా ఒక్క పైసా కూడా రిలీజ్ చెయ్యలేదు. దానికి కూడా మంత్రిగారిని కోరుతున్నాను. అక్కడ బోధనేతర సిబ్బంది, అసిస్టెంట్ ప్రొఫెసర్స్, ప్రొఫెసర్స్ మొత్తం కూడా దాదాపు 39 మంది అవసరం, కానీ అక్కడ 11 మంది మాత్రమే వున్నారు. దానికి మంత్రివర్యులు స్పందించి తొందరగా చర్యలు తీసుకోవాలి.

శ్రీ ఎం.లింగారెడ్డి (ప్రొద్దుటూరు)ః సర్, ఇప్పుడు కాలేజీ రెండవ సంవత్సరం కూడా జరుగుతుంది. మొత్తం 123 కోట్ల రూపాయలు ఆ ప్రాజెక్టు కోసం జీవోలో కేటాయించడం జరిగింది. ఈ రెండవ సంవత్సరంలో కాలేజీ కోసం 41 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. ఇప్పటికి కేవలం 1 కోటి 71 లక్షల రూపాయలు మాత్రమే ఖర్చు పెట్టడం జరిగింది. టీచింగ్ స్టాఫ్ 110మంది వుండవలసి వుంటే కేవలం 11 మంది మాత్రమే, అది కూడా పర్మినెంట్ కాదు, డిప్యుటేషన్ మీద వేరే కాలేజీ నుండి ట్రాన్స్‌ఫర్ చేశారు. ఇప్పటికీ రెండు సంవత్సరాలకు 59 మంది టీచింగ్ స్టాఫ్ వుండాలి. నాన్ టీచింగ్ స్టాఫ్‌లో 206 మంది వుండవలసి వుండగా 33 మందికి మాత్రమే పర్మిషన్ ఇచ్చి, 27 మందిని మాత్రమే వెయ్యడం జరిగింది. ఇంకొక మనవి సార్. రంగయ్య గారి సత్రం అని చెప్పి వేరే ట్రస్ట్ వాళ్లు 23,24 ఎకరాల భూమి ఇచ్చారు. జనరల్‌గా భూమిని ఎవరైతే షిఫ్ట్ చేస్తారో వాళ్ల పేరును కాలేజీకి పెట్టే సాంప్రదాయం వుంది. నాయకుల పేర్లు ఎప్పుడైనా పెట్టవలసిందే సార్ గౌరవంగా. అయితే అక్కడ ఏమయింది అంటే ప్రభుత్వం దృష్టికి వచ్చిందో, లేదో తెలియదు గానీ డా. వై.యస్. రాజశేఖర రెడ్డి గారు స్వర్గీయ మన ముఖ్యమంత్రి గారి పేరు ఆ కాలేజీకి పెట్టారు. నేను ప్రభుత్వానికి మనవి చేసేదేమంటే ప్రొద్దుటూరులో ఇంజనీరింగ్ కాలేజీ వుంది, దానికి కావలసిన ప్రభుత్వ స్థలం వుంది కాబట్టి డా. రాజశేఖర రెడ్డి గారి పేరు దానికి పెట్టి దీనికి ఎవరైతే 15,20 కోట్ల రూపాయల స్థలాన్ని గిఫ్ట్‌గా ఇచ్చారు కాబట్టి వారి పేరు పెట్టాలని చెప్పి, ఉన్నత ప్రమాణాలు కాపాడేదానికి టీచింగ్ స్టాఫ్‌ను ఇవ్వాలని, నిధులను తొందరగా విడుదల చేసి ఆ కాలేజీని ఎందుకంటే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి విద్యార్థులు ఇక్కడకు వచ్చి చదువుకుంటున్నారు. ఆ ప్రమాణాలను కాపాడాలని చెప్పి ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కొలుసు పార్థసారథి ః అధ్యక్షా, ఈ కాలేజీకి కావలసిన స్థలం ఎండోమెంట్ డిపార్టుమెంట్‌కు చెందింది. 83 ఎకరాల ఈ స్థలాన్ని 2009, జూలైలో ఇచ్చారు. ఇప్పటి వరకూ కేవలం కోటి రూపాయలు ఖర్చు పెట్టిన మాట వాస్తవమే. ఇటీవల ఈ కాలేజీ కోసం 8 కోట్ల రూపాయలు శాంక్షన్ చేయబడింది. కానీ ఈ కాలేజీని రన్నింగ్ చేయడానికి ఇబ్బంది లేకుండా గవర్నమెంటుకు సంబంధించిన డైరీ బిల్డింగ్స్‌ను దాదాపు 20

వేల స్క్వేర్ ఫీట్ వున్న బిల్డింగ్స్‌ను యుటిలైజ్ చేసుకోవడం జరుగుతుంది. తరువాత ఇప్పుడు ఫస్ట్ ఇయర్ ఒక్కటే కంప్లీట్ అయింది, రెండవ సంవత్సరం జరుగుతూ వుంది. గౌరవ సభ్యులు ఏదైతే 110 మంది స్టాఫ్ అని చెప్పారో ఇది 5 సంవత్సరముల కోర్సు కంప్లీట్ అయ్యేసరికి ఈ స్టాఫ్ అంతా కావాలి. ఇప్పుడు ప్రతి సంవత్సరమూ అవసరం వున్నంత మంది స్టాఫ్‌ను వేయడం జరుగుతుంది. ఎందుకంటే ఈ సంవత్సరం ఎక్కడైనా షార్టేజీ వుంటే పక్కనే వున్న యస్.వి. యూనివర్శిటీ నుండి కూడా డిప్యుటేషన్ మీద పంపిస్తున్నాము. నాన్ టీచింగ్ స్టాఫ్ కావాలంటే వారిని ఔట్ సోర్సింగ్ బేసిస్ మీద అపాయింట్ చేసుకోడానికి ఆల్‌రెడీ పర్మిషన్ ఇవ్వడం జరిగింది. తప్పకుండా అవసరాన్ని బట్టి నాన్ టీచింగ్ స్టాఫ్‌ని అపాయింట్ చేసుకుంటాము. ఇటీవలే 126 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్స్, ప్రొఫెసర్స్, అసోసియేట్ ప్రొఫెసర్స్‌ను అపాయింట్ చేసుకోడానికి నోటిఫికేషన్ కూడా ఇవ్వడం జరిగింది. ఇంటర్వ్యూల డేట్ కూడా అనౌన్స్ చేయడం జరిగింది. కాకపోతే కొన్ని ఎలిగేషన్స్ రావడం వల్ల దానిని టెంపరరీగా స్టాప్ చేసి దాని మీద ప్రభుత్వం ఎంక్వయిరీ చేస్తుంది. ఎంక్వయిరీ కూడా పూర్తికావస్తుంది. తప్పకుండా కావలసిన ప్రొఫెసర్స్‌ను, వాళ్లందరినీ కూడా ఇంటర్వ్యూలు కంప్లీట్ చేసి అపాయింట్ చేయడం జరుగుతుందని చెప్పి తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. అంతేకాకుండా ఈ కాలేజీ అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్స్, హాస్టల్స్ ఇవన్నీ కూడా పెట్టడం కోసం జెయన్‌టియుకి మేము కన్‌సల్‌టెన్సీ కూడా ఇవ్వడం జరిగింది. మార్చి 15కి టెండర్లు కూడా పిలవడం జరుగుతుంది. గౌరవ ముఖ్యమంత్రివర్యులు ఈ సంవత్సరం ఈ కాలేజీ కోసం 105 కోట్ల రూపాయలు బడ్జెట్‌లో పెట్టడం జరిగింది. కాబట్టి తప్పకుండా ఈ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అంతా కూడా ఏర్పాటు చేస్తామని మనవిచేస్తున్నాను. గౌరవసభ్యులు ఆందోళన చెందేటట్లుగా వెటర్నరీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా దీనిని క్యాన్సిల్ చేసే పరిస్థితి, ఇబ్బంది లేదు. తప్పకుండా వెటర్నరీ కౌన్సిల్ నిబంధనల ప్రకారమే మేము కాలేజీని రన్ చేస్తాము. ల్యాండ్ ఎవరైతే డొనేట్ చేశారో వారి పేరు పెట్టాలని గౌరవ సభ్యులు చెప్పారు. ఇప్పటివరకూ ఎటువంటి రిక్వెస్ట్ రాలేదు. ఇప్పుడు చెప్పారు కాబట్టి తప్పకుండా దానిని పరిశీలన చేస్తాము. రాజశేఖర రెడ్డి గారి పేరు పెట్టామంటే దేశంలోనే 5వ యూనివర్శిటీ వెటర్నరీ యూనివర్శిటీ. మరి పశువులు,డాక్టర్ల షార్టేజ్‌ని, తరువాత పశుసంవర్థక శాఖకు వున్న ఇంపార్టెన్స్‌తో గౌరవ మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు ఈ రాష్ట్రంలో కాలేజీలను ఇవ్వడమే కాకుండా యూనివర్శిటీని కూడా అందించారు. కాబట్టి వారి గౌరవార్థం, ఆ జిల్లావాసుల కోరిక మేరకు వారి పేరు పెట్టాము. గౌరవ సభ్యులు చెప్పింది కూడా మేము పరిగణిస్తున్నాము. ఒక గౌరవ సభ్యుడు కోరుట్ల గురించి కూడా అడిగారు. తప్పకుండా దానికి కావలసిన నిధులను ఏర్పాటు చేస్తాము. ఇప్పటికే ఫైల్ రన్ అవుతూ వుంది. కాకపోతే ఈ క్వొశ్చన్‌లో దానికి సంబంధించినది లేదు కాబట్టి సపరేట్‌గా వస్తే నేను దాని గురించి చెబుతాను.

శ్రీ జి. వీర శివారెడ్డి : అధ్యక్షా, ఇప్పుడు ఎండోమెంట్ వాళ్లు స్థలం తీసుకున్నారు. మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు ప్రతిష్టాత్మకంగా భావించి రాయలసీమ రైతుల కోసం ఈ కళాశాల ఏర్పాటు చేశారు. పాడి పరిశ్రమలో మన ఆంధ్ర ప్రదేశ్ 4వ స్థానంలో వుంది. దానిని ప్రథమ స్థానంలోకి తీసుకుపోవాలనే ప్రయత్నంతో ఇది చేశారు. 7 కోట్ల రూపాయలు ఇచ్చారు. 84 ఎకరాలు కాంపౌండ్ వాల్‌కు కూడా అది రాదు. ఇది స్పష్టంగా వెటర్నరీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వాళ్లది హిందూ పేపర్లో వచ్చిన కటింగ్ నా దగ్గర వుంది, మంత్రి గారికి పంపిస్తున్నాను. సక్రమమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చెయ్యకపోతే దానికి సంబంధించిన ప్రొఫెసర్స్ గానీ, అసిస్టెంట్ ప్రొఫెసర్స్ గానీ, బోధనేతర సిబ్బందిని ఏర్పాటు చెయ్యకపోతే మూడవ సంవత్సరం అక్కడ రన్ కావడం జరుగుతుంది. ప్రభుత్వానికి, మంత్రిగారికి, ముఖ్యమంత్రి గారికి మీద్వారా నేను రిక్వెస్ట్ చేసేదేమంటే ఈ బడ్జెట్‌లో 135 కోట్ల రూపాయలు పెట్టారు. దానిని వెంటనే రిలీజ్ చేసి ఈ మౌలిక సదుపాయాలు కల్పించాలని, అదే విధంగా కావలసిన ప్రొఫెసర్స్, అసిస్టెంట్ ప్రొఫెసర్స్, బోధనేతర సిబ్బంది అంతా కూడా

ఇప్పుడు ఔట్ సోర్సింగ్ క్రింద వున్నారు. కాంట్రాక్ట్ బేసిస్ మీద వున్నారు. ఒక్కరు కూడా పర్మినెంట్ ఉద్యోగస్తులు లేరు. వెంటనే రాజశేఖర రెడ్డి గారి పేరు అక్కడ పెట్టి, దీనికి కావలసిన సదుపాయాలను వెంటనే చేయవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కొలుసు పార్థసారధి : అధ్యక్షా, తప్పకుండా 8 కోట్ల రూపాయలతో అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్స్‌ను కూడా 15వ తారీఖున టెండరు పిలిచి పనులు మొదలుపెడతాము. ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఈకాలేజీ రన్ అవుతుంది. రాజశేఖర రెడ్డి గారి గౌరవానికి ఎటువంటి భంగం కలుగకుండా ఈ ప్రభుత్వం ఈ కాలేజీని చక్కగా రన్ చేస్తుంది అని చెప్పి, కడప జిల్లా రైతాంగానికే కాకుండా రాష్ట్ర యావత్తు రైతాంగానికి కూడా ఉపయోగకరంగా వుంటుందని చెప్పి మనవి చేస్తున్నాను. అదే విధంగా ప్రొఫెసర్స్‌కు సంబంధించి ఆల్‌రెడీ నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది, ప్రభుత్వం కూడా శాంక్షన్ చేసింది. 126 మంది ప్రొఫెసర్స్, అసిస్టెంట్ ప్రొఫెసర్లను అపాయింట్ చెయ్యడానికి ఇంటర్వ్యూలకు ఇమ్మీడియట్‌గా కాల్‌ఫర్ చేస్తాము.

## దీపం పథకం

ప్రశ్న నెం.72(1433)

సర్వశ్రీ/శ్రీమతి సత్యవతి రాథోడ్(డోర్నకల్), ఎ. ఉమా మాధవ రెడ్డి(భువనగిరి), కె. సీతా దయాకర్ రెడ్డి (దేవరకద్ర), పి. రాములు(అచ్చంపేట), హెచ్. హేమలత(సత్తివేడు), పోచారం శ్రీనివాస్ రెడ్డి(బన్సువాడ), ఎస్. వేణు గోపాలాచారి(మధోల్), జి. జైపాల్ యాదవ్ (కల్వకుర్తి)– గౌరవనీయులైన ఆహార, పౌర సరఫరాలు, లీగల్ మెట్రాలజి, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

(అ) రాష్ట్రంలో ఇప్పటి వరకు దీపం పథకం క్రింద మంజూరు చేసిన గ్యాస్ కనెక్షన్లు ఎన్నిః
(ఆ) సదరు పథకం క్రింద మహిళలకు సరఫరా చేస్తున్న సిలిండర్ ధర ఎంతః
(ఇ) సదరు పథకం క్రింద కొత్త కనెక్షన్లను మంజూరు చేసే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద వుందాః అయితే, ఆ వివరాలేమిటి?

**ఆహార, పౌర సరఫరాలు, లీగల్ మెట్రాలజీ, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి (శ్రీ జూపల్లి కృష్ణారావు ):**

(అ) 31.1.2010 తేది వరకు దీపం పథకం క్రింద 35,97,050 ఎల్‌పిజి కనెక్షన్లను విడుదల చేయడమయింది.
(ఆ) లబ్ధిదారుల తరఫున పిఎస్‌యు ఓఎంసికి గ్యాస్ కనెక్షన్, రెగ్యులేటర్ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.1400/-లు వాపసు ఇవ్వదగిన సెక్యూరిటీ డిపాజిట్‌ను చెల్లిస్తున్నది. అందువలన లబ్ధిదారు

కనెక్షన్ కోసం ఏమి చెల్లించనవసరం లేదు. ప్రస్తుతం రీఫిల్‌ను సుమారు రూ.305/-లకు సరఫరా

చేయడమవుతున్నది.

(ఇ) అవునండీ, 2001 గణాంకాల ననుసరించి జిల్లాల జనాభా ఆధారంగా దీపం పథకం క్రింద ఇటీవల ప్రభుత్వం 3 లక్షల ఎల్‌పిజి కనెక్షన్లను మంజూరు చేసి, జిల్లాలకు కేటాయించింది.

ఉ.11.00

శ్రీమతి సత్యవతి రాథోడ్ : అధ్యక్షా, ఇది చాలా ఇంపార్టెంట్ క్వశ్చన్. లక్షలాది మంది మహిళలకు సంబంధించిన ప్రశ్న. దయచేసి కొంచెం ఎక్కువ సమయాన్ని ఇవ్వాలి.

మిస్టర్ స్పీకర్: ఎక్కువ సమయం ఇవ్వలేనమ్మా! ఇప్పటికే సభ మొదలై రెండు గంటలయ్యింది.

శ్రీమతి సత్యవతి రాథోడ్ : కాని ఇది ఇంపార్టెంట్ క్వశ్చన్ సార్.

MR. SPEAKER: Sorry, I cannot help it.

శ్రీమతి సత్యవతి రాథోడ్: అధ్యక్షా, 1999-2000 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు దీపం పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. ఆ రోజు చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో రాష్ట్రంలో ఉన్న డ్వాక్రా గ్రూపుల ద్వారా, పొదుపు సంఘాల ద్వారా సంవత్సరానికి ఏడు లక్షల చొప్పున దాదాపు ముప్పై అయిదు లక్షల మందికి గ్యాస్ కనెక్షన్‌లను ఇవ్వాలని ప్రతిపాదించి ముప్పై రెండు లక్షల కనెక్షన్లను ఇవ్వడం జరిగింది. 2004 సాధారణ ఎన్నికల తరువాత, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఈ ఆరేళ్లలో దీపం పథకం పూర్తిగా నిర్లక్ష్యం చేయబడింది. నేడు రాష్ట్రంలో దాదాపు మూడు లక్షల యాభై మందికి గ్యాస్ కనెక్షన్లు శాంక్షన్ అయ్యాయని ప్రొసీడింగ్స్ ఇచ్చారు. వాళ్లు డీలర్స్ చుట్టూ తిరుగుతున్నారు. తమకు చమురు కంపెనీల నుండి అనుమతి రాలేదని డీలర్లు కనెక్షన్లు ఇవ్వలేకపోతున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఈ ఆరేళ్లలో రెండు లక్షల యాభై వేల మందికి మాత్రమే గ్యాస్ కనెక్షన్లను ఇచ్చారు.

మిస్టర్ స్పీకర్ : ఆ పార్టీ, ఈ పార్టీ అని మాట్లాడకండమ్మా. ఈ గవర్నమెంట్, ప్రీవియస్ గవర్నమెంట్ అని మాట్లాడండి.

శ్రీమతి సత్యవతి రాథోడ్ : అధ్యక్షా, గతంలో రీఫిల్లింగ్‌కి ముప్పై రోజుల కాలవ్యవధి ఉండేది. ఇప్పుడు దానిని నలభై అయిదు రోజులకు పెంచి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. అలాగే మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి సిలెండర్ పై వంద రూపాయల సబ్సిడీ ఇస్తామని చెప్పారు. ఇప్పుడు కేవలం ఇరవై అయిదు రూపాయలు మాత్రమే సబ్సిడీ రూపంలో ఇస్తున్నారు. గ్యాస్ ధర పెరిగినప్పుడు ఆ యాభై రూపాయల సబ్సిడీని ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇచ్చారు. కాని కేవలం ఇరవై అయిదు రూపాయలు మాత్రమే ఇస్తున్నారు. కాబట్టి యాభై రూపాయల సబ్సిడీ ఇచ్చే విధానం పై ప్రభుత్వం పరిశీలించాలని మీ ద్వారా మంత్రి

గారిని కోరుతున్నాను. అదే విధంగా సెప్టెంబర్ 2007 లో ఆనాటి ముఖ్యమంత్రి స్వర్గీయ డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు రెండు సంవత్సరాల కాలంలో ముప్పై లక్షల మందికి గ్యాస్ కనెక్షన్లు ఇస్తామని చెప్పారు. ఈ విషయమై న్యూస్‌పేపర్స్‌లో కూడా ప్రకటన వచ్చింది. ఇది విధాన ప్రకటన. కాని ఇప్పటివరకూ మూడు లక్షల కనెక్షన్లను కూడా ఇవ్వలేకపోయారు. ఇంకొక విషయం చెప్పాలి. ఈరోజు మూడు లక్షల మంది దరఖాస్తు చేసుకుంటే కేవలం అరవై రెండు వేల మందికి మాత్రమే గ్యాస్ కనెక్షన్స్ ఇచ్చారు. అలాగే దీపం పథకం అమలు చేసిన తరువాత అప్పటి వరకూ ఇచ్చే కిరోసిన్ కోటాను కూడా తగ్గించారు. ఈరోజు విద్యార్థులు చదువుకోలేక ఇబ్బంది పడుతున్నారు. సామాన్య కుటుంబాలు కిరోసిన్ లభించక చాలా ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి, రాష్ట్రప్రభుత్వం, చట్టపరంగా కట్టవలసిన బకాయిలు కట్టకపోవడంతో చమురు కంపెనీలు గ్యాస్ కనెక్షన్లు ఇవ్వడానికి ముందుకు రావడం లేదు. కాబట్టి ఈ బడ్జెట్‌లో, డిమాండ్ ప్రకారం కేటాయించాలని కోరుతున్నాను. ఈ సంవత్సరం నాలుగు లక్షల గ్యాస్ కనెక్షన్స్‌కి గాను లక్షా ఎనభై వేల కోట్ల రూపాయలు అవసరమైతే కేవలం డెబ్బై కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారు. ఈ నాలుగు లక్షల కనెక్షన్లు ఏ విధంగా ఇవ్వగలరో చెప్పాలని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. గవర్నర్ ప్రసంగంలో, ముఖ్యమంత్రి గారి బడ్జెట్ ప్రసంగంలో మహిళలకు సంబంధించి ఎక్కడా ప్రస్తావన లేకపోవడం చాలా విచారకరం. మహిళలకు సంబంధించి సరైన సమాధానం ఇవ్వాలని మీ ద్వారా మంత్రి గారిని సూటిగా అడుగుతున్నాను.

శ్రీమతి ఏ. ఉమా మాధవ రెడ్డి: అధ్యక్షా, ఈరోజు కేంద్ర ప్రభుత్వం మహిళలకు ముప్పై మూడు శాతం రిజర్వేషన్ కల్పిస్తున్న తరుణంలో ఇక్కడున్న కాంగ్రెస్ ప్రభుత్వం గవర్నర్ ప్రసంగంలో, ముఖ్యమంత్రి గారి బడ్జెట్ ప్రసంగంలో మహిళా సాధికారత గురించి, దీపం పథకం గురించి ప్రస్తావించకపోవడం దురదృష్టకరం.

మిస్టర్ స్పీకర్: ఇది క్వశ్చన్ అవర్ అమ్మా! మీరు బడ్జెట్ ప్రసంగం పై మాట్లాడేటప్పుడు మాట్లాడండి. ఇప్పుడు క్వశ్చన్స్ మాత్రమే అడగండి.

శ్రీమతి ఏ. ఉమా మాధవ రెడ్డి: అధ్యక్షా, సమాధానంలో మంత్రి గారు రాష్ట్రంలో ముప్పై అయిదు లక్షల గ్యాస్ కనెక్షన్స్‌ని మంజూరు చేశామని తెలియజేశారు. గత ప్రభుత్వ హయాంలో నాలుగున్నర సంవత్సరాల కాలంలో ఎన్ని గ్యాస్ కనెక్షన్లను అందించారని మంత్రి గారిని అడుగుతున్నాను. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్ని గ్యాస్ కనెక్షన్లను ఇచ్చారనే విషయాన్ని ఇయర్‌వైజ్‌గా బ్రేకప్ ఇవ్వాలని అడుగుతున్నాను. దీపం పథకం క్రింద ఇచ్చిన గ్యాస్ కనెక్షన్లకు రెండు నెలలకొకసారి గ్యాస్ రీఫిల్లింగ్ చేయడం వల్ల చాలా టైం పడుతుంది కాబట్టి ప్రత్యామ్నాయం ఉందా అని మంత్రి గారిని అడుగుతున్నాను. ఇంతకు ముందు మా సభ్యురాలు చెప్పినట్లుగా సబ్సిడీ నిమిత్తం 180 కోట్ల రూపాయలు అవసరం కాగా, ఇరవై కోట్ల రూపాయలు రిలీజ్ చేయడం వల్ల మహిళలకు ఏ విధంగా న్యాయం చేస్తారని ఈ ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : కంక్లూడ్ చెయ్యండి.

శ్రీమతి ఏ. ఉమా మాధవ రెడ్డి: సార్, ప్రశ్న మా పార్టీ నుండే అడ్మిట్ అయ్యింది. క్వశ్చన్ అడగనివ్వండి.

మిస్టర్ స్పీకర్: మూడు, నాలుగు క్వశ్చన్స్ అయితే బాగానే ఉంటుంది. కానీ, ఒకొక్కరు ఏడెనిమిది ప్రశ్నలు అడుగుతున్నారు.

శ్రీమతి ఏ. ఉమా మాధవ రెడ్డి: అధ్యక్షా, మంత్రి గారికి కొన్ని సూచనలు చెప్పాలి. క్రింది స్థాయిలో జరుగుతున్న ఇబ్బందులను వారికి తెలియజేయవలసిన అవసరం ఉంది. గతంలో దీపం పథకం కింద సామాన్య సంఘాలకు గ్యాస్ కనెక్షన్లను సీనియారిటీ ప్రకారం ఇచ్చేవారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినతరువాత ఊరికి రెండు, మూడు గ్యాస్ కనెక్షన్స్ గ్రామ పంచాయతీలకు ఇవ్వడం వల్ల మహిళల మధ్య జుట్టూ జుట్టూ పట్టుకునే పరిస్థితి వచ్చింది. గతంలో ఇచ్చిన విధంగా సీనియారిటీ పై సామాన్య సంఘాలకు ఇస్తారా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. 2004 ఎలక్షన్స్ కంటే ముందు డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు మేము మిగిలిన సంఘాలకు కూడా గ్యాస్ కనెక్షన్స్ అధికారంలో ఉన్న అయిదు సంవత్సరాలలో అందిస్తామని అన్నారు. ఆ విధంగా ఇప్పటికి ఎన్ని సంఘాలకు గ్యాస్ కనెక్షన్లను ఇచ్చారు, మిగతా సంఘాలకు ఎప్పుడు ఇస్తారని అడుగుతున్నాను. కృష్ణా, గోదావరి బేసిన్ కి సంబంధించి గ్యాస్ నిక్షేపాలు బయట పడ్డాయి కాబట్టి , మన రాష్ట్రానికి ఎక్కువ మొత్తంలో గ్యాస్‌ని తీసుకొచ్చి రాష్ట్రంలోని ప్రజలకు వంట గ్యాస్‌కి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటారా అని మంత్రి గారిని అడుగుతున్నాను. అదే విధంగా 70 కోట్ల రూపాయల సబ్సిడీ సరిపోదు కాబట్టి దానిని పెంచే అవకాశం ఉందా అని మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీమతి బి. శోభానాగిరెడ్డి(ఆళ్లగడ్డ): అధ్యక్షా, మండలానికి రెండు వందల గ్యాస్ కనెక్షన్స్‌ని గతంలో కేటాయించారు. వాటికి సంబంధించి ప్రొసీడింగ్స్ కూడా ఇచ్చారు. ఎప్పటి లోగా ఈ కనెక్షన్స్ ఇస్తారని మంత్రి గారిని అడుగుతున్నాను. మహిళలు మండలాలలో ఎం.డి.ఓ ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారు కాబట్టి ఎప్పటి లోగా మహిళలకు గ్యాస్ కనెక్షన్స్ అందజేస్తారో తెలియజేయాలి. మండలాలలో సీనియారిటీ ప్రకారం కాకుండా ఇష్టం వచ్చినట్లు గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేస్తున్నారు కాబట్టి సీనియారిటీ ప్రకారం గ్యాస్ కనెక్షన్లు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అదే విధంగా అవకతవకలు జరిగిన చోట ఎంక్వైరీ జరిపించాలని మంత్రి గారిని కోరుతున్నాను. సిలెండర్లన్నీ బ్లాక్ మార్కెట్‌కి చేరుకుంటున్నాయి. ఈరోజు అయిదారు వందల రూపాయలు పెడితే గాని సిలెండరు దొరకడం లేదు. ఏజెన్సీల మీద ఎప్పుడైనా ఎంక్వైరీ జరిపించారా, బ్లాక్ మార్కెట్‌లో సిలెండర్లు అమ్ముతున్నప్పుడు ఒక్క ఏజెన్సీనైనా పట్టుకున్నారా అని అడుగుతున్నాను. వెంటనే మీరు చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. ఏజెన్సీలు ఇష్టం వచ్చినట్లుగా ప్రవర్తిస్తున్నాయి. సిలెండర్లపై ఇష్టం వచ్చినట్లు డబ్బు పెంచుతున్నారు. వాటిని అదుపు చేసే పరిస్థితి లేదు కాబట్టి వెంటనే ఏజెన్సీల పై చర్యలు తీసుకుంటారా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ మల్లాది విష్ణు(విజయవాడ సెంట్రల్): అధ్యక్షా, మూడు లక్షల గ్యాస్ కనెక్షన్లు ఇచ్చామని మంత్రి గారు అంటున్నారు. కృష్ణా జిల్లా మొత్తానికి అదే విధంగా విజయవాడకి సంబంధించి ఎన్ని కనెక్షన్లను మంజూరు చేశారో చెప్పవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు: అధ్యక్షా, గ్యాస్ కనెక్షన్లకి సంబంధించి సభ్యులు ప్రశ్నలు అడిగారు. 1999 నుండి 2004 సంవత్సరం వరకూ 35 లక్షల గ్యాస్ కనెక్షన్లు ఇవ్వడం జరిగిందని సభ్యులు మాట్లాడారు. అది వాస్తవం కాదు. మొత్తం 26 లక్షల 79 వేల 155 కనెక్షన్లు ఇవ్వడం జరిగింది. సబ్సిడీకి సంబంధించి 1999

నుండి 2004 సంవత్సరం వరకూ 266 కోట్ల రూపాయలను ఇవ్వడం జరిగింది. 2004-09 సంవత్సరం వరకూ దీపం పథకం కింద 9,17,895 కనెక్షన్లు ఇవ్వడం జరిగింది. ఎల్.పి.జి కింద గత అయిదు సంవత్సరాల కాలంలో 28 లక్షల గ్యాస్ కనెక్షన్స్ ఇవ్వడం జరిగింది.

ఉ.11.10

శ్రీమతి సత్యవతి రాథోడ్‌గారు మాట్లాడుతూ సబ్సిడీకి సంబంధించి 180 కోట్ల రూపాయలు అవసరముంటే కేవలం 70 కోట్లు మాత్రమే ఇచ్చారని అన్నారు. మహిళలను ఆదుకోవడం కొరకు ఈ ప్రభుత్వం గత అయిదు సంవత్సరాల కాలంలో ఖర్చు చేసిన సబ్సిడీ వివరాలు తెలియజేస్తాను. గ్యాస్ కనెక్షన్లకు సంబంధించి 70 కోట్ల రూపాయలు సబ్సిడీ రూపంలో ఇచ్చారని వారు అన్నారు. మా ప్రభుత్వం కేవలం ఒకటిన్నర సంవత్సరాల కాలంలో నెలకు పదిహేను కోట్ల రూపాయల చొప్పున ఇప్పటికి 360 కోట్ల రూపాయలు సబ్సిడీకి ఖర్చు చేయడం జరిగింది. ఇదే కాకుండా గ్యాస్‌కు సంబంధించి ప్రభుత్వ లక్ష్యం చాలా స్పష్టంగా ఉంది. ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో అధికారులకు స్పష్టమైన ఆదేశాలు అవ్వడం జరిగింది. ఇదే కాకుండా దీపం కనెక్షన్లు, ఎల్పీజి కనెక్షన్లు మంజూరు చేయడమే కాకుండా రాష్ట్రంలోని అన్ని నగరాలకు, పట్టణాలకు పైప్‌లైన్ల ద్వారా గ్యాస్‌ను అనతి కాలంలో ఇచ్చే ప్రయత్నం చేస్తున్నాం. సభ్యులు మరొక ప్రశ్నగా గ్యాస్ రీఫిల్లింగ్‌కు నలభై రోజుల సమయం తీసుకుంటున్నారని చెప్పారు. గ్యాస్ రీఫిల్లింగ్ వివరాలు కూడా నా వద్ద ఉన్నాయి. నలభై రోజుల సమయం ఎక్కడా తీసుకోవడం లేదు. అయిదు రోజుల నుంచి పది రోజుల సమయం గ్యాస్ ఏజెన్సీలను బట్టి ఉంది. పది శాతం ఏజెన్సీలు అయిదు రోజులకు పైగా సమయం తీసుకుంటున్నాయి. జిల్లాలవారీగా ఏ ఏ ఏజెన్సీలవారు ఎంతెంత సమయం తీసుకుంటున్నారో ఆ వివరాలు కూడా నా వద్ద ఉన్నాయి. అయిదు నుంచి పది రోజులలోపు సరఫరా చేస్తున్న గ్యాస్ ఏజెన్సీలు మొత్తం 141 ఉండగా అందులో 59 ఐఓసిఎల్, 35 హెచ్‌పీసీఎల్, 47 బీపీసీఎల్ ఉన్నాయి. అదే విధంగా పది రోజుల పైగా సమయం తీసుకుంటున్న ఏజెన్సీలు 151 వరకు ఉన్నాయి. గ్యాస్ రీఫిల్లింగ్‌ను రెగ్యులేట్ చేయడంలో వస్తున్న ఇబ్బందులవల్ల మహిళల అవస్థలు పడుతున్నందున, ఆ అవస్థను మహిళలను రాకుండా చేయాలని, మహిళలు డీలర్ల చుట్టూ తిరగవలసిన అవసరం లేకుండా రాష్ట్రంలోని 260 ఈ-సేవా కేంద్రాల ద్వారా రీఫిల్లింగ్ కోరే అవకాశం కల్పించాం. ఆ విధంగా గ్యాస్ రీఫిల్లింగ్ అందించే ఏర్పాట్లు చేస్తున్నాం. గ్రామాలలోని రాజీవ్ ఇంటర్నెట్ కేంద్రాలద్వారా వచ్చే కొద్ది నెలల్లో అందరికీ ఎటువంటి ఇబ్బంది లేకుండా, ఆలస్యం కాకుండా గ్యాస్ రీఫిల్లింగ్ అందించే ఏర్పాట్లు చేస్తున్నామని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీమతి ఏ.ఉమా మాధవరెడ్డిగారు మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో గ్యాస్‌పై సబ్సిడీ చాలా ఎక్కువగా ఇచ్చారన్నారు. ఈ ప్రభుత్వం మహిళలకు గ్యాస్ కనెక్షన్లకు 180 కోట్ల రూపాయల అవసరముంటే కేవలం 70 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు పెట్టారని చెప్పారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 400 కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేస్తే, గత ప్రభుత్వం 1995 నుంచి 2004వరకు కేవలం 266 కోట్ల రూపాయలు మాత్రమే సబ్సిడీగా గ్యాస్ కనెక్షన్లకు గానీ, రీఫిల్లింగ్‌కు గానీ ఇచ్చింది. మా ప్రభుత్వం గత అయిదు సంవత్సరాల కాలంలో 430 కోట్ల రూపాయల సబ్సిడీ ఇవ్వడం జరిగింది. ఇది వాస్తవం. దీపం కనెక్షన్లు ఉన్నవారికి కిరోసిన్ కోటా నిలిపివేశామని సభ్యులు అంటున్నారు. అది కూడా వాస్తవం కాదు. ఎక్కడ కూడా దీపం కనెక్షన్లు ఉన్నవారికి కిరోసిన్ కోటా నిలిపివేయలేదు. దీపం కనెక్షన్లు ఉన్నవారికి కూడా కిరోసిన్ ఇస్తున్నాం. గతంలో రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం నుంచి వస్తున్న కోటాను రెగ్యులేట్ చేయడం కోసం స్ట్రీమ్‌లైన్ చేసి అందరికీ

కిరోసిన్ అందించాలనే ఉద్దేశంతో మున్సిపల్ కార్పోరేషన్‌లలో గతంలో పది లీటర్లు ఇస్తుంటే దానిని ఎనిమిది లీటర్లకు తగ్గించడం జరిగింది. అలాగే రాష్ట్రంలో ఉన్న మొత్తం 1,97,000 రేషన్ కార్డులు ఉంటే వారందరికీ కూడా దీపం కనెక్షన్లు ఉన్నా, లేకున్నా అందరికీ కిరోసిన్ ఇచ్చే ఏర్పాట్లు చేస్తున్నాం. ఎక్కడా కూడా కిరోసిన్ తగ్గించలేదని మరొకసారి మనవి చేస్తున్నాను.

MR.SPEAKER : Please conclude.

శ్రీ జూపల్లి కృష్ణారావు : అధ్యక్షా, ఐకెపి ద్వారా ఇచ్చే గ్యాస్ కనెక్షన్స్ గురించి కూడా మీద్వారా గౌరవసభ్యులకు మనవి చేయదలచాను. గ్రామాలలో ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాలు, ఎస్సీ, ఎస్టీలవారు సంఘాలలో సభ్యులుగా చేరనివారు కొందరు ఉన్నారు. ఆర్థిక వెసులుబాటు లేనివారు, సంఘాలలో ఉన్నవారు, సంఘాలలో లేనివారు కూడా ఉన్నారు. వీరికి కూడా కష్టమవుతుంది. ఐకెపిలోని సభ్యులందరూ కూడా గ్రామ పంచాయతీల తీర్మానం ద్వారా, లేక గ్రామసభ ద్వారా తీర్మానం చేసి సంబంధిత అధికారులకు పంపించినా కూడా గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేసే కార్యక్రమం చేస్తున్నాం. ఈ కార్యక్రమాలన్నీ పూర్తి ప్రజాస్వామ్య పద్ధతిలో, పారదర్శకంగా చేస్తున్నాం. బ్రేకప్ డేటా కావాలంటే గౌరవసభ్యులకు అందించే ఏర్పాట్లు చేస్తాను.

MR.SPEAKER : Please conclude.

శ్రీ జూపల్లి కృష్ణారావు : అధ్యక్షా, వారికి ఆ వివరాలు కూడా పంపించే ఏర్పాట్లు చేస్తాను.

శ్రీమతి కె.సీతా దయాకర్‌రెడ్డి (దేవరకాద్రా): అధ్యక్షా, మంత్రిగారు ఇపుడే లక్ష్యాలను, ఖర్చు పెట్టిన వివరాలను చెప్పారు. వారు మాట్లాడుతూ 430 కోట్ల రూపాయలు సబ్సిడీగా ఇచ్చామని చెప్పారు. మహిళలకు అంత మొత్తం ఖర్చు పెట్టడం చాలా సంతోషకరమే గానీ గ్రామ స్థాయివరకు ఆ సబ్సిడీ పోతుందో, లేదో మంత్రిగారు చూసుకోవాల్సిన అవసరముంది. స్వయం సహాయక సంఘాలకు సీనియారిటీ ప్రకారం గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేస్తున్నామని మంత్రిగారు ఇపుడే చెప్పారు. అంతకు ముందు మా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు గ్రామసభల్లో చర్చించి కనెక్షన్లు మంజూరు చేయడం జరిగింది. కానీ ప్రస్తుతం కనెక్షన్లు ఉన్నవారికే మరలా కనెక్షన్లు ఇస్తున్నారు. ఆ కనెక్షన్లు పొందినవారు తరువాత అమ్ముకుంటున్నారు. కానీ, కొత్తవారికి కనెక్షన్లు మంజూరు చేయడం లేదు. కార్డుదారులకు కిరోసిన్ కోత విధిస్తూ ప్రభుత్వం విడుదల చేసిన జీవో కూడా మా వద్ద ఉంది. కావాలంటే ఆ కాపీని మంత్రిగారికి మీద్వారా పంపిస్తాను. కిరోసిన్ ఇస్తున్నవారికి కోత విధించాలని ఆ జీవోలో స్పష్టంగా ఉంది. ఈ కాపీని మంత్రిగారు ఒకసారి క్షుణ్ణంగా పరిశీలించి కిరోసిన్ కట్ చేయకుండా చూడాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు : అధ్యక్షా, ఐకెపికు సంబంధించి గౌరవసభ్యులు సీనియారిటీ సంఘాలు అంటున్నారు. సీనియారిటీ సంఘాలలో ఉన్నవారిలో ఎస్సీ, ఎస్టీలు కొందరున్నారు. సంఘాలలో సభ్యులుగా లేని ఎస్సీ, ఎస్టీలు చాలా మంది ఉన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఉద్దేశమేమంటే ఎస్సీ, ఎస్టీ, బడుగు, బలహీన వర్గాలవారందరికీ కూడా గ్రామ పంచాయతీ తీర్మానం ద్వారా..........

(అంతరాయం)

లేదా గ్రామ సభ ద్వారా గ్యాస్ కనెక్షన్లు ఇచ్చేటువంటి ఏర్పాట్లు చేస్తున్నాం.

(అంతరాయం)

జీవో ఇచ్చి వారం, పది రోజులు మాత్రమే అయింది.

(అంతరాయం)

మీరు వినాలి. సభ్యులు సీతా దయాకరరెడ్డిగారు మాట్లాడుతూ కిరోసిన్ తగ్గించినట్లుగా జీవో ఉందంటున్నారు. మీకు ప్రభుత్వం జారీచేసిన అన్ని జీవోల కాపీలు ఇస్తాం. You are totally mistaken. రెడ్యూస్ చేయడం కాదు, పూర్తిగా స్ట్రీమ్‌లైన్ చేస్తున్నాం.

(అంతరాయం)

MR.SPEAKER: Please take your seats.

(అంతరాయం)

Let him conclude. Please take your seats.

శ్రీ జూపల్లి కృష్ణారావు : అధ్యక్షా, దీపం కనెక్షన్లు ఉన్నవారందరికీ కూడా కిరోసిన్ ఇస్తామని స్పష్టంగా చెప్పడం జరిగింది. కేవలం పింక్ కార్డులున్నవారికి తప్ప రేషన్ కార్డులున్న రెండు లక్షల మూడు వేల కుటుంబాలకు కిరోసిన్ ఇచ్చే ఏర్పాట్లు చేస్తున్నాం.

(అంతరాయం)

మీరు చెబుతున్న జీవోలను స్ట్రీమ్‌లైన్ చేయడం కోసం జారీ చేయడం జరిగింది. ఏదో మాట్లాడాలని మాట్లాడడం కాదు.

(అంతరాయం)

MR.SPEAKER : They will send that G.O. Please examine it. The Member is going to send a G.O. you examine it.

శ్రీ జూపల్లి కృష్ణారావు : అధ్యక్షా, ఒక్క నిమిషం. గౌరవసభ్యులకు కార్డుల సంఖ్య కూడా చెబుతాను. మున్సిపల్ కార్పోరేషన్, మున్సిపాలిటీ ఏరియాలలో 21,78,522 కార్డులకు సంబంధించి 1,74,28,224 లీటర్ల కిరోసిన్ ఇస్తున్నాం. అట్లాగే మండల కేంద్రాలలో...............

(అంతరాయం)

ఇస్తున్నాం అమ్మా. మీరు గ్రామాలకు వెళ్లి తెలుసుకోండి. మొత్తం 1,94,78,799 కార్డులకు సంబంధించి 5.55 కోట్ల లీటర్ల కిరోసిన్ ఇస్తున్నాం. మీరు లెక్క వేసుకోండి. సభ్యుల సమాచారం కొరకు మొత్తం వివరాలు చెబుతున్నాను. దయచేసి ఒక్క సెకను వినండి.

(అంతరాయం)

సభ్యుల సమాచారం కొరకు గతంలో మనకు వస్తున్న యాభై వేల కిలో లీటర్లు సరిపోని కారణంగా, కొందరికి అంది, కొందరికి అందకుండా ఇబ్బందులున్న మాట వాస్తవం. కానీ అటువంటి పరిస్థితిని దూరం చేయడంకోసం పూర్తిగా స్ట్రీమ్‌లైన్ చేసి మున్సిపల్ కార్పోరేషన్లలో అంతకు ముందు ఇస్తున్న పది లీటర్ల కిరోసిన్‌ను ఎనిమిది లీటర్లకు తగ్గించాం. గ్రామాలలోని ప్రతి రేషన్ కార్డుకు రెండు లీటర్లు తప్పకుండా ఇచ్చేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు వెలువరించింది. ఆ విధంగా కిరోసిన్ గ్రామాలలో ఇస్తున్నాం. You go and verify.

ఉ.11.20

(తెలుగుదేశం, ప్రజారాజ్యం పార్టీలకు చెందిన మహిళా శాసన సభ్యులు తమ స్థానాల ముందు లేచి నిలబడి సభకు అంతరాయం కల్గించసాగారు)

MR.SPEAKER : We have lost lot of time. Please take your seats. Question No.1379, Minister for Revenue.

**గ్రామసేవకుల నియామకం**

**ప్రశ్న నెం.73(1379)**

**సర్వశ్రీ డి.ఎల్.రవీంద్రా రెడ్డి(మైదుకూరు), ఇ.ప్రతాప్‌రెడ్డి (శ్రీశైలం)**– గౌరవనీయులైన రెవెన్యూ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) గ్రామ సేవకుల రిక్రూట్‌మెంటు పై నిషేధాన్ని ఎత్తివేసేందుకు ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రతిపాదన వుందా ;

ఆ) లేనట్లయితే, అందుకు గల కారణాలు ఏమిటి ?

**రెవెన్యూ శాఖ మంత్రి (శ్రీ ధర్మాన ప్రసాదరావు) :**

అ) కొన్ని గ్రామ సేవకుల ఖాళీలను భర్తీ చేయడం కోసం ప్రభుత్వ అనుమతిని కోరడమయింది.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ప్రశ్న నెం72(1433)(కొనసాగింపు)

(అంతరాయం )

MR.SPEAKER :Please take your seats. I have given enough time for this question. In spite of that, you want to debate this, డిమాండ్స్‌లోనో, బడ్జెట్‌పై చర్చలోనో మాట్లాడండి. Please take your seats. ప్రతాపరెడ్డి గారూ......

(అంతరాయం కొనసాగింపు)

Please take your seats. Some other opportunity, I will give you to debate on this subject. Please come in some other form. Please sit down.

శ్రీ ఏరాసు ప్రతాపరెడ్డి : సార్, ఇది చాలా ఇంపార్టెంట్ క్వశ్చన్. ఇది కొన్ని వేల మంది జీవితాలకు సంబంధించినది. దయచేసి సభను ఆర్డర్‌లో పెట్టండి సార్.

MR.SPEAKER : That is the reason I request that debates on the question should take place. అందుకనే కదా నేను చెప్పేది. క్వశ్చన్ అవర్ జరగాలని. Important questions we are losing out. Public issues we are losing out. Please take your seats.

(తెలుగుదేశం పార్టీకి చెందిన మహిళా శాసనసభ్యులు తమ స్థానాల నుంచి ముందుకు వచ్చి నిలబడ్డారు)

Please go and take your seats.

శ్రీ ఏరాసు ప్రతాపరెడ్డి : సార్ సభను ఆర్డర్‌లో పెట్టండి.

MR.SPEAKER : Please take your seats. Some other occasion డిమాండ్స్‌లోనే, లేక వేరే రూపంలోనో రండి. I will allow it. Please take your seats. We had enough debate on this.

(అంతరాయం కొనసాగింపు)

ప్రశ్న నెం.73(1379)(కొనసాగింపు)

శ్రీ ఏరాసు ప్రతాపరెడ్డి : ఇది చాలా ఇంపార్టెంట్ ప్రశ్న. కొంచెం సహకరించండమ్మా. పొద్దునంతా సమయం వృధా చేశారు. మరలా ఇప్పుడు కూడా సభా సమయాన్ని వృధా చేస్తే ఎట్లా? మాకు ఇచ్చిన సమయాన్ని కూడా మీరే తీసుకుంటారా? అధ్యక్షా, మీ ద్వారా మంత్రి గారిని అడిగాను. గ్రామ సేవకుల యొక్క రిక్రూట్‌మెంట్‌పై నిషేధాన్ని ఎత్తివేసేందుకు ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రతిపాదన వుందా అని అడిగాను. మా రెవెన్యూ మినిస్టర్ గారు చాలా తెలివైన వారు, ఎవర్నీ నొప్పించరు. వారిచ్చిన సమాధానం కొన్ని గ్రామసేవకుల ఖాళీలను భర్తీ చేయడం కోసం ప్రభుత్వం అనుమతి కోరుతుంది అని చెప్పారు. నేను నేరుగా......

ప్రశ్న నెం72(1433)(కొనసాగింపు)

శ్రీమతి ఎ.అన్నపూర్ణ (ఆర్మూర్): మంత్రి గార్ని మీటింగన్నా పెట్టమనండి.

MR.SPEAKER : I will direct. Please take your seat. Have a meeting with the Lady Members. Please take your seats. He will have a meeting of all the Members. Have a Party wise Lady Members meeting. I will ask him to call a meeting. Please take your seats. మంత్రి గారూ, పార్టీ వైజ్ దీని గురించి మీరొక సమావేశం పెట్టండి.

(అంతరాయం)

Please take your seats. We have lost lot of valuable time. ఉదయం రెండు గంటలు సమయం వృధా చేసుకున్నాము. అందువల్లనే ఇంపార్టెంట్ క్వశ్చన్స్ చర్చకు రావు. ఇంకా ఇంపార్టెంట్ క్వశ్చన్లు ఉన్నాయి. Please take your seats. I have already directed the Minister to have a meeting with all the parties, you send your representatives regarding this. Please let the business go on. Please cooperate.

(Interruptions)

I have given a direction. You cannot dictate the terms. I have given a direction, a meeting will be conducted. Please take your seats. It will be held as soon as possible. It is not proper. Let us go on to the business. ఇంపార్టెంట్ క్వశ్చన్లు ఉన్నాయి. బడ్జెట్ డిబేట్ జరగాలి.

(అంతరాయం)

I have given a direction to the Minister. Please take your seats.

ప్రశ్న నెం. 73(1379)(కొనసాగింపు)

శ్రీ ఏరాసు ప్రతాపరెడ్డి : సార్, గ్రామ సేవకులకు సంబంధించి ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న. మేమడిగిన ప్రశ్నకు మంత్రి గారు సమాధానం చెబుతూ కొన్ని గ్రామ సేవకుల ఖాళీల భర్తీ చేయడం కోసం ప్రభుత్వం అనుమతిని కోరడమయింది అని చెప్పారు. మేము అడుగుతున్నాం, మీరు ఈరోజు గ్రామ సేవకుల రిక్రూట్‌మెంట్‌పై నిషేధాన్ని ఎత్తివేస్తారా? ప్రభుత్వం వద్ద ఏదన్నా ప్రతిపాదన ఉందా అని అడిగితే ఉందని చెప్పడం లేదు, లేదని చెప్పడం లేదు. పరిశీలిస్తున్నామని అంటే కొన్ని గ్రామాల్లో, అంటే మిగతా ఖాళీ అయిన ప్లేసుల్లో మీరు ఏమి చేయదలచుకున్నారు? గత ప్రభుత్వం హయాంలో 1994 లో రిక్రూట్‌మెంట్ మీద బ్యాన్ పెట్టారు. అప్పటి నుంచి ఇప్పటి దాకా రిక్రూట్‌మెంట్ జరగలేదు. చనిపోయిన వాళ్ల ప్లేసుల్లో కూడా భర్తీ చేయలేదు. రిక్రూట్‌మెంట్ జరగలేదు. తరువాత గత ప్రభుత్వ కాలంలో VRO పోస్టుకి అర్హత కలిగిన వాళ్లను 20 శాతం మందిని తీసుకోవడానికి అవకాశం ఉండగా, అర్హత కలిగిన వారందరినీ గత ప్రభుత్వ కాలంలో VROలుగా చేయడం జరిగింది. గ్రామ సేవకుల పోస్టు గ్రామంలో చాలా ఇంపార్టెంట్ పోస్టు.

MR.SPEAKER : Question please.

శ్రీ ఏరాసు ప్రతాపరెడ్డి : గ్రామాల్లో గ్రామస్థుల జనాభాను బట్టి ముగ్గురు, నలుగురు కొన్ని చోట్ల ఎనిమిది మంది దాకా ఉంటారు. వీళ్లు చేసే పని every thing will be done by them. గ్రామంలో వరదలు వచ్చినా...

MR.SPEAKER : What is the question you want to ask?

శ్రీ ఏరాసు ప్రతాపరెడ్డి : సార్, వాళ్లందరూ ఊకదంపుడు ఉపన్యాసం ఎంత మాట్లాడినా మీరు ఎలో చేస్తారు. మా దగ్గరకి వచ్చే సరికి మీరు అవకాశం ఇవ్వకపోతే ఎలా సార్?

మిస్టర్ స్పీకర్ : క్వశ్చన్ డైరెక్ట్‌గా అడగండి. సమాధానం డైరెక్ట్‌గా పొందండి.

శ్రీ ఏరాసు ప్రతాపరెడ్డి : సార్, నేను డైరెక్ట్‌గా అడుగుతున్నాను. గ్రామ సేవకుల పోస్టుల భర్తీపై బ్యాన్ పెట్టారు. VRO పోస్టులు అప్పటి నుంచి ఇప్పటి దాకా ఫిలప్ కాలేదు. గ్రామ సేవకుల్లో అర్హత కలిగిన వాళ్లను కూడా VROలుగా తీసుకున్నారు. అంటే అర్హత కలిగిన 20 శాతం మందిని గత ప్రభుత్వ కాలంలో తీసుకున్నారు. ఈరోజు వేల ఖాళీలున్నాయి. ఉదాహరణకు మా కర్నూలు జిల్లాలోనే 480 మంది ప్రమోషన్ వచ్చి వెళ్లారు. 70 మందిని వివిధ కారణాల వల్ల ఉద్యోగం నుంచి తొలగించడం జరిగింది. సుమారుగా కర్నూలు

జిల్లాలోనే 580 మంది దాకా గ్రామ సేవకులు ఖాళీగా ఉన్నారు. రాష్ట్రం మొత్తం మీద సుమారు 10, 12 వేల మంది ఉన్నారు.

మిస్టర్ స్పీకర్ : కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ ఏరాసు ప్రతాపరెడ్డి : సార్, వాళ్లకు ఇచ్చే జీతం కేవలం రూ.2800/-. గ్రామ సేవకుల చేత అన్నీ పనులు చేయించుకుంటాము. గ్రామ సేవకుల ద్వారా రెవెన్యూ కలెక్షన్ కావాలంటున్నారు. వాళ్లు లేకపోతే రెవెన్యూ కలెక్షన్ ఎట్లా అవుతుంది సార్? కొన్ని గ్రామాల్లో కాకుండా నిషేధాన్ని ఎత్తివేసి వెంటనే అన్ని గ్రామాల్లో మీరు ఈ గ్రామ సేవకులను నియమిస్తారా, లేదా చెప్పమనండి.

డా.డి.ఎల్.రవీంద్రారెడ్డి : సార్, రాష్ట్రంలో గ్రామ సేవకుల ఖాళీలు ఎన్ని ఉన్నాయి? ప్రభుత్వం బ్యాన్ పెట్టిన మాట వాస్తవమేనా? ఆ బ్యాన్ లిఫ్ట్ చేసి గ్రామ సేవకులను కొత్తగా రిక్రూట్ చేస్తారా? అది ఒకటి. రెండవ విషయం గ్రామ సేవకుల్లో చాలా మంది దళితులు, బలహీన వర్గాలకు చెందిన వారు. గ్రామ సేవకులనే వాళ్లు, గతంలో బ్రిటీష్ ప్రభుత్వం ఏర్పరచిన వ్యవస్థలో ఒక ఇంపార్టెంట్ అయిన వ్యక్తి. ఒక శవం దగ్గర కాపలా కాయాలన్నా గ్రామ సేవకుడే కాపలా కాయాలి. ఆ గ్రామ మునసబుకు, కరణానికి ఇంట్లో పనులన్నీ చేయాలి. కాబట్టి ఈ గ్రామ సేవకుల జీతాల సంగతి ఎట్లా వున్నా, రిక్రూట్‌మెంట్ పూర్తిగా ఆపివేశారు.

ఉ. 11.30

శ్రీ డి.ఎల్. రవీంద్రారెడ్డి : ఇంకొకటి సార్. గతంలో గ్రామసేవకులకు సంబంధించి వాళ్ల కుటుంబంలోని వాళ్లకు ఉద్యోగాలు ఇచ్చేవాళ్లు. ఇప్పుడది వుందా, లేదా? చాలా దీనమైన పరిస్థితిలో వాళ్లున్నారు. వాళ్లకిచ్చే జీతం తక్కువ. కాబట్టి, My request to the Hon'ble Minister is to relax the ban and appoint those Village Servants whose parents died during the service.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : అధ్యక్షా, రాష్ట్ర మొత్తంలో సుమారుగా వీళ్లు 50 వేల మంది వుంటారు. వీళ్లకు రూ. 2400 జీతం మాత్రమే ఇస్తున్నారు. ఇవాళ మినిమం వేజెస్ కాంట్రాక్టు కార్మికులకు, ఔట్ సోర్సింగ్‌లో పనిచేసే వాళ్లకు రూ. 4900, రూ.5000 వరకు ఇస్తున్నారు. గ్రామానికి ఎనలేని సేవ చేస్తున్నారు. రోజుకు 12 గంటలు, ఒక్కోసారి 24 గంటలు కూడా పనిచేయవలసిన పరిస్థితి వస్తున్నది సార్. రెవిన్యూ మినిస్టర్ గారి సమక్షంలో జరిగినటువంటి ఒప్పందాలు కూడా పీఆర్సీ గానివ్వండి, డీఏ గానివ్వండి ఇంతవరకు అమలుచేయలేదు. నెక్స్ట్ ఇయర్ అమలు చేస్తామన్నారు. ఇంకా మిగతా డిమాండ్స్ కూడా వున్నాయి. అవన్నీ కూడా ఇప్పటివరకు పరిష్కారం చేయకపోవడం వల్ల వాళ్లు ఆందోళనగా వున్నారు. సీసీఎల్ఏ గారి సమక్షంలో అక్కడ కూడా కొన్ని ఆర్థికేతర సమస్యలకు సంబంధించి కూడా ఒక జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి అవన్నీ కూడా పరిష్కారం చేస్తామని అన్నారు. గౌరవ రెవిన్యూ మినిస్టర్ గారి సమక్షంలోనే ఇవన్నీ కూడా జరిగాయి. అవన్నీ కూడా ఎప్పటివరకు అమలు చేయిస్తారు? వాళ్లు చాలా ఇబ్బందుల్లో వున్నారు. కష్టాల్లో వున్నారు. గ్రామానికి, ప్రజలకు సేవ చేసే వాళ్లు కాబట్టి, దయచేసి వెంటనే తగు చర్యలు తీసుకుని అవన్నీ కూడా అమలుచేయించాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. వెంకట వీరయ్య : అధ్యక్షా, గతంలో నలభై ఆరు రోజులు సమ్మె జరిగింది. 70 శాతం మంది ఎస్సీలు, మైనార్టీలు వున్నారు. ఒకటి మనం నిన్న కూడా ఒక ప్రశ్నలో ఏదైతే కాంట్రాక్టు కార్మికులకు మినిమం వేజ్ రూ. 5,000 ఇస్తున్నాం, వీళ్లకి రూ. 2400 లు ఇస్తున్నాం...

మిస్టర్ స్పీకర్ : రిక్రూట్‌మెంట్‌కి సంబంధించి అడగండి..

శ్రీ ఎస్. వెంకట వీరయ్య (సత్తుపల్లి): సార్.. చిన్న బీదవాళ్ల సమస్య. అయినా కూడా మేము మంత్రి గారిని అడిగేది. ఒకటి.. వీళ్లను నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలనే డిమాండు చాలా కాలంగా వుంది. అది చేస్తారా, లేదా? రెండవది పీఆర్సీ అమలుచేయాలని చాలాకాలంగా అడుగుతున్నారు. మంత్రి గారి సమక్షంలో కూడా ఒప్పందమైంది. అది అమలుచేస్తారా, లేదా? అదేవిధంగా చనిపోయిన కుటుంబాల్లోని వాళ్లకు ఉపాధి ఇచ్చేందుకోసం వాటాబంది అనే ఒక పథకం వుంది. దాన్ని వీళ్లకి ఇచ్చే విధంగా చేసి, వాళ్లను ఎప్పటిలోగా గ్రామసేవకులుగా గుర్తిస్తారు. అదేవిధంగా వీళ్లలో అర్హతగలిగిన వాళ్లని వాచ్‌మెన్‌గా, అటెండర్‌గా, ప్రమోషన్స్ ఇచ్చే డిమాండు కూడా చాలాకాలంగా వుంది. ఎప్పటిలోగా మంత్రి గారిస్తారో చెప్పవలసిందిగా కోరుతున్నాను. మరి మన ఉపాధిహామీ పథకంలోనే రూ. 100 మినిమం వేజ్ ఇవ్వాలని చట్టంలోనే వుంది. వీళ్లకి రూ. 2400 లు ఇస్తున్నాం. పని గంటల్లో వీళ్లకి తేడా లేదు. మరి ఇన్ని గంటలు చేయాలనే నిబంధన లేదు. వాళ్లకిష్టం వచ్చినట్టుగా చేపించుకుంటున్నారు. మరి ఇంత నిర్బంద వెట్టిచాకిరి విధానం జరుగుతున్నా ఈ గ్రామసేవకులకు మినిమం వేజ్ వచ్చే విధంగా ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంటుందో చెప్పాల్సిందిగా మీ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, ఇది యాక్ట్ 2/1994 ప్రకారం ఏ వేకెన్సీ ఫిలప్ చేసుకోవాలన్నా ప్రయర్ పర్మిషన్ గవర్నమెంట్ దగ్గర తీసుకోవాల్సి వుంది. అట్లాంటి పర్మిషన్ కోసం వచ్చిన దాన్ని బ్యాన్ అని సభ్యులు సంభోదిస్తున్నారు. బ్యాన్ అనేది లేదు గాని, ఆ పర్మిషన్స్ ప్రభుత్వం టైం టు టైం వేకెన్సీలు ఫిలప్ చేయడానికి ఇవ్వాల్సి వుంటుంది. అందుకోసం బ్యాన్ అంటూ ఏమీ లేదని సభ్యులకు మనవిచేస్తున్నాను. రెండవది, అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైనటువంటి ప్రశ్నే నేను కాదనను. దీని వెనుక చాలా చర్యలున్నాయి. ఒకసారి సభ్యులు వింటే మిగతా సభ్యులకు కూడా దీనిమీద క్లారిటీ వుంటే మంచిది. ఇది డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి గారు వున్నప్పుడు, ఒక మేజర్ డెసిషన్ ఒకటి విలేజ్ రెవిన్యూ అడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించి తీసుకోవడం జరిగింది. 1983 తరువాత గ్రాస్ రూట్ లెవల్‌లో రెవిన్యూ విలేజ్ మున్సబ్, కరణం, పట్వారీ, పటేల్ ఇవన్నీ రద్దు చేసిన తరువాత మళ్లీ రెస్టోర్ చేసిన కార్యక్రమం పెద్దగా జరగలేదు. జరగకపోతే, 2007 లో ప్రభుత్వం ఒక డెసిషన్ తీసుకుంది. ఇది క్లస్టర్స్ క్రింద ఏర్పాటుచేసి పంచాయతీరాజ్‌కి, రెవిన్యూ రెండింటికీ రిప్రజెంట్ చేసే విధంగా ఇద్దరు అధికారులను గ్రాస్ రూట్ లెవల్‌లో పెట్టాలనే ఒక సిస్టం ప్రభుత్వం తీసుకొచ్చింది. ఆ విధంగా 17 వేల చిల్లర క్లస్టర్స్‌ను రాష్ట్రమంతా ఏర్పాటు చేయడం జరిగింది. దీంట్లో ఇవి చేసినప్పుడు ఏమాలోచించామంటే, వున్నటువంటి విలేజ్ సర్వెంట్స్ పోస్టులకు సంబంధించి ఆ వేకెన్సీలు ఫిలప్ చేసేటప్పుడు క్వాలిఫైడ్ విలేజ్ సర్వెంట్స్ అందరినీ కూడా పెద్ద ఎత్తున విలేజ్ రెవిన్యూ ఆఫీసర్స్‌గా తీసుకున్నాం. ఇంతవరకు కేవలం నామినల్ శాలరీకి పనిచేసిన పార్ట్ టైం వర్కర్‌ని మనం ప్రభుత్వ ఉద్యోగిగా ఫుల్ టైం క్రింద రెవిన్యూ ఆఫీసర్‌గా తీసుకోవడం జరిగింది. ఇది ఈ రాష్ట్రంలో పెద్ద మార్పు. మేజర్ డెసిషన్ అని నా అభిప్రాయం.

పూర్వం గ్రామాల్లో వెట్టీలు, ఈ సర్వెంటు, నేరుకట్ట అనేటువంటి రకరకాల పేర్లతో వేరు వేరు రీజియన్స్‌లో పిలుస్తారు. వీరు కేవలం వీకర్ సెక్షన్స్‌కు సంబంధించినటువంటి వాళ్లే ఇలాంటి ఉద్యోగాలు చేసే వాళ్లు. విలేజ్‌కి సంబంధించిన రెవిన్యూ అడ్మినిస్ట్రేషన్ అంటే ఇది పెత్తందారీ వ్యవహారమనే ఒకరకమైనటువంటి భావన వుండేది. 60 సంవత్సరాల తరువాత కూడా అది పోలేదు. కానీ, వీళ్లని ప్రమోట్ చేయడం ద్వారా కొత్త సిగ్నల్‌ను ఇచ్చాము. వీకర్ సెక్షన్స్‌కి విలేజ్ రెవిన్యూ ఆఫీసర్ అనే స్టేటస్‌నిచ్చి నాలుగు వేల చిల్లర.. దగ్గరదగ్గర ఐదు వేల మంది విలేజ్ సర్వెంట్స్‌ని తీసుకొచ్చి విలేజ్ రెవిన్యూ ఆఫీసర్స్‌గా వేయడం జరిగింది. ఇది మేజర్ డెసిషన్ అధ్యక్షా. ఇది జరిగినప్పుడు మేము ఏమి ఆలోచించామంటే ప్రభుత్వంలో ఇలాంటి ఉద్యోగాలు ఇంకా ప్రభుత్వం వేసే పద్ధతి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, ఇంత కాలం తరువాత కూడా ఇది కరెక్టు కాదనే ఉద్దేశంతో దీని మీద అధ్యయనం చేద్దామని పెట్టుకున్నాము. ఇప్పుడు, రాష్ట్రంలో ఏర్పడినటువంటి క్లస్టర్స్‌లో ప్రతి క్లస్టర్‌కి ఇట్లాంటి ఏదైతే విలేజ్ సర్వెంట్ రూల్స్ వున్నాయో, దాంట్లో విలేజ్ రెవిన్యూ కలెక్ట్ చేసి.. ల్యాండ్ రెవిన్యూ అన్నది ఇప్పుడు లేనే లేదు. కమ్యూనికేషన్ ఫెసిలిటీస్ వచ్చాయి. టెలిఫోన్ కమ్యూనికేషన్ వచ్చింది, రోడ్ కనెక్టివిటీ వచ్చింది. పూర్వం పరిస్థితులు ఇప్పుడు లేవు. అయితే ఉద్యోగం క్రియేట్ చేయడమనంటే, క్రియేట్ చేసేటప్పుడు ఒక ఉద్యోగం క్రియేట్ చేస్తే గౌరవప్రదంగా అతను బ్రతికేటువంటి పరిస్థితుల్ని క్రియేట్ చేయాలే తప్ప, ఇట్లాంటివి రిక్రూట్‌చేయడం కరెక్టు కాదన్న వాదన ఒకపక్క నుంచి కూడా వచ్చింది. ఇప్పుడే అంటున్నారు చాలామంది. వంద రూపాయలు కూడా రావడం లేదు వాడికి, ఎలా బ్రతుకుతాడు వాడు? అనంటే, మనం రిక్రూట్ చేసి ఊరి మీద వదిలేసే కార్యక్రమం చేస్తున్నాం. అందుకోసమనే దీన్ని అధ్యయనం చేద్దాం. ప్రతి క్లస్టర్‌కి ఇప్పుడున్నటువంటి వాళ్లని తొలగించకుండా అందులో అర్హతగలిగినటువంటి వారందరినీ విలేజ్ రెవిన్యూ ఆఫీసర్స్‌గా ప్రమోట్ చేసే కార్యక్రమం. లేదూ.. రెవిన్యూ డిపార్టుమెంట్లో ఫోర్త్ క్లాస్ ఎంప్లాయీగా ఎక్కడెక్కడ అవకాశం వస్తే వారిని ప్రమోట్ చేసే కార్యక్రమం. వారికి గౌరవ ప్రదమైన జీవనం కలిగేట్లుగా ఒకవైపు చేయడం. ఉన్నవాళ్లని రిటైరయ్యే వరకు వుంచి ఈ ప్రాంతాల్లో గతంలో సర్వెంట్స్ నిర్వహిస్తున్నటువంటి సర్వీసులు అందించడానికి ఒక ఎంప్లాయి అవసరమని ప్రభుత్వం, మనమందరం భావిస్తే ఒక ఉద్యోగాన్ని క్రియేట్ చేసి, ఆ ఉద్యోగం గౌరవ ప్రదంగా ఉండాలే తప్ప వెయ్యి రూపాయలకు చెయ్యి, పదిహేడు వందల రూపాయిలకు చెయ్యి, రెండు వేల రూపాయలకు చెయ్యి అన్నది మంచి పద్ధతి కాదూ అన్నటువంటిది ఆనాడు డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి గారి హయాములోనే ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇది ఎగ్జామిన్ చేస్తున్నాం. చూద్దాం. సభ్యులన్నట్లుగా ఈ ప్రాంతాల్లో ఇట్లాంటి సర్వీసులు చేయడం అవసరమని మనమందరం ఒక అభిప్రాయానికి వస్తే, ఇట్లాంటి దీనికి ఒక గౌరవప్రదమైన ఉద్యోగాన్ని క్రియేట్ చేద్దాం. లేదూ.. ఇది అవసరం లేదు అని భావిస్తే, ఈ ఫంక్షన్స్ ఎవరు చేయాలన్న దాని మీద చేద్దాం. దీన్ని అధ్యయనం చేయడానికి సీనియర్ ఆఫీసర్స్‌తో ఒక కమిటీ వేస్తాం. కమిటీ వేసి ఆ రిపోర్టు వచ్చిన తరువాత తగు నిర్ణయం తీసుకుంటాం. ఇది పాజిటివ్ డెసిషన్ వుంటుంది. బీదవాళ్లకు సంబంధించి, ఇంకా ఇలాంటి ఉద్యోగంలో వున్నటువంటి వాళ్లు అలాగే వుండాలనేటువంటి భావన ప్రభుత్వం ఎంతమాత్రం అంగీకరించదు. వారికి గౌరవప్రదమైన జీవనం వుండాలి. అలాంటి సందర్భం వచ్చినప్పుడు సరైన నిర్ణయం తీసుకుంటాం. అంతవరకు సభ్యులు కొద్దిగా ఓపిక పట్టాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : ప్రతాపరెడ్డి గారూ..

శ్రీ జూలకంటి రంగారెడ్డి : సార్, గత సంవత్సరం కొన్ని ఒప్పందాలు చేసుకున్నారు.

శ్రీ ధర్మాన ప్రసాదరావుః అధ్యక్షా, గౌరవ సభ్యులు రంగారెడ్డి గారు కూడా కొన్ని డిమాండ్స్‌కు సంబంధించి ఇచ్చినారు. మీకు తెలుసు. గడిచిన 5 సంవత్సరాల్లో విలేజ్ సర్వెంట్స్‌కి, మన ప్రభుత్వాలు ఏర్పడి ఈ వ్యవస్థ వచ్చినప్పటి నుంచి కూడా ఇంతో, అంతో ప్రయోజనం కలిగించే డెసిషన్స్ లాస్ట్ 5 ఇయర్స్‌లో తీసుకున్నాం. పెద్దఎత్తున వారికి అందిస్తున్నటువంటి ఆ మానిటరీ బెనిఫిట్‌ను అన్ని విధాలా పెంచాము. ఇంకా కొన్ని వున్నాయి. సీసీఎల్ఏ గారి అధ్యక్షతన అవి ఎప్పటికప్పుడు అవుతున్నాయి. కొన్ని సమస్యలను అందులో పరిష్కారం చేయడం జరిగింది. ఇంకొన్ని సమస్యలు చేయాల్సి వుంది. సాధ్యమైనంత వరకు వారి పట్ల ప్రభుత్వం సానుకూలంగా వుంది. వారు మరింత గౌరవ ప్రదమైన జీవనం గడపడానికి వుండేటువంటి రక్షణంతా ప్రభుత్వం కల్పిస్తుంది. అది టైం టు టైం ప్రభుత్వం వాచ్ చేస్తూనే వుంది. తగిన ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తుందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఏరాసు ప్రతాపరెడ్డి : మంత్రిగారు చెప్పిన దానికి చాలా సంతోషం సార్. కానీ మేము అడిగేది ఒక్కటే. ఎప్పటిలోగా చేస్తారు? ఎందుకంటే ఈ రోజు సెస్ కలెక్షన్ గాని, ఎన్యూమరేషన్ గాని విలేజెస్‌లో ఎవరూ చేసేవాళ్లు లేక చాలా సఫర్ అవుతున్నాము. రెండవది, ఈ రోజు ప్రతి ఒక్కరి మీద కూడా ప్రెజర్ పెరిగింది మనం చేసినటువంటి కార్యక్రమాలు, వీటన్నింటి వల్ల. మీరు ఎప్పటిలోపు చేస్తారు? అధ్యయనం అంటే 1994 నుంచి 2007 ఇప్పటిదాకా బంద్ అయ్యాయి. రిక్రూట్‌మెంట్ లేదు, చేసేవాడు లేడు. వీళ్లకు గౌరవప్రదమైనటువంటి జాబ్ ఇవ్వాలనుకుంటున్నాము. మంచిదే.. ఇప్పుడు అక్కడ చేసేవాడు కూడా ఎవ్వడూ లేడు కనుక, ఎంతలోపల చేస్తారు? ఈ సెషన్‌లో చేస్తారా? ఈ ఇయర్‌లో చేస్తారా? డెసిషన్ తీసుకుని ఎంత శాలరీ ఇస్తారనేది తొందరలో చెబితే బాగుంటుందనేది మా అభిప్రాయం.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు(కుప్పం): అధ్యక్షా, మంత్రి గారు కొన్ని రిఫార్మ్స్ చెప్పారు. గవర్నమెంట్లు మారినప్పుడు కొన్ని రిఫార్మ్స్ చేస్తారు. దాన్ని నేను కాదనడం లేదు. ఒరిజినల్‌గా రిఫార్మ్స్‌లో ఆ రోజు తెలుగుదేశం పార్టీ ఆలోచించింది Panchayat Raj and also Revenue డిపార్టుమెంట్లను గ్రామస్థాయిలో విలీనం చేయాలి. ఇవి కూడా లోకల్ బాడీస్ క్రింద పెట్టాలి. అప్పుడే ఎఫెక్టివ్ అడ్మినిస్ట్రేషన్ వుండే విధంగా వుంటుందనే ఉద్దేశంతోనే ఆ రోజు రిఫార్మ్ తీసుకొచ్చాం. మీరొచ్చిన తరువాత మళ్లీ రెవిన్యూను సెపరేట్ చేయాలనే ఉద్దేశంతో మీరు సెపరేట్ చేసారు.

ఉ. 11.40

అయితే మేము ఆరోజు ఆలోచన చేసిదేమిటంటే, మళ్లీ డూప్లికేషన్ వుంటుంది, ఒక గ్రామంలోనే ఇద్దరు గ్రామ సేవకులు వుండలేరు, వయోబిలిటి గానీ, అడ్మినిస్ట్రేటివ్ కన్‌వీనియన్స్ కోసం ఆరోజున మేము పెట్టాం, ఈరోజున మీరు ఈ నిర్ణయం తీసుకున్నారు. అయితే, ఈరోజున మనముందున్న ప్రశ్న ఏమిటంటే, గ్రామ సేవకులు. మనం రాష్ట్రంలోని ఏ గ్రామానికి ఈరోజున వెళ్లినా కూడా, ఏ అధికారి గ్రామానికి పోయినా, వచ్చినా ముందుగా అక్కడ మొట్టమొదట కనబడేది గ్రామ సేవకుడే. ఇంకో విషయమేమిటంటే, గ్రామ సేవ కుల్లో కూడా ఎక్కువగా యస్.సి., యస్.టి.,లే వున్నారు. వాళ్లందరికీ కూడా ప్రభుత్వం రూ.1,700/-ల జీతం ఇస్తున్నారు. మంత్రిగారు మాట్లాడుతూ, ఇటీవలే ఎక్కువ ఇచ్చామని అన్నారు. ఇటీవలే కాదు ఎప్పుడైనా

ప్రభుత్వం మారినప్పుడల్లా పెంచుతుంటాం. ఇప్పుడు మీరు అధికారంలోకి వచ్చారు కాబట్టి పెంచి వుండొచ్చు కానీ, ఇటీవలే ప్రభుత్వం రాష్ట్ర ఉపాధ్యాయ, ప్రభుత్వోద్యోగులకు 39 శాతం ఫిట్‌మెంట్ పి.ఆర్.సి.లో ఇచ్చింది. అదే విధంగా 24 శాతం ఫిట్‌మెంట్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగ, కార్మికులకు ఇచ్చారు. ఇవన్నీ ఇచ్చినప్పటికీ కూడా, చివరన వున్నటువంటి గ్రామ సేవకులకు కనీసం రోజుకు వంద రూపాయల చొప్పుననైనా కూలీని, ఎందుకంటే ఇరవైనాలుగు గంటలు గ్రామంలో సేవ చేస్తున్నటువంటి వారికి మినిమమ్ వేజెస్ కూడా ఇవ్వకపోవడమనేది కరెక్టు కాదు. అందుకనే మేము కూడా మా పార్టీ తరుపున కోరేదేమిటంటే, ఏదైతే చాలా వరకు ఈరోజున ప్రభుత్వం ఇచ్చిన జి.ఓ.ఎం.ఎస్. నెం. 2501 ప్రకారంగా రూ.5000.00 ల వేతనం గ్రామ సేవకులకు ఇచ్చే ఏర్పాటు చేయమని, అదే విధంగా కొన్ని రెకమెండేషన్స్ కూడా వచ్చాయి. సి.సి.ఎల్.ఏ. ద్వారా ఒక కమిటీని ప్రభుత్వం వేసింది. ఆ సి.సి.ఎల్.ఏ. కమిటీ ఇచ్చినటువంటి కొన్ని రెకమెండేషన్స్ ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో వున్నాయి. వాటిపై చర్య తీసుకోమని, అదే మాదిరిగా గ్రామ సేవకులు పి.ఆర్.సి. అడిగారు, మెడికల్ ఇన్‌వాలిడేషన్‌కు సంబంధించిన జి.ఓ. ఎం.ఎస్. నెంబర్. 607 ప్రకారం గ్రామ సేవకులకు వర్తింపజేయమని అడిగారు. గ్రామ సేవకులను నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించమన్నారు. ఎందుకంటే వాళ్లు ముప్పై, నలభై సంవత్సరాలు సేవనందించారు. కనీసం వాళ్లను ఉద్యోగస్థులుగా గుర్తిస్తే వాళ్లకు ఎంతోకొంత పెన్షన్ వస్తుంది. ఇంకో ప్రక్కన రాష్ట్రంలో గ్రామ సేవకుల పోస్టులు ఖాళీగా వున్నాయి. ఇందాక మీరే చెప్పారు, అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ తెస్తామని, ఇంకా మెరుగైనటువంటి డిసిగ్‌నేషన్ ఇచ్చి గౌరవప్రదంగా చూస్తామని చెప్పారు. కావున ఆ విషయాలన్నింటిని ఏ విధంగా చేయగల్గుతామనే దానిపై టైమ్ ఫ్రేమ్ పెట్టమని మేము కోరుతున్నాం. ఎప్పుడూ ఇన్‌డెఫనేట్‌గా కాలయాపన చేయడం కరెక్టు కాదు. టి.ఎ., డి.ఎ. క్రింద వంద రూపాయలను అదనంగా ఇవ్వమని గ్రామ సేవకులు అంటున్నారు. అదేవిధంగా వారు ప్రభుత్వం ఇదివరకే చేసుకున్న ఒప్పందాలను అమలుచేయమని కోరుతున్నారు. అది చాలా వరకు సబబుగా వుంటుంది. ముఖ్యమంత్రిగారు సభలో వున్నారు. అందరికంటే ఎక్కువగా చాలా బాధల్లో వున్నవాళ్లు, బీద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారు గ్రామ సేవకులుగా వుంటారు. వారి సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి వాటి పరిష్కారాన్ని ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రామ్‌గా పెట్టుకుని, ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆలోచించి గ్రామ సేవకులకు న్యాయం చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాం.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: సార్, ఈ విషయం మళ్లీ చెబుతున్నాను. రిక్రూట్‌మెంట్ విషయంలో కంపాసినేట్ అపాయింట్‌మెంట్ ఎక్కడ వస్తే అక్కడ వస్తుంది. ఫర్‌ధర్‌గా వేకెన్సీ వచ్చిన పోస్టు మీద ఎలాంటి పోస్టు క్రియేట్ చేయాలనేదానిపైన, ఎలా చేయాలనేదానిపైన ప్రభుత్వ పరిశీలనలో వుంది. ఇప్పటికే ఆ విషయాన్ని పరిశీలిస్తున్నాం. త్వరలోనే గ్రామ సేవకులను గౌరవప్రదంగా ఉండాలనేదానికి అనుగుణంగానే ప్రభుత్వ నిర్ణయం వుంటుంది. కాకపోతే నిర్ణయం తీసుకోవడానికి కొంత సమయం పడుతుంది.

ఇక డిమాండ్స్ విషయానికొస్తే, మేము అధికారంలోకి వచ్చినప్పుడు గ్రామ సేవకులకు కేవలం రూ.1,200/-ల వేతనం వుండేది. దాన్ని ప్రస్తుతం సుమారుగా రూ.2,800/-ల దాక వారి వేతనం వుండేలాగ తీసుకువచ్చే ఏర్పాటు చేశాం. రాష్ట్రంలో సుమారు 51,000 మంది గ్రామ సేవకులుగా వున్న వాళ్లలో మొన్న ఐదు వేల మంది గ్రామ సేవకులను రెగ్యులర్ ఎంప్లాయిస్ క్రిందకు తీసుకువచ్చి, వారిని గౌరవ ప్రదంగాచూడాలనే నిర్ణయం జరిగింది. అందుకు ప్రభుత్వానికి పెద్ద అప్రిషియేషన్ వచ్చింది. ఈ అరవై సంవత్సరాల్లో అది ఒక గొప్ప నిర్ణయం. అత్యంత బీద బ్రతుకులు, ఎక్కడో అన్యాయంగా వున్నటువంటి వాళ్లు, ఇవాళ రెవెన్యూ ఆఫీసర్ అయ్యాడనేటటువంటి పద్ధతి, ఏ బ్రిటీష్ కాలం నుంచి వుండేటటువంటి ఆ పెత్తందారి పద్ధతిని తీసుకువచ్చి,

దాని మీద పెట్టేటటువంటి నిర్ణయం ఇది. నా దృష్టిలో ఇది ఒక చారిత్రాత్మకమైనటువంటి నిర్ణయం అని నేను భావిస్తున్నాను. ఈ విషయం వారికీ తెలుసు. దీన్ని అర్థం చేసుకున్నటువంటి చాలా మందికి కూడా తెలుసు. ఈ సమాజంలో వచ్చినటువంటి ఈ మార్పుకు ఈ నిర్ణయం ఒక రెవెల్యూషనరీ డెసిషన్. తరువాత గ్రామ సేవకు లకు సంబంధించి చిన్న, చిన్న విషయాలు వున్నాయి. వాటిని సానుకూలంగా పరిశీలించి, ప్రభుత్వానికి వచ్చిన టువంటి రెకమెండేషన్స్‌ను ఎగ్జామిన్ చేసి, సత్వరమే పరిష్కారం చేస్తాం. దాని పట్ల ప్రభుత్వానికి సానుభూతి వుంది. ప్రభుత్వం గ్రామ సేవలకులను గౌరవ ప్రదంగా చూడడం జరుగుతుందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ప్రశ్న నెం.74(1344)

ప్రశ్న నెం.75(1493)

MR.SPEAKER: Question No. 74 (1344) is postponed at the request of the Member. Question No. 75 (1493) is also postponed at the request of the Member. Question No. 76 (1421) Minister for Social Welfare.

## సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు ఆరోగ్య బీమా

ప్రశ్న నెం. 76 (1421)

శ్రీ ఆర్. సూర్యప్రకాశరావు (రాజమండ్రి సిటీ) – గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ హాస్టళ్లలో నివాసముంటున్న విద్యార్థులకు ఆరోగ్య బీమా పథకాన్ని అమలు చేస్తున్న విషయం వాస్తవమేనా;

ఆ) సదరు పథకాన్ని అమలు చేస్తున్న విద్యార్థుల తరగతుల వివరాలేమిటి; ఇంతవరకు చేసిన మొత్తం వ్యయమెంత;

ఇ) సదరు పథకంలోని లోపాలను సరిదిద్ది, పథకం అమలును పటిష్టపరిచేందుకు ప్రభుత్వం తీసు కుంటున్న చర్యలేమిటి?

**సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్):**

అ) అవునండి.

ఆ) సాంఘిక సంక్షేమ శాఖలోని దిగువ తెలిపిన కేటగిరీలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు గ్రూపు, వ్యక్తిగత, మెడిక్లెయిం బీమాలను వర్తింపజేస్తూ ఆరోగ్య బీమా పథకాన్ని అమలు చేయడమవుతు న్నది:

1) అన్ని సాంఘిక సంక్షేమ హాస్టళ్లు (బాలురు, బాలికలు)
2) ఆశ్రమ పాఠశాలలు
3) ఆనంద నిలయంలు
4) సాంఘిక సంక్షేమ శిశు సదనాలు (సి.బి.హెచ్.)
5) సాంఘిక సంక్షేమ కళాశాల హాస్టళ్లు
6) ప్రసిద్ధ జూనియర్ కళాశాలల్లో ప్రవేశం పొందిన షెడ్యూలు కులాల విద్యార్థులు.

2,75,000 మంది విద్యార్థులకు వర్తింపజేస్తూ, గ్రూపు మెడిక్లెయిం బీమా, గ్రూపు వ్యక్తిగత ప్రమాద బీమాలను అమలు చేయడం కోసం ప్రీమియం క్రింద నేషనల్ ఇన్సూరెన్సు కంపెనీకి రూ.80,33,740/-లు (రూపాయలు ఎనభై లక్షల ముప్పై మూడు వేల ఏడు వందల నలభై మాత్ర మే) మొత్తాన్ని చెల్లించడమయింది.

ఇ) సదరు పథకాన్ని అమలు చేసేందుకు సవివరమైన మార్గదర్శక సూత్రాలు, కార్య విధానం, ఆసుప త్రుల జాబితాను, సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా అధికారులు, హాస్టలు సంక్షేమ అధికారులు తీసుకో వాల్సిన చర్యను తెలియజేస్తూ సాంఘిక సంక్షేమ శాఖ కమీషనర్ సర్క్యులరు ఆదేశాలను జారీ చేశారు.

శ్రీ ఆర్. సూర్యప్రకాశ రావు: అధ్యక్షా, పాఠశాల స్థాయిలో చదువుకునేటటువంటి చిన్న వయస్సులో వున్న విద్యార్థులు కొన్ని ప్రత్యేక కారణాల వల్ల వారికున్నటువంటి ఆర్థిక పరిస్థితి బాగోలేక, బి.సి., యస్.సి., యస్.టి.,లకు సంబంధించిన విద్యార్థులు హాస్టళ్లలో వుండి చదువుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో హాస్ట ళ్లలో జాయిన్ అయి చదువుకుంటున్నటువంటి విద్యార్థులకు ఏదైనా అనారోగ్య పరిస్థితులు ఏర్పడినప్పుడు, హాస్టళ్లలో వుండే వార్డన్స్ ఆర్.ఎం.పి.లు పి.ఎం.పి.ల దగ్గర వైద్యం చేయించడంతో, ఆరోగ్యం కుదుటపడకపోవడం వల్ల విద్యార్థులకు ఆరోగ్య భద్రత లేకపోవడం, అలాగే కొన్ని సందర్భాల్లో విద్యార్థులు వార్డన్ల కళ్లుగప్పి బయట చెరువుల్లోకి, నదుల్లోకి స్నానానికి వెళ్లడం కారణాన వారు మృత్యువాతపడడం, ఇలాంటి పరిస్థితుల్లో చనిపోతు న్నటువంటి విద్యార్థులందరికి కూడా ప్రభుత్వం తరుపున ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టినందుకు, ఒక విధంగా విద్యార్థులకు ఆరోగ్య భద్రత మరొక విధంగా మృత్యువాతపడడం వల్ల చనిపోతున్నవారికి అంటే ప్రాణాపాయం సంభవించినప్పుడు ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టినందుకు గౌరవ మంత్రిగారికి సభాముఖంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అయితే, ఈ ఇన్సూరెన్స్ పథకంలో కొన్ని మార్పులు కనుక చేసినట్లైతే, విద్యార్థులకు మరింత ఉపయుక్తంగా వుంటుందని మీద్వారా మంత్రిగారికి తెలియపరుస్తున్నాను. అలాగే, వైద్య చికిత్సకు సంబంధించిన పరిమితిని, పరిమితికి దాటిన తరువాత కూడా విద్యార్థులకు సంబంధించిన వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరించేవిధంగా ఆలోచనచేయాలని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను. అలాగే కొన్ని క్రిటికల్ వ్యాధులు వున్నాయి. వాటిని కూడా ఈ ఇన్సూరెన్స్ పథకంలో చేర్చమని గౌరవ మంత్రిగారిని నేను కోరుతున్నాను. ఎందుచేతనంటే, కొన్ని క్రిటికల్ వ్యాధులు విద్యార్థులకు సంభవించినప్పుడు, ఇన్సూరెన్స్ పథ కంలో ఆ వ్యాధికి సంబంధించి కవరేజ్ లేదనే కారణాన వారికి ట్రీట్‌మెంట్ చేయడంలేని కారణాన వారు అనేక ఇబ్బందులు పడుతున్నారు, కాబట్టి క్రిటికల్ వ్యాధులను కూడా ఇన్సూరెన్స్ పథకంలో చేర్చమని గౌరవ మంత్రిగా రిని నేను సభాముఖంగా కోరుతున్నాను. అలాగే ఇన్సూరెన్స్ కవరేజ్ కూడా ఐదు వేల రూపాయల మేరకే ఇస్తు న్నారు. ఆ మొత్తాన్ని కూడా పెంచే విధంగా చూడాలని, హాస్టళ్లకు సంబంధించిన హాస్పిటల్ సమస్యలను సత్వ రమే పరిష్కరించాలని నేను మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ : స్పీకర్ సార్, ఈ సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల్లో వున్నటువంటి విద్యార్థులందరికి కూడా అనారోగ్యంతో వున్నపుడు ఆర్.ఎం.పి., పి.ఎం.పి.లతో వైద్యం చేయిస్తున్నారనడం మాత్రం యధార్థం కాదు. హాస్టళ్లలో వుండే విద్యార్థులందరికీ కూడా ప్రత్యేకంగా హెల్త్ కార్డ్ ఇవ్వడం, ప్రతి నెల స్థానిక పి.హెచ్.సి. నుండి డాక్టర్ వెళ్లి వాళ్లకు పరీక్షలు నిర్వహించి ఇచ్చినటువంటి హెల్త్ కార్డ్‌లో నోట్ చేయడం కూడా జరుగుతుంది. అంతేకాక, సాంఘిక సంక్షేమ శాఖ నిర్వహణలోని వసతి గృహాల్లో విద్యార్థుల పరిరక్షణ బాధ్యతను పెంపొందించడానికి ఆరోగ్య వ్యక్తిగత బీమా పథకం 2008-09 సంవత్సరంలో ప్రవేశపెట్టబడి, ఈ

సంవత్సరం 2.4.2009 నుండి 1.4.2010 వరకు ఈ పథకం అమలు వుంటుందని గౌరవ సభ్యులకు తెలియజే స్తున్నాను. ఈ మధ్య కాలంలో విద్యార్థులకు సెలవులుండి, ఇంటి వద్ద వుంటున్న విద్యార్థులకు కూడా ఈ ఇన్సూరెన్స్ క్లెయిమ్ వర్తిస్తుంది. ఈ పథకం క్రింద ప్రతి విద్యార్థికి ఒక్కొక్కరికి రూ.26.00ల చొప్పున ప్రీమి యమ్‌ను నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ, ఇది గవర్నమెంట్ ఆర్గనైజేషన్, దీంట్లో రూ. 88.00 లక్షలను కూడా వారికి ప్రభుత్వం చెల్లించడం జరిగింది. అనారోగ్యానికి గురైన విద్యార్థిని స్థానికంగా వుండేటటువంటి ఒక గుర్తింపు పొందిన ఏదో ఒక ప్రయివేట్ హాస్పిటల్‌కు తీసుకుపోతే, ఒక్కొక్క విద్యార్థికి ఐదు వేల రూపాయల చొప్పున ఉచి తంగా చికిత్స చేయడం జరుగుతుంది. ప్రమాదవశాత్తు మరణం సంభవించిన విద్యార్థుల విషయంలోనైతే, ఒక్కొక్కరికి రూ.25,000/-ల బీమా సౌకర్యం కూడా కల్పించబడింది. ప్రత్యేక చికిత్స అవసరమైనప్పుడు విద్యా ర్థులకు ఒక్కొక్కరికి రూ.7,500/-ల వరకు రాష్ట్ర వ్యాప్తంగా నలభై కేసులకు, అదే విధంగా ఒక్కొక్క విద్యార్థికి రూ.10,000/-ల చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా నలభై కేసులకు, ఒక్కొక్క విద్యార్థికి రూ.15,000/-ల చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా ముప్ఫై కేసులకు, ఒక్కొక్కరికి రూ.20,000/-ల చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు కేసులకు, ఒక్కొక్క రికి రూ.50,000/-ల చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా ఐదు కేసులకు కూడా విద్యార్థికయ్యే వైద్య చికిత్స ఖర్చుల క్రింద చెల్లించబడతాయి. అనారోగ్యానికి గురైన విద్యార్థికి తోడుగా వుండే అటెండెంట్‌కు సంబంధించి కూడా వెయ్యి రూపాయలను రవాణా చార్జీల క్రింద ఇవ్వడం జరుగుతుంది. దానితోపాటు, ఇంకా అవసరమైనప్పుడు, అంటే విద్యార్థికి అధికంగా చికిత్స కోసం బీమా పథకం క్రింద బీమా కంపెనీ నుండి పైకం అందడంలో ఏమైనా సాంకేతిక కారణాలున్నట్లైతే, పైకం అందడంలో జాప్యం అయినట్లైతే, వారికి అదనంగా....................

ఉ.11.50

సాంఘిక సంక్షేమ శాఖ నుంచి డబ్బులు చెల్లించడమే కాకుండా గౌరవ ముఖ్యమంత్రి గారి సహాయ నిధి నుంచి కూడా పెద్ద మొత్తములో చెల్లించడం జరుగుతుంది. నెల్లూరు జిల్లా, చెన్నూర్ బాలుర సంక్షేమ హాస్టళ్లో ఒక విద్యార్థికి రూ.4,66,940 లు గౌరవ ముఖ్యమంత్రి గారి సహాయ నిధి నుంచి చెల్లించడమైనది. అదేవిధంగా మహబూబ్ నగర్ జిల్లా, వనపర్తిలో 2007వ సంవత్సరంలో ఒక విద్యార్థికి మొదటి విడతగా రూ. 75,000, 2009వ సంవత్సరంలో ఆ విద్యార్థికి రెండవ విడతగా రూ. 99,000 లు చెల్లించడం అయినది. అదేవిధంగా ప్రకాశం జిల్లా, కనిగిరిలో ఒక విద్యార్థికి రూ.1,35,577 ముఖ్యమంత్రి గారి సహాయ నిధి నుంచి ఇవ్వడం జరిగింది. వరంగల్ జిల్లా, హన్మకొండలో ఒక విద్యార్థికి రూ. 71,700 ముఖ్యమంత్రి గారి సహాయ నిధి నుంచి ఇవ్వడం జరిగింది. కేవలం బీమా మీద ఆధారపడకుండా, సాంఘిక సంక్షేమ శాఖ నుంచే కాకుండా గౌరవ ముఖ్యమంత్రి గారి సహాయ నిధి నుంచి కూడా వారికి ఇవ్వడం జరుగుతుంది. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ విషయంలో పూర్తి బాధ్యత మేము తీసుకుంటున్నామనే విషయాన్ని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ప్రశ్న నెం.77(1313)
ప్రశ్న నెం.78(1331)

MR. SPEAKER: Q.No. 77(1313) is postponed at the request of the Member. Q.No. 78(1331) is also postponed at the request of the Member.

## ఎస్.సి., ఎస్.టి.ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు రుణాలు

ప్రశ్న నెం.79 (1521)

సర్వ శ్రీ / శ్రీమతి పి. రాములు,జి. నగేష్ (బోథ్), సత్యవతి రాథోడ్, డి. అనసూయ (ములుగు), ఊకె అబ్బయ్య (ఇల్లందు)– గౌరవనీయులైన భారీ పరిశ్రమల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగల పారిశ్రామిక ఔత్సాహిక వేత్తలకు సహాయాన్ని కల్పించేందుకు పరపతి గ్యారంటీ ట్రస్టును ప్రభుత్వం ఏర్పాటు చేసిందా;

ఆ) రాష్ట్రములో ఇంత వరకు రుణాలను పొందిన షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగల పారిశ్రామిక వేత్తలు ఎంత మంది;

ఇ) కేటగిరీ వారీగా రుణాలు మంజూరు అయిన పారిశ్రామిక ఔత్సాహిక వేత్తల వివరాలేమిటి;

ఈ) మంజూరు అయిన రుణాల మొత్తం ఎంత, వారు నెలకొల్పిన పరిశ్రమల వివరాలేమిటి?

**భారీ పరిశ్రమల శాఖ మంత్రి (శ్రీ కన్నా లక్ష్మీనారాయణ ) ః**

అ) ఈ విషయం ప్రాసెసులో వుంది.

ఆ), ఇ), ఈ) ఇంత వరకు షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగల పారిశ్రామిక ఔత్సాహిక వేత్తలను ప్రోత్సహించేందుకు ప్రత్యేక విధానం క్రింద, రూ.63.15 కోట్ల కాలిక రుణంతో షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగల పారిశ్రామిక ఔత్సాహిక వేత్తలకు 56 యూనిట్లను మంజూరు చేయడమయింది.

శ్రీ జి. నగేష్ః అధ్యక్షా, ఇప్పటి వరకు ఈ పథకములో షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగల పారిశ్రామిక ఔత్సాహిక వేత్తల నుంచి ఎన్ని దరఖాస్తులు వచ్చాయి మరియు ఎన్ని పూర్తి చేశారో మంత్రి గారు చెప్పడం జరిగింది. ఇండస్ట్రియల్ ఇన్వెస్టుమెంట్ ప్రమోషన్ పాలసీ దీనిలో ఆ రోజు ప్రభుత్వం షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగల పారిశ్రామిక ఔత్సాహిక వేత్తలను టాటా,బిర్లాలుగా చేస్తాము. ఎలాంటి పూచీకత్తు లేకుండా రూ. 5 కోట్లతో రుణాలు ఇస్తామని చెప్పిన సందర్భం వుంది. అయితే దీనిలో 30 శాతం వ్యక్తిగతంగా భరించాలని, పురుషులకు అయితే 35 శాతం సబ్సిడీ అని, మహిళలకు అయితే 40 శాతం సబ్సిడీ అని చెప్పడం జరిగింది. అయితే నేను ఇక్కడ అడిగేది ఏమిటంటే బ్యాంకులు అన్ని కూడా గార్యంటీ అడుగుతున్నాయి. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారంగా ఎలాంటి గార్యంటీ లేకుండా స్కీమ్సును పూర్తి చేయాలని కోరుతున్నాను. అదేవిధంగా ఎస్సిసియల్ లో కూడా 15 శాతం వాళ్లు కూడా ఇవ్వాలి. షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగల కార్పొరేషన్లు కూడా 15 శాతం ఇవ్వాలని చెప్పిన మాట వుంది. అదే విధంగా షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగల పేరు మీద బోగస్ వాళ్లు వచ్చే అవకాశం వుంది. ఎందుకంటే ఇక్కడ 30 శాతం, 40 శాతం సబ్సిడీ వుంది కనుక బోగస్ వాళ్లు వచ్చే అవకాశం వుంది. దరఖాస్తులను తనిఖీ చేసే సందర్భంలో దరఖాస్తులను perfectగా తనిఖీ చేసి నిజమైనటువంటి షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలకు వచ్చే విధంగా చేయాలని కోరుతున్నాను. ఇప్పటి వరకు ఈ పథకములో షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగల పారిశ్రామిక ఔత్సాహిక వేత్తల నుంచి ఎన్ని దరఖాస్తులు వచ్చాయి? అదేమాదిరిగా ఇండస్ట్రియల్ ఇన్వెస్టుమెంట్ ప్రమోషన్

పాలసీలో వచ్చే మార్చి నెల లోపల ఈ స్కీమ్స్ కంప్లీట్ అవుతుందని తెలిసినది. దానిని పెంచి ఇంకా ఎక్కువ మంది వచ్చేటట్లుగా చేస్తారని మీ ద్వారా నేను మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పి. రాములుః అధ్యక్షా, మంత్రి గారు ఇచ్చిన సమాధానం ఏదైతే వుందో ఇది సంతృప్తికరంగా లేదు. ముఖ్యంగా ఈ పథకాన్ని 2009వ సంవత్సరంలో ఇండస్ట్రీయల్ ఇన్వెస్టుమెంట్ ప్రమోషన్ పాలసీ క్రింద ఆ రోజు ఈ ప్రభుత్వం 250 కోట్ల రూపాయాల నిధితో ఈ పథకాన్ని ఏర్పాటు చేశారు. సమాజంలో షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలు ఎవరైతే వున్నారో వారిని అన్ని రకాలుగా పారిశ్రామిక ఔత్సాహిక వేత్తలగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఒక కార్యక్రమాన్ని తీసుకున్నది. ఒక సంవత్సరం పూర్తి అయిన కూడా అది ఇంత వరకు ప్రాసెస్‌లో వున్నదంటే ఈ ప్రభుత్వం యొక్క పనితీరుకు నిదర్శనమని ఈ సందర్భంగా మీకు తెలియజేస్తున్నాను. ఈ పథకంలో ద్వారా షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలకు జిల్లాలలో రుణ మేళాలు నిర్వహించారు. రుణ మేళాలు నిర్వహించి ఎంత మందికి రుణాలు ఇచ్చారు? ఎంత మంది దరఖాస్తులు ఇప్పటి వరకు జిల్లాలలో పెండింగులో వున్నాయి? ఎంత మందికి ఈ పథకం ద్వారా లబ్ది చేకూరింది? షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలు, బీసీ కార్పొరేషన్‌లలో వున్న చాలా మంది లబ్ధిదారులకు కూడా ఈ రోజు ప్రభుత్వం కేటాయించినంటువంటి బడ్జెట్ నిధులనే ఖర్చు చేయకుండా కోత విదించినటువంటి విషయం మనకు తెలుసు. నేను ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరేదేమిటంటే ఇప్పటికే ఈ యొక్క చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఉపాధి కోసం పెట్టుకున్నటువంటి 5 వేల దరఖాస్తులు పెండింగులో వున్నాయనేది మా సమాచారం. ప్రభుత్వాన్ని మీ ద్వారా కోరేదేమిటంటే కేవలం టాటాలు, బిర్లాలు చేస్తామనేటటువంటి మాటలను సార్థకం చేసుకోవాలంటే ప్రభుత్వం ప్రకటించిన విధంగా షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలు ఎవరైతే లబ్ధిదారులు వున్నారో వారికి న్యాయం చేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, ఇప్పటి వరకు క్లియర్ అయినవి కాకుండా, షెడ్యూలు కులమునకు సంబంధించిన పెండింగులో వున్న దరఖాస్తులు 60, షెడ్యూలు తెగలకు సంబంధించిన దరఖాస్తులు 23 పెండింగులో వున్నాయి. దివంగత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు తేదీః23.02.2008వ సంవత్సరంలో రవీంద్ర భారతిలో షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగల ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలతో సమావేశం జరిగినప్పుడు 2005,2010 పాలసీ క్రింద షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలకు ఇచ్చేటటువంటి ప్రోత్సాహకాలు మరియు సబ్సిడీలు ఇస్తున్నది, కాని, collateral security లేకుండా, బ్యాంక్స్ మాకు ఇవ్వడం లేదంటే ఆ రోజున ప్రభుత్వం తరపున ఒక ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి రూ.5 కోట్ల వరకు కూడా ఆ ట్రస్ట్ ద్వారా ప్రభుత్వం గ్యారంటీ వుంటుందని ఆ రోజు చెప్పడం జరిగింది. దాని తర్వాతనే ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు ఒక మీటింగ్ పెట్టి దానికి కావాల్సినటువంటి ప్రాసెస్ అంతా కూడా చేయమని అధికారులను ఆదేశించినప్పుడు ఆయన ఆ మీటింగ్‌లో కూడా ఆర్‌బిఐ ని పర్మిషన్ ఇవ్వమని అడగడం జరిగింది.

మ.12.00

ఆర్‌బిఐ నుంచి పర్మిషన్ రావడం లేటయింది. ఇటీవలనే అది వచ్చింది. మీ గవర్నమెంటు ట్రస్టు నుంచి ఇచ్చుకుంటే మాకు అభ్యంతరం లేదు అని వారు చెప్పడం జరిగింది. అది వచ్చేక నోడల్ ఏజెన్సీ ద్వారా రూ.250 కోట్ల రూపాయలు ట్రస్టుకి ప్రొవైడ్ చేయాలనే ఉద్దేశ్యంతో ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు నుంచి సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటుకు రాయడం జరిగింది. ఎస్‌ఎల్‌బిసి ఛైర్మన్‌కి కూడా ప్రిన్సిపల్ సెక్రటరీ లెటర్ రాశారు. తర్వాతి ఎస్‌ఎల్‌బిసి మీటింగ్‌లో ప్లేస్ చేయాల్సిందిగా కోరడం జరిగింది. ఈ లోపు తేది 1-4-2010 నుంచి రూ.1 కోటి వరకూ గ్యారంటీ లేకుండా ఇవ్వాలని, ఎస్ఎఫ్‌సి నుంచి ఇస్తామని, ఈ లోపు సోషల్ వెల్ఫేర్ డిపార్టు మెంటు నుంచి ఫండ్సు వస్తే అప్పటి నుంచి రూ.5 కోట్ల వరకూ దానిని స్టార్టు చేయవచ్చునని, ఈ లోపు రూ.1 కోటి వరకూ దగ్గర దగ్గరగా ఈ రోజు వరకూ వచ్చిన అప్లికేషన్సు, అవి సుమారు 70 శాతం వుంటాయి, వాటికి తేది 1-4-10 నుంచి ఎస్ఎఫ్‌సి నుంచి రూ.1 కోటి వరకూ ఇవ్వాలని చెప్పడం జరిగింది. ఆ విధంగా ఇస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాము.

శ్రీ పి. రాములు : సార్. ఎస్ఎఫ్‌సి నుంచి ఇవ్వమని చెప్పేమని, వారు ఇస్తామని చెప్పేరని సమాధానం చెప్పడమే తప్ప ఖచ్చితంగా ఈ పథకం పెట్టేక ఎంతమందికి మీరు రుణాలు ఇచ్చారు, జిల్లాల వారీగా ఎంత మందికి ఇచ్చారు? వాళ్లకు చెప్పేము, ప్రాసెస్‌లో వుంది అంటే, ఎప్పటికి ఈ దళితులు, ఎస్‌సి, ఎస్‌టిలు బాగుప డేది సార్? ప్రభుత్వం – వాళ్ల కడుపులు నింపుతామని ఆశ చూపిస్తుంది. ఒక్క వాగ్దానం కూడా నిలుపుకోవడం లేదు. ఖచ్చితంగా బ్యాంకులు ఒక్కటి కూడా రుణాలు ఇవ్వడం లేదు. ప్రభుత్వం దీని మీద క్షేత్ర స్థాయిలో రెవ్యూ చేయాలి. మంత్రి గారిని అడుగుతున్నాం. ఒక మీటింగు పెట్టి రెవ్యూ చేయండి. చెప్పేము, చేస్తాము న్నారు అని చెప్పడం కాదు సార్. దీని పైన స్పష్టమైన సమాధానం కావాలి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, జిల్లాల వారీగా ఎన్ని యూనిట్లు ఇచ్చిందీ చెప్పమంటే చెబుతాను.

| జిల్లా పేరు | ఎస్‌సిలకు | ఎస్‌టిలకు |
|---|---|---|
| ఆదిలాబాదు | 2 | 4 |
| అనంతపురం | 3 | 2 |
| చిత్తూరు | 2 | 1 |
| తూర్పు గోదావరి | 4 | 1 |
| **గుంటూరు** | **6** | **1** |
| హైదరాబాదు నుంచి అప్లికేషన్సు రాలేదు. | | |
| కడప | 9 | 0 |
| కరీంనగర్ | 13 | 2 |
| ఖమ్మం | 4 | 2 |
| కర్నూలు | 3 | – |

ఇలా జిల్లాల వారీగా ఇన్ఫర్మేషను ఉంది. వారికి పంపుతాను అధ్యక్షా.

అధ్యక్షా, గౌరవ సభ్యులకు చెబుతున్నాను. ఇంత గొడవ చేస్తున్నారు. ఇది 2007 తర్వాత వచ్చిన స్కీము. ఈ ఇన్సెంటివ్స్ అన్నీ ఎస్‌సి, ఎస్‌టిలను పారిశ్రామికవేత్తలుగా చేయాలనే సదుద్దేశంతో దీనిని అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ రాజశేఖర రెడ్డి గారు తీసుకువచ్చారు. దగ్గర దగ్గర ఇప్పటి వరకూ ఎస్‌సి లకు రూ. 3,531.85 లక్షలు సబ్సిడీ ప్రభుత్వం ఇన్సెంటివ్‌గా ఇవ్వడం జరిగింది. 2005-06 నుంచి ఎస్‌టి లకు రూ.1,205 లక్షలు సబ్సిడీ ఇవ్వడం జరిగింది. అంతకు ముందు తెలుగుదేశం ప్రభుత్వ హయాములో ఒక్క రూపాయి కూడా సబ్సిడీగా ఇచ్చిన సందర్భం లేదు. కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలోకి వచ్చేక ఇచ్చిన పరిస్థితి. నోడల్ ఏజెన్సీనుంచి ఎప్పుడు డబ్బులు వస్తాయో అప్పటి నుంచి రూ.5 కోట్ల వరకూ ట్రస్టు ద్వారా గ్యారంటీ ఇవ్వడం జరుగుతుంది. ఈ లోపు 1-4-2010 వరకూ కూడా రూ.1 కోటి వరకూ గ్యారంటీ లేకుండా ఎస్‌సి, ఎస్‌టి లకు ఇవ్వడం జరుగుతుందని గౌరవ సభ్యులకు మీ ద్వారా తెలియజేస్తున్నాను.

## రాష్ట్రంలో భూ భారతి ప్రాజెక్టు

ప్రశ్న నెం. 80 (1635)

సర్వశ్రీ ఎం. వెంకటేశ్వర రావు(నిజామాబాద్ రూరల్), పోచారం శ్రీనివాస రెడ్డి, డి. నరేంద్ర కుమార్, పయ్యావుల కేశవ్(ఉరవకొండ), కె. నారాయణ రెడ్డి (మార్కాపురం)- గౌరవనీయులైన రెవిన్యూ శాఖ మంత్రి గారు దయ చేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ. భూ భారతి ప్రాజెక్టును ఏ సంవత్సరంలో ఆరంభించారు, దీనిని ఎన్ని జిల్లాలలో అమలు చేయడమయింది;

ఆ. ఇప్పటి వరకూ ఈ ప్రాజెక్టుపై చేసిన వ్యయం ఎంత;

ఇ. ఈ ప్రాజెక్టులో ఇప్పటి వరకూ సర్వే చేసిన భూముల శాతం ఎంత; పంపిణీ చేసిన పట్టాలకు సంబంధించి జిల్లా వారీ వివరాలు ఏమిటి;

ఈ. ఇతర జిల్లాలకు కూడా ఈ ప్రాజెక్టును విస్తరింప చేయడానికి ప్రభుత్వం యోచిస్తున్నదా;

ఉ. అయితే, వాటి వివరాలు ఏమిటి?

**రెవిన్యూ శాఖ మంత్రి (శ్రీ ధర్మాన ప్రసాదరావు ) :**

అ. 2005 సంవత్సరంలో భూ భారతి ప్రాజెక్టును ప్రవేశపెట్టడమయింది. దీనిని పైలెట్ ప్రాజెక్టుగా నిజామాబాద్ జిల్లాలో అమలు చేయడమయింది.

ఆ. రూ. 20.90 కోట్లు

ఇ. నిజామాబాదు జిల్లాలో మొత్తం 13.83 లక్షల ఎకరాల వ్యవసాయ భూమిలో దాదాపు 97 శాతం ( 13.42 లక్షల ఎకరాలు) భూమిని సర్వే చేయడమయింది. " ఆంధ్రప్రదేశ్ యాజమాన్య హక్కుల చట్టం " అనే ప్రతిపాదిత కొత్త యాజమాన్యపు హక్కుల శాసనాన్ని చేయకపోవడం వలన పట్టాలను జారీ చేయలేదు. అయితే, వ్యక్తిగత కమతాలను చిత్రీకరిస్తూ 8.77 లక్షల మంది భూ కమతాదారులకు భూ భాగాల మ్యాపులను జారీ చేయడమయింది.

ఈ. అవునండీ.

ఉ. మరో 5 జిల్లాలు అంటే అనంతపురం, కడప, కరీంనగర్, నెల్లూరు, శ్రీకాకుళం జిల్లాలలో ఈ ప్రాజెక్టును విస్తరింపజేయడానికి ప్రతిపాదించడమయింది.

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి : అధ్యక్షా, ఈ భూభారతి ప్రాజెక్టు నిజామాబాదు జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్నారు. ఈ భూభారతి కొంతమంది డబ్బులు సంపాదించే వారికి హారతి ప్రాజెక్టుగా మారింది. వివరాల లోకి వెడితే, లక్ష్యాల మాటేమో గానీ లక్షలు మాత్రం సంపాదించుకుంటున్నారు అధ్యక్షా. వారు చెప్పిన ప్రకారం నిజామాబాదు జిల్లాలో 8 లక్షల 77 వేల మందికి భూకమతాల మ్యాపులను ఇచ్చారు. కాని వీళ్లు చేసిన ఏరియల్ సర్వేకి, భూమి మీద చేసిన సర్వేకి చాలా వ్యత్యాసాలున్నాయి. ఎందుకంటే, చాలా గ్రామాలకు వెళ్లిన పుడు దీని పట్ల చాలా అభ్యంతరాలు చెబుతున్నారు. ఏరియల్ సర్వేలో లోపాల వల్ల రేపు మీరు టైటిల్ డీడ్సు ఇచ్చినపుడు, పట్టాదారు పాసు పుస్తకాలు ఇచ్చినపుడు గ్రామాలలో తగాదాలు వచ్చే అవకాశం ఉంది. ఈ ఏరి యల్ సర్వే వల్ల వచ్చే లాభాల కంటే గ్రామాలలో తగాదాల వచ్చే నష్టం ఎక్కువగా వుంటుంది. వారు చెప్పారు, ఈ భూభారతి పూర్తి లక్ష్యాలు సాధించడానికి చట్టం చేయాలని. టైటిల్ డీడ్, పట్టా పాసు పుస్తకాలు ఇవ్వడానికి చట్టం చేయాలంటున్నారు. మరి ఆ చట్టాన్ని ఎప్పటిలోగా చేస్తారు? ఈ సర్వే చేయడానికి ఎన్ని కంపెనీలకు మీరు బాధ్యతలు అప్పగించారు. మీరు అప్పగించిన కంపెనీలు అర్హత లేనివని, వాటిని తప్పించమని హైకోర్టు సూచనలు ఇచ్చారు. ఆ కంపెనీల పేరేమిటో చెప్పాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

అదే విధంగా ఢిల్లీకి చెందిన ఓ కంపెనీకి ఈ భూభారతి విషయంలో డ్రాఫ్ట్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద మొత్తంలో డబ్బులు ఇచ్చింది అధ్యక్షా. ఆ చట్టాన్ని గాని, ఆ డ్రాఫ్టని గాని ప్రభుత్వం అమలు చేయబో తోందా, లేకపోతే దానిని బుట్టదాఖలు చేయబోతున్నదా?

వారు 5 జిల్లాలన్నారు. మా నిజామాబాదు జిల్లాలో ఇంకా టైటిల్ డీడ్సు గాని, పట్టా పుస్తకాలు గాని ఇవ్వలేదు, కేవలం సర్వే చేయడానికే రూ.21 కోట్లు ఖర్చు అయిందన్నారు. మరి మిగతా అన్ని జిల్లాలలో ఎంత ఖర్చు అవుతుందో చెప్పాలని కోరుతున్నాను.

మ.12.10

ఈ సర్వేని ఏ నిష్పత్తిలో చేస్తున్నారు? సర్వేలో లోపాలు సవరించుకోడానికి, ఏ స్కేల్‌లో ఉంటే సరైన ఫలితాలు వస్తాయో అవి కూడా చెప్పాలి. దీన్ని ఎన్ని సంవత్సరాల్లో పూర్తి చేస్తారు. ఈ సర్వేలను చేయడానికి, సర్వే అండ్ సెటిల్‌మెంట్ శాఖ వారిచే ప్రభుత్వం సర్వే చేయించడానికి అంచనాలు అడిగిరాది. వారు అంచనాలు ఇచ్చారు. వాటిని ప్రక్కన పెట్టి, కోట్లాది రూపాయలు దుర్వినియోగమయ్యే విధంగా ఈ 'భూ భారతి' చట్టం తీసుకు వచ్చారు. దీని వల్ల ఫలితాల కంటే కూడా పంచాయితీలు ఎక్కువ అవుతాయని తెలియజేస్తున్నాను.

డా. జయప్రకాష్ నారాయణ్ : అధ్యక్షా, నాకు అర్థమైనంత వరకు ఈ ప్రయోగం యొక్క ఉద్దేశ్యం ఏమంటే, భూమి ఈ రాష్ట్రంలో రిజిస్టరైనంత మాత్రాన టైటిల్ ఉండడం లేదు. ఎంతో మంది అమాయకులు భూములు కొనుగోలు చేసి టైటిల్ లేక లక్షల రూపాయలు నష్టపోతున్నారు. అమ్మిన వాడు నిజంగా అర్హత ఉండి అమ్మాడా లేదా, అది ప్రభుత్వ భూమా, అసైన్డ్ భూమా, వంటి విషయాలు తెలియకుండా పోతున్నాయి, కాబట్టి ఈ సర్వే చేసి దీనితోబాటు రిజిస్ట్రేషన్ కాగానే టైటిల్ వచ్చే ఏర్పాటు చేయడానికి దీన్ని ఉద్దేశించారు. ఈ ఆంధ్రప్రదేశ్ టైటిల్ యాక్ట్‌ని చేయ సంకల్పించి ఎందుకు ఆపేశారు? సాంకేతిక లోపాలేమైనా ఉన్నాయా? ఇబ్బందులేమైనా ఉన్నాయా? లేక చట్టాన్ని ఈ సభ ముందుకు తీసుకు వస్తారా? ఈ చట్టాన్ని పాస్ చేసే ఏర్పాటు చేస్తారా? పెద్దలు శ్రీనివాస్ రెడ్డి గారు చెప్పినట్లు లోపాలు ఉంటే సవరించి, రాష్ట్రం మొత్తంలో దీనిని

వెంటనే ఒక స్పష్టమైన ప్రణాళిక ద్వారా, నాలుగైదు సంవత్సరాల కాలంలో దీన్ని అన్ని జిల్లాలకు విస్తరింపచేయడం అత్యవసరం. దానికి ప్రభుత్వం దగ్గర పథకం, ప్రణాళిక ఏమైనా ఉందా?

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, ఇది చాలా పెద్ద క్వశ్చన్. సభ్యులందరికి వివరించాలంటే చాలా సమయం ఉండాలి. రాష్ట్రంలో సర్వే జరిగి 114 సంవత్సరాలు అయింది. 92 సంవత్సరాల లోపుగా ఎక్కడా సమగ్రమైన సర్వే రాష్ట్రంలో ఎక్కడా జరగలేదు. దేశంలో కూడా సమగ్రమైన సర్వే అన్నదాన్ని జరిపించడానికి ఏ ప్రభుత్వాలైనా సాహసం చేయలేకపోయాయి. ఇది చాలా కష్టంతో, సమస్యలతో కూడుకొన్నపని. డబ్బు పెద్దఎత్తున ఖర్చు చేయాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వాలు ఆ ఐదు సంవత్సరాల కాలంలో కొన్ని లక్ష్యాలుపెట్టుకొని, ఆ లక్ష్యాలు చేరుకొని, తరువాత ఎన్నికలకు వెళ్లాలన్న పరిమితమైన లక్షాలతో ఉండడం వల్ల ఇటువంటి భారీ సమయం పట్టే కార్యక్రమాల పట్ల ప్రభుత్వాలు ఈ రాష్ట్రంలోనే కాదు ఏ రాష్ట్రంలో కూడా ఇటువంటి వాటిని టేకప్ చేయలేదు. ఈ రికార్డ్స్ అప్‌గ్రెడేషన్ రాష్ట్రంలో సరిగా జరగలేదు. వంద సంవత్సరాల క్రితం రికార్డ్స్ చాలా గ్రామాల్లో తుప్పు పట్టి పోయాయి. వెతికితే కూడా చాలా చోట్ల దొరకడం లేదు. సభ్యులు జయప్రకాష్ నారాయణ్ గారు చెప్పింది ఒక పాయింట్. మన దగ్గర ఉన్న రిజిస్ట్రేషన్ చట్టం ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకొంటారు. కానీ ఆ టైటిల్‌పై గ్యారెంటీ ఉండదు. గ్రామాల్లోని వారు రిజిస్ట్రేషన్ జరిగింది కాబట్టి, ఆ టైటిల్ ట్రాన్స్‌ఫర్ అయిందని అనుకొంటారు. రిజిస్ట్రేషన్ చేసిన వారికి టైటిల్ ఉందా లేదా తేలని అయోమయ పరిస్థితి ప్రస్తుత విధనంలో ఉంది. టైమ్ టు టైమ్ ఒకసారి సర్వే చేసిన తరువాత, అప్‌డేషన్ అన్నది ఒక సమస్యై కూర్చొంది. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని ఒక న్యూ కాన్‌సెప్ట్‌ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎగ్జామిన్ చేసి 2005వ సంవత్సరంలో ఒక ప్రయత్నాన్ని ప్రారంభించింది. దానికి 'భూ భారతి' అని పేరు పెట్టాము. దీని ఆబ్జెక్టీవ్ ఏమంటే creation of registers of conclusive titles of every type of land, namely, rural, urban, agricultural, residential, commercial and industrial lands, to provide absolute title security. దీంట్లో ఈ కన్‌క్లూజీవ్ టైటిల్ అనేది... ఒకసారి రిజిస్ట్రేషన్ అయితే, తప్పనిసరిగా టైటిల్ ట్రాన్స్‌ఫర్ అయ్యే ఒక మెయిన్ ఆబ్జక్టీవ్ కోసం ఈ కాన్‌సెప్ట్‌ని మనం మన రాష్ట్రంలో తీసుకోవడం జరిగింది. రెండవది, creation of integrated records in digital format consisting of textual and graphical information pertaining to all land holdings. అన్నిటికి సంబంధించినవి.. గ్రాఫికల్లీ ఇటువంటి ఇన్‌ఫర్మేషన్‌ని తీసిపెట్టడం. అంటే, ఆటో అప్‌డేషన్. ఒకసారి ఈ కాన్‌సెప్ట్ రాష్ట్ర మంతా పూర్తి చేయగల్గితే, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నుండి చీఫ్ కమీషనర్ కార్యాలయం వరకు, ఒకసారి రిజిస్ట్రేషన్ జరిగితే అన్ని రికార్డ్స్‌లో అప్‌డేషన్ అయ్యే సిస్టమ్ ఈ కాన్‌సెప్ట్‌లో ఉంది. ట్రాన్స్‌పరెన్ట్ పద్ధతి దీంట్లో ఉంది. Self sustained system. ఒకసారి దీంట్లో ఇంటిగ్రేట్ అయిపోతే, ఆపరేషన్‌లోకి వస్తే, దానంతటదే అది నిధులను సేకరించి, సెక్యూర్ చేసుకొని నిలబడగల్గినటువంటి కాన్‌సెప్ట్‌లో చేస్తున్నాం. ఇంకా చాలా ఆబ్జక్టీవ్‌లు ఉన్నాయి. సభ్యులు చాలా కాలం పడుతోందని అంటున్నారు. దేశంలోనే ఇటువంటి ప్రయత్నాన్ని ఎవరూ చేయడం లేదు. తొలుత మనం ప్రారంభించాము. మనం చేసిన తరువాత ఒకటి, రెండు సార్లు ప్లానింగ్ కమీషన్ వారు వచ్చినప్పుడు, ప్రధానమంత్రి గారు వచ్చినప్పుడు దీనికి సంబంధించిన పూర్తి వివరాలు చెప్పినప్పుడు, దేశంలో దీన్ని ఇప్పుడు ప్రారంభించారు. దీంట్లో మనం సక్సెస్ అయితే, దేశం అంతా దీన్ని అమలు చేసేటటువంటి ఒక ఆదర్శ ప్రాయమైన ప్రాజెక్టు ఇది. ఇది అంత సులువైన పని కాదు. వంద సంవత్సరాల నుండి ఎవరూ సర్వేకి పూనుకోలేదంటే కారణం అదే. ఈ రాష్ట్రంలో సమగ్రమైన సర్వే నిర్వహించడమంటే సాధారణమైన విషయం కాదు. ఒక జిల్లాలోనే ఇంత కాలమైతే, మొత్తం రాష్ట్రంలో ఎంత సమయం పడుతుందో మీ అందరికీ తెలుసు. ఇది ఒక పైలెట్ ప్రాజెక్టు. ఇది సెక్సెసై దీనికి కావాల్సిన లెజిస్లేషన్ అంతా మనం తెస్తే, మిగతా రాష్ట్రాల్లో తేవడం అంత కష్టమేమీ కాదు. పైలెట్ ప్రాజెక్టులో చాలా రకాలైన

ఇబ్బందులు ఉన్నాయి. శ్రీనివాస్‌రెడ్డి గారు చెప్పినట్లు తగవులు పెట్టినట్లు చెప్పడం సరికాదు. ఈ పైలెట్ ప్రాజెక్టు ద్వారా వచ్చిన రిజల్ట్స్ చాలా ఎంకరేజింగ్‌గా ఉన్నాయి. నిజామాబాద్ జిల్లాలో 922 గ్రామాల్లో 8,79,792 వ్యవసాయ ప్రాంతాలను 13,83,537 ప్రాంతాలను ఇప్పటి వరకు సర్వేచేయడం జరిగింది. 922 గ్రామాల్లో చేసిన డ్రాఫ్ట్ మ్యాప్స్‌కి సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉన్నాయా అని అడిగినప్పుడు, మొత్తం 11149 అభ్యంతరాలు వచ్చాయి. పర్సంటేజీ వైజ్‌గా చూస్తే అది 1.27 శాతం మాత్రమే. ఇది మ్యాన్యువల్ పద్ధతిలో చేసినా ఏ విధంగా చేసినా ఇంతకంటే ఎక్కువే వస్తుంది తప్ప ఇది అబ్జక్షనబుల్ కాదన్నది నా అభిప్రాయం. 564 గ్రామాలకు సంబంధించిన రికార్డ్స్ ఈ ఏజన్సీల నుండి మనకు వచ్చాయి. భూ భారతి ఆఫీస్‌లో ఈ రికార్డ్స్‌ని పరిశీలించి జిల్లాల్లో 23 వెరిఫికేషన్ టీమ్స్‌ని ఇప్పటివరకు ఏర్పాటు చేసింది. ఒక టీమ్‌లో డెప్యూటీ తహశీల్దార్, ఒక సర్వేయర్, ఒక డీమార్కేటర్, ఒక వి.ఆర్.ఓ. ఉంటారు. ఇప్పటి వరకు సర్వే అండ్ బౌండరీస్ యాక్ట్ క్రింద 365 గ్రామాలను వీరు చేయడం జరుగుతుంది. ఈ రోజు సమస్య ఎక్కడ వచ్చిందంటే, ఇంతవరకు వ్యవసాయ ప్రాంతాలనే సర్వే చేయడం తప్ప ఈ విలేజ్ సైట్స్ అని ఇంతవరకు ఎక్కడా మనకు లేదు. కానీ ఈ ప్రాజెక్టులో ఈ కాన్‌సెప్ట్‌లో అన్ని విలేజస్ చేయాలన్నది కూడా ఇందులో నిర్ధేశించాము. కాబట్టి ఈ విలేజ్ సర్వే మెథడాలజీ చేసినప్పుడు కొన్ని టెక్నికల్ ఇబ్బందులు వచ్చాయి. వాటిని అధిగమించడానికి దానికి కావాల్సిన నిర్ణయాలన్నీ తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. ఈ ప్రాజెక్టుని మొత్తం రాష్ట్రమంతటా చేయడానికి గాను 1556కోట్లు ఖర్చౌవుతందని అంచనా వేయడం జరిగింది. ఈ కాస్ట్ టైమ్ టు టైమ్ మారుతుంటుంది. పెరుగుతున్న రేట్లు, ప్రాజెక్టు అమలు చేస్తున్నప్పుడు మొదట వచ్చిన వారు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వారు ఎక్స్‌పెక్ట్ చేయనటువంటి విషయాలు చాలా వచ్చాయి. అర్బన్ సైట్స్ ఏరియాల్ ఫొటోగ్రాఫ్స్ ద్వారా చేస్తామంటే కొంత కన్‌ఫ్యూజన్ వచ్చింది. ఏరియల్ ఫోటోస్ తీసినప్పుడు, మీద ఉన్న టాప్ వస్తుంది. కానీ క్రింద ఉన్న వివరాల్లో అక్యురసీ రాకపోతే దానికి సంబంధించిన సమస్యలు వచ్చాయి. పైలెట్ ప్రాజెక్టు కాబట్టి ఇటువంటి సమస్యలన్నింటిని అధిగమించడానికి ఒక్కొక్కటి చేస్తున్నాం. రాష్ట్రం మొత్తం మీద టైమ్ టు టైమ్ చేస్తుంటే రేట్స్ మారవచ్చు. ప్రాజెక్టు కాస్ట్ పెరగవచ్చు. కేంద్ర ప్రభుత్వం కూడా దీనికోసం చాలా ప్రయత్నాలు చేస్తోంది. దీనికి గాను యూనిఫామ్‌గా ఒక లా తీసుకురావాలని వారు ప్రయత్నం చేస్తున్నారు. ఆరు సెంట్రల్ యాక్టులను కూడా మనం అమెండ్ చేయాల్సిన పరిస్థితి ఉంది. సమగ్రమైన చట్టం చేయడం చాలా శ్రమతో కూడుకొంది. ప్రభుత్వానికి ఒక డ్రాఫ్ట్ అందింది. దాన్ని లా డిపార్ట్‌మెంట్ వారు కూర్చొని చర్చించి అడ్వకేట్ జనరల్ వార్కి పంపించడం జరిగింది. In the mean time గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఒక డ్రాఫ్ట్ ప్లాన్ తయారుచేయడానికి, ఒక కమిటీని కాన్‌స్టిట్యూట్ చేసింది. యూనిఫామ్‌గా దేశమంతా సెంట్రల్ టైటిల్ కి సంబంధించి ఒకటి వస్తే, మనకు సులభమౌతుంది. అమెండ్‌మెంట్స్ కోరుతూ ప్రెసిడెంట్ అసెంట్‌కి పంపించినప్పుడు ఇవన్నీ ఈజీగా జరగడానికి మనకు అవకాశం ఉంటుంది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా చర్యకు కూడా వెయిట్ చేస్తున్నాము. ఇది సక్సెస్‌ఫుల్ గానే జరుగుతోంది. దీని విషయంలో ఎవరికీ అబ్జక్షన్స్ ఉండాల్సిన అవసరం లేదని కోరుతున్నాను. ఈ ప్రయత్నం విజయవంతం కావాలని ప్రభుత్వం పట్టుదలతో ఉంది. ఒక వేళ కన్‌క్లూజీవ్ టైటిల్ సాధ్యం కాదని వస్తే, మనకున్న సర్వే అండ్ బౌండరీస్ యాక్ట్ క్రింద చేసిన టైటిల్ ఎంక్వైరీని అప్‌డేట్ చేస్తుకొనే అవకాశం ఉంటుంది.

మ. 12.20

ఒక వేళ ఏదైనా పరిస్థితులలో దేశ వ్యాప్తంగా గానీ, మన వల్ల గాని, టెక్నికల్‌గా గాని, యింకొక రకంగా గాని ఫెయిల్ అయితే కూడా, మనం చేసిన ప్రయత్నం వృధా అవుతుంది. 90 శాతం మనం చేసిన

ప్రయత్నం మనం మాన్యువల్‌గా యిప్పుడున్నటువంటి చట్టాలలో అప్‌గ్రేడేషన్ చేసుకోవడం కోసం అవకాశం వుంటుంది కాబట్టి ఈ ప్రయత్నం చేయాలి. దీనికి సమయం పడుతుంది. కొంత ఓపికతో వుండాలి. వెంటనే అయిపోయే కార్యక్రమం కాదు. అందుకే ఈ విషయమై ప్రయత్నం చేయడానికి కుడా 100 సంవత్సరాల నుంచీ ఎవరూ సాహసించలేదు. మనం చేస్తున్నాం . ఈ ప్రయత్నం సక్సెస్ అవుతుందని భావిస్తున్నాను. సక్సెస్ అవ్వాలని కోరుతున్నాను. ఏదైనా స్పెసిఫిక్‌గా వుంటే రాయించండి. ఏవైనా ఆరోపణలు వుంటే, ఫలానా దగ్గర వున్నాయని స్పెసిఫిక్‌గా వుంటే చెప్పండి. ఫలానా దగ్గర అన్ నెసెసరీ ఎక్స్‌పెండిచర్ జరిగింది, దుర్వినియోగం జరిగింది అని చెబితే ఎంక్వయిరీ చేయించడం జరుగుతుంది. అలాంటి చోట ఎవరైనా బాధపెడితే, అలాంటి చోట్ల కారకులైన వారిపై చట్టపరమైన చర్యలునిబంధనల ప్రకారం తీసుకుంటాము.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్: అధ్యక్షా, మంత్రి గారి సమాధానం వింటే అసలు మంత్రి గారికి ఈ అంశంపె స్పష్టత, అవగాహన వుందా లేదాన్నది అర్థం కావడం లేదు. మంత్రి గారు ఏం చెబుతున్నారంటే దేశంలోనే దీనిని ఆదర్శవంతంగా తీసుకున్నామని. సంతోషం, అధ్యక్షా, 2005 సంవత్సరంలో దీనిని పైలెట్ ప్రాజెక్టుకింద దీనిని తీసుకున్నామని మంత్రి గారు అన్నారు. మరి మనం యిప్పుడు 2010 సంవత్సరంలో వున్నాము. మీరు ఈ ప్రాజెక్టును తీసుకుని 5 సంవత్సరాల కాలం అయింది. మరి మీరు నిజామాబాదులో తీసుకున్న ఈ పైలెట్ ప్రాజెక్టును పూర్తి చేయడానికి యింకా ఎంత కాలం పడ్తుంది? ఆ విషయాన్ని స్పష్టతతో చెప్పవలసిన అవసరం వుంది. మంత్రి గారు యింకా ఈ విషయం పరిశీలనలోనే వుందన్నారు. మీరు చెప్పిన ప్రకారం 13.83 లక్షల *పైచిలుకు వ్యవసాయ ప్రాంతాలను సర్వే చేస్తే , 8.77 లక్షల వ్యవసాయ ప్రాంతాలకు మాత్రమే మ్యాప్స్ తయారు చేశామన్నారు. దీనిలో కూడా కొన్ని కంప్లైంట్స్ వచ్చాయి. నిజామాబాద్ రైతుల నుంచి* కొన్ని అబ్జెక్షన్సు వచ్చాయి. మరి వాటన్నింటినీ పరిగణనలోకి తీసుకుని , మొత్తం జిల్లాకు సంబంధించి ఈప్రాజెక్టుకు సంబంధించి విషయాలను పూర్తి చేయడానికి మీకు యింకా ఎంత కాలం కనపడుతుందో సభకు తెలియజేయవలసిన అవసరం మంత్రి గారికి ఎంతైనా వుంది.

మంత్రి గారిని మరో విషయం అడుగుతున్నాను. 2005 వ సంవత్సరంలో ఈ ప్రాజెక్టును ప్రారంభించినపుడు ఎంత అవుతుందని అంచనా వేశారు? 5 సంవత్సరాల తర్వాత అంచనాలు ఏ విధంగా పెరిగాయో మంత్రి గారు చెప్పాలి.

మూడవ ప్రశ్న. మంత్రిగారే చెబుతున్నారు. అసలు ఈ నిజామా బాద్ జిల్లాల్లోనే ఈ పైలెట్ ప్రాజెక్టు మీకు విజయవంతం కాకుండా వుంటే, రాష్ట్ర వ్యాప్తంగా మీకు రూ 1516 కోట్ల దాకా అవసరమవుతాయని అంచనాఎలా వేశారు? దీనికి మీరు టెండర్సు పిలిచారని మాకున్న సమాచారం . మేం అడిగేది ఈ జిల్లాలో ఈ పైలెట్ ప్రాజెక్టు విజయవంతం కానప్పుడు ఏ విధంగా రాష్ట్ర వ్యాప్తంగా రూ. 1556 కోట్లు అవసరం అవుతాయని అంచనా అని, అది ఎంతైనా పెరగవచ్చునని వారు ఎలా చెబుతున్నారు? అసలు రాష్ట్ర వ్యాప్తంగా టెండర్సు పిలవ వలసిన అవసరం ఏమిటి? ఈ విషయాలపై ఖచ్చితమైన సమాచారం కావాలి. అసలు పైలెట్ ప్రాజెక్టు ఖచ్చితంగా ఎంత వరకూ విజయవంతం అయింది? రైతులకు అది ఎంతవరకూ ఉపయోగపడుతుంది? ఒక డీటెయిల్డు స్టడీ జరిగిన తర్వాత దీనిని మీరు రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తే బాగుంటుంది. అలా కాకుండా, 5 సంవత్సరాలలో నిజామాబాద్ లోని పైలెట్ ప్రాజెక్టుని మీరు అమలు చేయలేని పరిస్థితి వస్తే, రాష్ట్రం అంతటా రూ. 100 కోట్లకు టెండర్సు పిలుస్తామనడం , చేస్తామనడం కరెక్టు కాదు. మంత్రి గారు ఈ విషయాలపై స్పష్టమైన సమాధానాలు చెప్పాలని మీ ద్వారా డిమాండు చేస్తున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాద్ రావు : అధ్యక్షా, నరేంద్ర మాట్లాడినప్పుడు క్యాజువల్‌గా ఏ సమాచారమూ లేదు. అతను మంత్రి గారికి ఇదిలేదని, ఏమీ తెలియదని రిమార్కులు పాస్ చేయడం తప్పు. పాసింగ్ రిమార్క్సు, డీగ్రేడ్ చేసే పద్ధతి , అలా మాట్లాడటం తప్పు. మీకు తెలిసిందేమిటి? ఒక 5సంవత్సరాలుగా మేం దీని మీద పెద్ద ఎత్తున కృషి చేస్తున్నాము. అలాంటప్పుడు ఈ విధంగా డీగ్రేడ్ చేసేటువంటి మాటలకు మాట్లాడ వద్దని నేను కోరుతున్నాను. ఎప్పుడూ అలా మాట్లాడటం మీకు మంచిది కాదు. ఈ విషయాన్ని నేను మొదటి నుంచీ చెబుతూనే వున్నాను. మీరే పెద్ద తెలివైన వాళ్లు, మేము అమాయకులం అన్నట్లు అంటున్నారు.

సార్, ఒక ప్రాజెక్టు తయారు చేసినప్పుడు అంచనాలు ఎప్పుడైనా పైలెట్ ప్రాజెక్టుకు ఎక్స్‌పెండిచర్ వస్తే దాని ప్రకారం మిగతా ఎక్స్‌టెంట్‌ని బట్టి సుమారుగా ఒక ఎక్స్‌పెండిచర్ వస్తుంది. అది యింత వుంటుందని ముందుగా స్పష్టంగా చెప్పలేము. పైలెట్ ప్రాజెక్ట్ పూర్తి అయితే , దాని తర్వాత చాలా క్లారిటీ వస్తుంది. టైటిల్‌కి బట్టి చాలా పెద్ద ఎక్స్‌సర్‌సైజ్ చేయాలి. 6 చట్టాలున్నాయి. అది కూడా మన చట్టం కాదు. కేంద్ర ప్రభుత్వ చట్టాలు. వాటిని అమెండ్ చేయవలసిన అవసరర వుంది . అందుచేత వాటిలో చాలా యిబ్బందులు వస్తున్నాయి. వాటన్నింటికి సంబంధించి కేంద్ర ప్రభుత్వమే ఒక యూనిఫార్మ్ చట్టం తీసుకు రావడానికి ప్రయత్నం చేస్తున్నది. అది అయితే మనకు పరిస్థితి సులభం అవుతుంది. అయినా సరే మేం ఎందుకు ప్రయత్నం చేస్తున్నామంటే , ఎందుకు కొనసాగిస్తున్నామంటే, ఒక వేళ ఈ కాన్సెస్ట్‌లో ఏ పరిస్థితిలో అయినా యిబ్బందులు వస్తే డ్రాప్ చేసుకున్నా, ఇతరత్రా ఈ కంక్లూజివ్ టైటిల్ యివ్వలేని పరిస్థితి వచ్చినా కూడా, మనకు ఈ సమగ్రమైన సర్వే అవసరం వుంది కనుక దీనిని ముందుకు సాగించాలన్న నిర్ణయాన్ని ప్రభుత్వ తీసుకుంది.

ఒక జిల్లాకే 5 సంవత్సరాలు పట్టింది అంటున్నారు. ఎన్ని సంవత్సరాలు అయినా పట్టనీయండి. ఒక జిల్లా పూర్తయితే యిది మొత్తం దేశానికి టేకప్ చేయడానికి అవకాశం వస్తుంది. పైలెట్ ప్రాజెక్టు రిజల్ట్ వచ్చిన తర్వాత మిగతా వాటికి ఈజీగా అడాప్ట్ చేయడానికి, ఎక్కువ కంపెనీలకు ఎలవ్ చేయడానికి అవకాశం వుంటుంది.

మిగతా 5 జిల్లాలకు యిలాంటి పని చేయాలని అప్పచెప్పినప్పుడు టెక్నికల్‌గా హైకోర్టు దానిని స్క్వాష్ చేస్తూ కొన్ని డైరెక్షన్సు యిచ్చింది. ప్రభుత్వానికి డిపార్ట్‌మెంట్ నుంచి రిపోర్టు అందింది తేది. 06.02.2010 న. దీని మీద ఆల్టర్నేటివ్ ప్రపోజల్స్‌తో రమ్మని చెప్పి గవర్నమెంట్ డిపార్ట్‌మెంట్‌ని కోరింది. ఆ ప్రపోజల్ వచ్చిన వెంటనే ఫస్ట్ ఫేజ్‌లో వున్నటువంటి ఇతర 5 జిల్లాలూ ప్రతి రీజనుకూ తీసుకున్న రెండేసి జిల్లాలకూ యిది ఎక్స్‌టెండ్ చేయడానికి గాను నిర్ణయాలను ప్రభుత్వం తీసుకుంటుంది. దీనిని కొనసాగిస్తాము. కన్‌క్లూజివ్ టైటిల్ ఫైనల్‌గా యివ్వడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఒక వేళ కన్‌క్లూజివ్ టైటిల్ యిచ్చేటువంటి లెజిస్లేషన్ మనం తేలేకపోయినా, టెక్నికల్‌గా యిబ్బందులు వచ్చినా కూడా, రాష్ట్రమంతా మాత్రం సర్వే చేసే ప్రక్రియను మాత్రం ఎన్నిసంవత్సరాలు అయినా కంప్లీట్ చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది.

## అర్జీల సమర్పణ

డా. ఎస్ శైలజానాథ్ (శింగనమల): అధ్యక్షా, మీ ద్వారా ప్రభుత్వానికి ఒక విషయం తెలియజేస్తున్నాను. మీకు కూడా తెలుసు అసెంబ్లీ శాసన సభ్యులతో హెచ్.ఐ.వి.పై ఒక ఫోరం కూడా పని చేస్తున్నదని. అక్కడకు వెళ్లినప్పుడు ఒకటి రెండు ఇంపార్టెంట్ పాయింట్సును అక్కడ హెచ్ఐవి పాజిటివ్ వారు చెప్పడం జరిగింది. వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకు రావడం చాలా ప్రధానమైందిగా నేను భావించాను. అందువల్ల దానిని తమకు పంపిస్తున్నాను అధ్యక్షా.

ప్రధానంగా ఒక పేషెంట్ అన్ మారీడ్‌గా వుండి ఈ హెచ్ఐవి పాజిటివ్‌గా వుండటం ,జరిగింది. వాళ్లు తమకు కూడా పెళ్లి చేసుకునే హక్కు వుంది కదా, దానిని కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వానికి వుందనీ మాట్లాడుతూ, ప్రభుత్వంలో ఆల్‌రెడీ పని చేస్తున్న హెచ్ఐవి పాజిటివ్ డెట్ నోట్ ద్వారా ఒక మ్యారేజ్ బ్యూరో ఏర్పాటు చేసి , దాని ద్వారా అలాంటి వారికి ఒక ఫ్యామిలీ ఏర్పడే అవకాశం వుందనే ఉద్దేశ్యంతో వాళ్లు చెప్పారు. అలాగే ఆర్‌టిసి బస్ పాస్‌లు ఆ సెంటర్సుకు కావాలనేటువంటి రెండు చిన్న కోరికలను వారు కోరారు. అలాగే వారికి రేషన్ కార్డులు, రొటీన్ డయట్ కూడా వారికి ప్రత్యేకంగా కేటాయించాలని కోరారు. ఇంకా......

మిస్టర్ స్పీకర్ : నాకు పంపించండి.

డా. ఎస్ శైలజానాథ్ : దయచేసి మీ ద్వారా దీనిని ప్రభుత్వానికి పం పిస్తున్నాను. ప్రభుత్వం పాజిటివ్‌గా రెస్పాండ్ కావాలని కోరుతున్నాను. ప్ర ప్రథమంగా హెచ్ఐవి పాజిటివ్ పేషెంట్సుకు రూ. 200 పెన్షన్ యిచ్చే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి గారు తీసుకున్నామని చెప్పినందుకు వారికి , ప్రభుత్వానికి నేను ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

( పిటిషన్‌ను సభాపతి గారికి అందజేశారు. )

## ఒక రోజు అంతర్జాతీయ క్రికెట్ పోటీలో రెండు వందల పరుగులు సాధించిన సచిన్ టెండూల్కర్‌కు అభినందనల గురించి

డా. కె. రోశయ్య : అధ్యక్షా, ప్రపంచ క్రికెట్ చరిత్రలో ' సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు ల మన సచిన్ టెండూల్కర్ ఒక రోజు అంతర్జాతీయ క్రికెట్ పోటీలో డబుల్ సెంచరీ చేయడం, ప్రపంచంలో మొదటి బ్యాట్స్‌మెన్ ' ఇలాంటి రికార్డును సాధించడం' .

39 సంవత్సరాల అంతర్జాతీయ క్రికెట్ పోటీలలో ఏ బ్యాట్స్‌మెన్ కూడా ఇలాంటి రికార్డును సాధించలేదు. సచిన్ ఒక రోజు అంతర్జాతీయ క్రికెట్ పోటీలో 46 సెంచరీలూ, మరియు టెస్ట్ మ్యాచెస్‌లో 47సెంచరీలూ సాధించారు. ఈ అత్యధిక స్కోర్‌ను ఏ బ్యాట్స్‌మెనూ యింతవరకూ ప్రపంచంలో సాధించలేదు. 17 వేలకు పైగా పరుగులను ఒక రోజు అంతర్జాతీయ పోటీలలో వారు చేశారు. 13 వేల పరుగులను టెస్ట్ మ్యాచ్‌లలో చేశారు. ఈ రికార్డు ప్రపంచంలో ఇంతవరకూ ఎవరూ సాధించనటువంటి గొప్ప రికార్డు. వారు భారత దేశానికి గొప్ప కీర్తిని తీసుకు వచ్చారు. భవిష్యత్తులో కూడా యిలాంటి కీర్తి ప్రతిష్ఠలను ప్రపంచ క్రికెట్ పోటీలలో తీసుకు రావాలని మనమందరం కూడా ఆశిస్తున్నాము. ఈ సందర్భంగా శ్రీ సచిన్ టెండూల్కర్‌ను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఇంకా చాలా సంవత్సరాలు క్రికెట్ ఆటలో రాణిస్తూ, మంచి

పేరు తీసుకు రావాలని అభిలషిస్తున్నాను. అధ్యక్షా, ఈ తీర్మానాన్ని సభ ఏకగ్రీవంగా అంగీకరించి ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

మ.12.30

శ్రీ నారా చంద్రబాబునాయుడు: ముఖ్యమంత్రిగారు ప్రతిపాదించిన ఈ తీర్మానాన్ని పూర్తిగా బలపరుస్తున్నాను. ఇది ఒక చరిత్ర. నాలుగు దశాబ్దాల One Day Matches ప్రస్థానంలో మొట్టమొదటిసారిగా 147 బంతులలో 24 ఫోర్లు, 3 సిక్సర్‌లతో 200 రన్స్ కొట్టి తనకు ఎవరూ సాటిలేరని సచిన్ ప్రూవ్ చేసుకున్నారు. 37 సంవత్సరాల వయసులోకూడా 20 సంవత్సరాల కుర్రాడిలాగా ఆడి అతనికి అతనే సాటి అని ప్రూవ్ చేసుకున్నారు. భారతదేశం గర్వించదగిన వ్యక్తి సచిన్. వారిని మనందరం అభినందించాలి. శాశ్వతంగా వారు ఒక స్ఫూర్తిగా ఉండి తాను నెలకొల్పిన రికార్డ్‌ను తానే బ్రద్దలుకొట్టే ఆత్మవిశ్వాసం ఇవ్వాలని కోరుతున్నాను. అటువంటి వ్యక్తిని మనందరం మనస్ఫూర్తిగా అభినందిస్తూ ఈ తీర్మానాన్ని ఈ హౌస్ ఏకగ్రీవంగా బలపరచాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: ఈరోజు మనందరి తరపున, హౌస్ తరపున సచిన్ టెండుల్కర్‌ను అభినందిస్తూ ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టాము. 200 రన్స్‌తో వారు One Day Matches ప్రపంచ రికార్డ్ నెలకొల్పారు. ఇన్ని రోజుల One Day Matchesలో ఇది ఒక రికార్డ్. భారతీయులందరూ గర్వించేవిధంగా వారు రాణిస్తున్నారు. దీనికి మనందరం హర్షిస్తున్నాము. అతి చిన్న వయసులోనే క్రికెటర్‌గా దేశం తరపున ఆడటం మొదలుపెట్టారు. చిన్న వయసులోనే స్పోర్ట్స్‌లో వచ్చే ఆటగాళ్లు ఇంట్రెస్ట్ కోల్పోయే అవకాశం ఉన్నది. స్పోర్ట్స్ పరిభాషలో దీనినే 'బర్నౌట్' అంటారు. క్రికెట్‌లోకాని, టెన్నిస్‌లోకాని ఇతర ఆటలలోకాని ఇది ఉంటుంది. అటువంటిది లేకుండా తన ప్రపంచమే క్రికెట్ అనేవిధంగా పూర్తిగా కష్టపడి ఒక రోల్ మోడల్‌గా, దేశానికి, ప్రపంచానికి ఒక రోల్ మోడల్‌గా ప్రవర్తనలో కూడా ఎదిగారు. క్రికెట్ అంటే జంటిల్మన్స్ గేమ్. ప్రవర్తనలో కూడా ఆదర్శవంతంగా ఎదిగి ఈ ప్రపంచ రికార్డ్ సృష్టించారు. ఈ సభ తరుపునుండి వారికి శుభాకాంక్షలు తెలియచేస్తూ ఇంకా ఎక్కువగా వారు రాణించాలని, మన దేశం తరపున ఇంకా ఎక్కువ సంవత్సరాలు ఆడాలని కోరుకుందాము.

The House is adjourned for 10 minutes for Tea Break.

(The House then adjourned at 12.34 pm for Tea Break.)

మ.12.50

(The House met at 12.50 p.m. with the Hon'ble, Deputy Speaker in the Chair)

MR.DEPUTY SPEAKER: Papers included in the agenda are deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షములో ఉంచిన పత్రము

1. "A copy of the 22nd Annual Report of the Andhra Pradesh Beverages Corporation Limited for the year 2008-2009, as required under Section 619 [3] of the Companies Act, 1956.

## ప్రభుత్వ బిల్లు

## 2010, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల (సవరణ) బిల్లు

(ప్రవేశపెట్టబడినది)

SRI ANAM RAMNARAYANA REDDY (Minister for Municipal Administration and Urban Development): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2010."

MR.DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2010."

(PAUSE)

The motion was adopted and the Bill was introduced.

## సభా కార్యక్రమము

## ముస్లిం మైనారిటీలకు ప్రతిపాదించిన 4% రిజర్వేషన్లపై లఘుచర్చ సందర్భంలో అడ్వకేటు జనరల్ హాజరీ గురించి (కొనసాగింపు)

(INTERRUPTIONS FROM TDP MEMBERS )

MR.DEPUTY SPEAKER: Government will make a Statement. I will have it verified. I will get back to you.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, మేము బిఏసీలో చాలా స్పష్టంగా ప్రైస్ రైస్ ఇస్యూ గురించి టేకప్ చేయాలని మాట్లాడుతున్నప్పుడు దానికంటే ముందుగా ముస్లిం మైనారిటీలకు నాలుగు శాతం రిజర్వేషన్ల అంశం చాలా ఇంపార్టెంటు కాబట్టి దానిపైన డిస్కషన్ చేపడతామని ఒప్పుకోవడం జరిగింది. ఇంతవరకు అది రావడం లేదు. నిన్న కూడా మేము మరియు అక్బరుద్దీన్ ఒవైసీ గారు కూడా ఒక సజెషన్ ఇచ్చాము. ఏమంటే, ఈ హౌస్‌కు అడ్వకేట్ జనరల్‌ను ఆ విషయంపై పిలిపించి మాట్లాడాలని. ఎందుకంటే, ఈ రిజర్వేషన్ల అంశాన్ని మూడుసార్లు కోర్టులు కొట్టివేయడం జరిగింది. నాలుగవ సారి కొట్టి వేయకుండా వుండే విధంగా అన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం వుంది. అందుకుగాను అడ్వకేట్ జనరల్ గారిని ఈ హౌస్‌కు పిలిపించాల్సిన అవసరముంది. స్పీకర్ గారు దానిపై అనౌన్స్ చేస్తామన్నారు. అందుకే మిమ్మల్ని కోరుతున్నాము. వారిని ఎప్పుడు పిలిపిస్తారో ఒక టైం పెట్టాలి.

MR.DEPUTY SPEAKER: I will do that. I will take care of that. I will get back to you.

## సభా కార్యక్రమము

## బడ్జెట్‌పై చర్చ సమయంలో ముఖ్యమంత్రి హాజరీ గురించి

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి (వనపర్తి): అధ్యక్షా, బడ్జెట్‌పై డిస్కషన్ జరుగుతున్న సందర్భంలో ముఖ్యమంత్రి గారు ఇక్కడ వుంటే బాగుండేది.

MR.DEPUTY SPEAKER: Ministers are there.

SRI ANAM RAMNARAYANA REDDY: It is a collective responsibility Sir.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి : మా ప్రాబ్లం ఏమంటే, I will get back to you అన్నప్పుడల్లా కన్వీనియెంట్‌గా సభ వాయిదా పడుతుంది. అప్పుడు మీరు మా వైపు చూడరని మా భయం.

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు (నగరి): బడ్జెట్ డిస్కషన్‌లో ప్రధాన ప్రతిపక్షం మాట్లాడుతున్నప్పుడు ప్రభుత్వానికి బాధ్యత లేకపోతే ఎట్లా అధ్యక్షా?

MR.DEPUTY SPEAKER: Your suggestion is well taken. Please do not make it an issue.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి(పురపాలకశాఖమంత్రి): క్యాబినెట్ మినిస్టర్లు అందరూ వున్నారండీ. సంబంధిత మంత్రులందరూ వారి శాఖకు సంబంధించిన విషయాలన్నీ నోట్ చేసుకుంటారు. వారు లేవనెత్తిన అన్ని అంశాలపై ముఖ్యమంత్రి గారు రిప్లై ఇవ్వడం జరుగుతుంది. గౌరవ సభ్యులు ముద్దు కృష్ణమ నాయుడి గారికి ఇవి తెలియనివి కావు, వారు సీనియర్ సభ్యులు.

## 2010-2011 సంవత్సరపు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) పై సాధారణ చర్చ

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి : అధ్యక్షా, రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఆర్థిక మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తూ, బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగింది. ఈ బడ్జెట్‌కు సంబంధించి పోయినసారి బడ్జెట్‌కు, ఇప్పటికీ తేడా చూస్తే అప్పటి ముఖ్యమంత్రి గారు దురదృష్టవశాత్తూ ప్రమాదంలో దివంగతులయ్యారు. అప్పుడు ఉభయసభలనుద్దేశించి ప్రసంగించిన గవర్నర్ గారు అనివార్యమై ఈ రాష్ట్రాన్ని వదిలిపెట్టారు. ఇంకొక దురదృష్టమేమంటే, అసెంబ్లీలో ఎప్పుడూ మీ పక్కన నిల్చుండే హసన్ అలీ ఈ సెషన్‌లోనే చనిపోవడం చాలా బాధాకరం. నేను మొదటిసారి శాసనసభ్యుడిగా ఇక్కడికి వచ్చినప్పుడు, ఇక్కడి వ్యవహారం తెలుసుకునే క్రమంలో శాసనసభ రూల్స్, ప్రొసీజర్స్ మరియు పాటించవలసిన గౌరవ మర్యాదలకు సంబంధించి కొత్త సభ్యులు తెలుసుకునే క్రమంలో నేను అతని దగ్గర మాట్లాడినప్పుడు తన అనుభవాలన్నీ నాకు చెప్పడం జరిగింది. ఇంకా ఏడు సంవత్సరాల సర్వీసు వుండగానే చనిపోయినట్లు మేము చదివాము. ఆయన చనిపోయారు కాబట్టి, ఆయన కుటుంబాన్ని ఆదుకునే చర్యలను తీసుకోవాలని ఒక సూచన చేస్తున్నాను.

మామూలుగా బడ్జెట్ గురించి మాట్లాడాలంటే బయట ఏం పన్నులేస్తారో, ఏం నిర్ణయిస్తారోనని ఒక భయం, ఒక ఆందోళన వుంటుంది. అది ఒకప్పుడు. కానీ, ఇప్పుడు బడ్జెట్ అంటే ఏ టెన్షన్ లేదు, అటెన్షన్ లేదు. పన్నులు వేసే పరిస్థితిని పన్నులు లేని బడ్జెట్‌గా చూపించుకోవడానికి బడ్జెట్ ప్రతిపాదనల కంటే ముందే వేయవలసిన పన్నులన్నింటినీ వేసేస్తున్నారు. మన రాష్ట్రంలో విచిత్రమైన, ప్రత్యేకమైన పరిస్థితులున్నాయి. ప్రజలు మాత్రం ఉద్యమాల్లో వున్నారు. ప్రభుత్వం మాత్రం ప్రజల మీద పన్నుల మోత మోగించింది. ఏ అంశం తీసుకున్నా కేంద్రంలో కాని, రాష్ట్రంలో కాని ఆర్థిక మంత్రులు ప్రతివ్యక్తి జేబులో చేయి పెట్టారు. ఎవర్నీ వదిలిపెట్టలేదు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటాయి. దానికి తోడు పన్నెండున్నర శాతం వున్న వ్యాట్‌ను పద్నాలుగున్నర శాతానికి పెంచడమే కాకుండా అనేక అంశాలు దాని పరిధిలోకి తీసుకువచ్చారు. దానివల్ల నిత్యావసరవస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. అది ఒకవైపు వుంటే, ఇంకొక వైపు ఆర్టీసీ చార్జీల విషయంలో ఎర్రబస్సును చూస్తే భయపడే పరిస్థితి వస్తోంది. ఎర్రబస్సులో వెళ్లేకంటే నడిచివెళితేనే మంచిది అని సామాన్యుడు ఎర్రబస్సువైపు వెళ్లని పరిస్థితి. నాలుగు రూపాయలు వున్న మినిమం చార్జీ ఏడు రూపాయలు అయ్యింది. ఇవాళ ఆర్టీసీ లాభంలో వుందని ఒకవైపు చెప్పుకుంటూనే ప్రభుత్వం ఇవ్వవలసిన మూడు వందల కోట్ల రూపాయల బకాయిలను ఇవ్వనందువల్ల ఆర్టీసీ చార్జీలు విపరీతంగా పెరిగిపోయాయి. ఎలక్ట్రిసిటీ చార్జీలు పెంచడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని నిన్న, మొన్న పత్రికల్లో చూసాము. ఫ్యూయల్ సర్‌చార్జ్ అడ్జస్ట్‌మెంట్ అనిచెప్పి ఆరు వంద ల కోట్ల రూపాయలు పెంచడానికిగాను రెగ్యులేటరీ అథారిటీకి ప్రతిపాదనలు సమర్పించినట్లుగా, అవసరమైతే దానిని మేము సర్దుబాటు చేస్తామని చెప్పి తాత్కాలికంగా దానిని హోల్డ్‌లోపెట్టారు. ఆ రకంగా ఎలక్ట్రిసిటీ చార్జీలు కూడా హ్యాంగ్ అవుతాయి. కేంద్రమేమో అవకాశం దొరికినప్పుడల్లా ఇంటర్నేషనల్‌గా ధరలు పెరిగాయని చెప్పి, పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెంచడం జరుగుతున్నది. దానివల్ల ప్రతి కమాడిటీ ధర పెరుగుతుంది. ఎందుకంటే ఇది మల్టిప్లయర్ ఎఫెక్ట్. ఈ పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెరగడం వల్ల మల్టీప్లయర్ ఎఫెక్ట్ ఫలితంగా సామాన్య మానవుని జీవితం పెనుభారమైపోయి సామాన్య మానవుడు జీవించలేని పరిస్థితి వుంది. కేంద్ర ప్రభుత్వం ఏమో మాట్లాడితే ఆ తీరున ధరలు పెంచుతున్నది. మన రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చూస్తే అతి సామాన్యుల వైపు చూస్తామంటున్నారు. మహిళలను లక్షాధికారులను చేస్తామంటున్నారు. నాకు తెలిసి మహిళలు లక్షాధికారులు అయ్యారో, లేదో గాని ఎర్రబస్సు ఎక్కలేకపోతున్నారు. వంటచేసుకోలేకపోతున్నారు. లైట్లు వేసుకోలేకపోతున్నారు. ఒకవైపున కిరోసిన్ దొరకడం లేదు. మరోవైపున గ్యాస్ ఇవ్వరు. బియ్యం ధరలు పెరిగిపోయాయి. మా మంత్రి గారు సూత్రీకరిస్తున్నదేమంటే బియ్యం ధరలు పెరిగాయంటే – మీరు దొడ్డు

బియ్యం తినండి ఆరోగ్యం బాగుపడుతుంది, షుగర్, బీపీ తగ్గుతుంది అంటున్నారు. భలే టెక్నాలజీ వుంది సార్ వీళ్ల దగ్గర. ఏదైనా వస్తువు ధర పెరిగింది అంటే ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషిస్తున్నారు. బియ్యం ధర పెరిగిందంటే, దొడ్డు బియ్యం తినమని చెప్పే గొప్ప మేధావులున్న ప్రభుత్వం సార్ ఇది.

(ఈ సందర్భంగా మంత్రులు శ్రీ జూపల్లి కృష్ణారావు, శ్రీ డి. శ్రీధర్‌బాబుల నుంచి అభ్యంతరాలు)

మాట్లాడతారా సార్. I am willing to yield. అయితే, మంత్రులకు ఇచ్చే సమయాన్ని అధికార పార్టీకిచ్చే సమయం నుండి తీసేయండి. నా సమయాన్ని మాత్రం ఇన్‌టాక్ట్‌లో వుంచమని నా సూచన. శ్రీధర్‌బాబు గారికి కౌల్ అండ్ శక్దర్ పుస్తకంలోని రూల్స్ అన్నీ తెలుసు కదా? మంత్రుల సమాధానాలు కూడా రూలింగ్ పార్టీకిచ్చే సమయంలోనే ఇవ్వాలని అందులో వుంది. ఇది శ్రీధర్‌బాబు గారికి తెలియంది కాదు. అందులోనూ వారు మాజీ స్పీకర్ గారి కుమారుడు కాబట్టి వారికి బాగా తెలుసు.

సార్, ఇవ్వాళ ఈ ధరల పెరుగుదల విషయంలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి గారు ఒక మాట చెప్పారు.

మ.1.00

శ్రీ జూపల్లి కృష్ణారావు : అధ్యక్షా, లేని దాన్ని misinterpret చేస్తూ, misquote చేస్తూ ... ఏ ఇష్యూ అయినా సరే – మీరు దాన్ని ఏ యాంగిల్‌లో చూస్తే ఆ యాంగిల్‌లో కనిపిస్తుంది. I specifically menetioned ... because of the high polishing అని. ఇది తినొద్దు, అది తినొద్దని నేను ఎన్నడూ కామెంట్ చేయలేదు. ఉన్న వాస్తవాలు చెప్పాలి గానీ, చంద్రశేఖర్ రెడ్డిగారూ don't mislead the House. అది తినండి, ఇది తినండని I never said. Because of high polishing , we will be losing nutrient values. This is what I quoted.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి : సార్, మంత్రిగారు on record చెప్పారు. కావాలంటే ఆ క్లిప్పింగ్ మీకు పంపిస్తాను. కానీ ఇప్పుడు paucity of time వుంది.

MR. DEPUTY SPEAKER : Yes, your flow also should not be affected. Please continue.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి : దొడ్డు బియ్యం తినమని మన మంత్రిగారు చెబితే అక్కడ కేంద్రమంత్రి ఒక మాట చెప్పారు సార్. ధరలు ఎప్పుడు తగ్గుతాయని కేంద్ర వ్యవసాయ శాఖామంత్రిగారిని అడిగితే – నేనేమైనా జ్యోతిష్యుడినా అని అన్నారు. వీళ్లు జ్యోతిష్యులా లేక మంత్రులా సార్? శరద్‌పవార్‌గారేమో నేనేమైనా జ్యోతిష్యుడినా అని అంటున్నారు. మిమ్ములను ఎన్నుకున్నది ప్రజలు . రాజ్యాంగంలోనే వుంది సార్, ప్రజల కోసం ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలని .

(అంతరాయం)

ఎవరెవరికి అవకాశాలు కావాలో వారికివ్వండి సార్. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో నాదగ్గర వుంది. అందులో చాలా స్పష్టంగా చెప్పారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగినప్పుడు ధరలను స్థిరీకరించడానికి

మేము ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేస్తామన్నారు. నేను అడుగుతున్నాను, దానికి బడ్జెటులో ఒక్క పైసన్నా కేటాయించారా? ఎక్కడైనా మీ ప్రయత్నం వల్ల ధరలు తగ్గాయా? ముఖ్యమంత్రిగారు చెప్పారు, పంటలు వస్తే ధరలు తగ్గుతాయని. గొప్ప థియరీ సార్ ఇది ! పంటలు వచ్చినపుడు ధరలు తగ్గకపోతే ఏమి తగ్గుతాయి? పంటలు వచ్చినపుడు సహజంగానే ధరలు తగ్గుతాయి. పంటలు వచ్చినపుడు ధరల స్థిరీకరణ నిధి నుంచి మొత్తాలను వాడుకుని ప్రభుత్వం గ్రెయిన్ ప్రొక్యూర్‌మెంటు చేయాలి. ధరలు పెరిగినపుడు సామాన్యుడి మీద భారం పడకుండా వాటిని వినియోగించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుందా లేదా అని అడుగుతున్నాను. ముఖ్యమంత్రిగారిని నేను వ్యక్తిగతంగా అనను గానీ ... సార్, మీరు ముఖ్యమంత్రిగా ఫీల్ కావాలి సార్ . ముఖ్యమంత్రిగా ఆయన తరచుగా ఇచ్చే స్టేట్‌మెంట్స్ వున్నాయి. ఉండమంటే ఉంటా, పొమ్మంటే పోతానని అంటుంటారు. మిమ్ములను ఎవరు ఉండమన్నారు, ఎవరు పొమ్మన్నారు సార్?

(అధికార పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

MR. DEPUTY SPEAKER : Chandrasekhar Reddy garu, I have a suggestion to you and all the Members. What is quoted in the Press should not be brought into the House. Please, do not attribute like that. That is not correct.

డాక్టర్ కె. రోశయ్య : అధ్యక్షా, నేను నియంతను కాదు. ప్రజల అభీష్టం మేరకు ఉండమంటే ఉంటాను. ప్రజలు వద్దన్నపుడు దూరంగా వెళతాను. ప్రజలు వద్దంటే కూడా కుర్చీని అంటిపెట్టుకుని .. అమ్మ నాయనో నేను పోను, అమ్మ నాయనో నేను పోను, ఇక్కడే కూర్చుంటా అని అనను. ప్రతిపక్షం తరపున బడ్జెటు మీద చర్చను ఇనీషియేట్ చేయడానికి బహుశా చంద్రబాబు నాయుడుగారు ఆయనకు ఛాన్స్ ఇచ్చారు. బాగా ప్రిపేర్ అయ్యారు, బాగా మాట్లాడుతారని అనుకున్నాం . బడ్జెటు మీద మాట్లాడడం వదలిపెట్టి ఒకసారి శరద్‌పవార్ అంటాడు, ఒకసారి జ్యోతిష్యులు అంటాడు, మరొకసారి ముఖ్యమంత్రి గురించి మాట్లాడుతున్నారు. ప్రజలు వద్దంటే కూడా కూర్చోవలసిన అవసరం ఉండదండీ. ప్రజల తీర్పు వచ్చే వరకు బహుశా మీకు ఆ ఛాన్స్ రాకపోవచ్చు . బడ్జెటు మీద ప్రసంగం చేయండి, మీ సూచనలు చేయండి, నోట్ చేసుకుని ఎంతవరకు సముచితంగా చేయగలమో చేస్తాం, లేకపోతే ఇది మాకు సాధ్యం కాదని చెబుతాం .

(ఈ దశలో తెలుగుదేశం పార్టీ సభ్యులు డాక్టర్ నాగం జనార్ధన్ రెడ్డి లేచి మాట్లాడడానికి ప్రయత్నించగా అధికార పార్టీ సభ్యులు – ఏమి మాట్లాడుతారని గట్టిగా అడిగారు. )

MR. DEPUTY SPEAKER : (Addressing Dr. N. Janardhan Reddy) Your presence creates uproar in the House. Chandrasekhar Reddy garu, all this is going on in your time. You need to be precise and continue your speech.

SRI. RAVULA CHANDRASEKHAR REDDY : Absolutely not Sir. ఎందుకంటే నేను బాధ్యతారహితంగా మాట్లాడడం లేదు. ముఖ్యమంత్రిగారూ, మీకొక సమాచార వ్యవస్థ వుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : చంద్రశేఖర్ రెడ్డిగారూ, మీకిచ్చిన సమయాన్ని చక్కగా ఉపయోగించుకోండి, strict to your subject.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి : నేను అదే ప్రయత్నం చేస్తున్నాను సార్. ముఖ్యమంత్రిగారి గురించి, మంత్రుల గురించి ఎందుకు మాట్లాడుతున్నానంటే, వారికి కూడా ఈ బడ్జెటులో డబ్బులు ఇస్తున్నాం సార్. We are allocating money for Legislature and Council of Ministers also. I am duty bound. I have to raise certain issues here Sir. ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా ఉండాలి. ముఖ్యమంత్రిగారూ మీరు అన్నారు సార్, ఉండమంటే వుంటా, పొమ్మంటే పోతా అని అన్నారు. ఒకవేళ ఇది తప్పయితే మీరు ఖండించండి, నేను అనలేదు, మిస్‌కోట్ చేస్తున్నారని చెప్పండి.

MR. DEPUTY SPEAKER : I have already advised all the Members. దయచేసి మీడియాలో వచ్చే వార్తలు ఇక్కడ కోట్ చేయకండి. Please, don't do that. There are certain practices in the House, we have to follow them inviolably.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి : మీరు ఏమి చెబితే అది చేస్తా సార్. నేను ఈమాట తరచుగా ఎందుకు చెబుతున్నానంటే – ముఖ్యమంత్రిగారు సీరియస్‌గా ముఖ్యమంత్రి బాధ్యతలు నిర్వహించవలసిన అవసరం వుంది. ఇది నా వాదన. ఎందుకు చెబుతున్నానంటే, ఆయన పూర్తి స్థాయిలో కేబినెట్‌ను ఏర్పాటు చేయలేకపోతున్నారు. ఇప్పటికే రెండు బడ్జెట్లు అయిపోయాయి. మీకు ఆర్థిక మంత్రి లేరు, మీకు లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిష్టర్ లేరు, మీకు కమర్షియల్ ట్యాక్స్ మినిష్టర్ లేరు, ఎనర్జీ మినిష్టర్ లేరు, మీకు ఎక్సైజ్ మినిష్టర్ లేరు, మీకు ఉమెన్ అండ్ ఛైల్డ్ వెల్ఫేర్ మినిష్టర్ లేరు . ఏమి మంత్రివర్గం నడుపుతున్నారు సార్ మీరు? అంతా అమ్మగారే చూసుకుంటారా సార్? ఎలా సార్ ఇది.

(అంతరాయం)

నేనేమైనా తప్పు మాట్లాడుతున్నానా సార్?

శ్రీ డి. శ్రీధర్‌బాబు : సార్, చంద్రశేఖర్ రెడ్డిగారు సీనియర్ శాసనసభ్యులు, ఆయన చీఫ్ విప్‌గా కూడా పని చేశారు. రాజ్యసభ సభ్యులుగా కూడా పని చేయడం జరిగింది. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఒక్క మంత్రివర్గ సహచరుడే 18 డిపార్టుమెంట్లను కంట్రోల్ చేయడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారికి 35 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం వుంది. అన్ని డిపార్టమెంట్ల గురించి వారికి పూర్తి అవగాహన వుంది. అటువంటప్పుడు నాలుగైదు డిపార్టుమెంట్లను సూపర్‌వైజ్ చేయడం లేదా మానీటర్ చేయడం వారికి అంత కష్టతరమైన పనేమీ కాదు. గౌరవ సభ్యులకు అన్నీ తెలుసు . ఈరోజు గౌరవ ముఖ్యమంత్రిగారి prerogative ను క్వశ్చన్ చేస్తున్నారు. ఇది రాజ్యాంగ వ్యతిరేకమని తెలిసి కూడా మాట్లాడడం సబబు కాదని మనవి చేస్తున్నాను.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి : సార్, నేను కొత్త విషయం చెప్పలేదు. 14.2.2010 నాడు మీరు రాష్ట్ర శాసనసభకు, శాసనసభ్యులకు ఒక బులిటెన్ ఇచ్చారు. అందులో మొత్తం లిస్ట్ పెట్టి, ఈ శాఖలకు మంత్రులు లేరు, ఫలానా వారు చూస్తారని అందులో చెప్పారు. మీకేమైనా dearth of hands వుందా? మంత్రి పదవులు చేపట్టడానికి మీదగ్గర మనుష్యులే లేరా? మంత్రులు అవసరం సార్, we need them.

MR. DEPUTY SPEAKER : Chandrasekhar Reddy garu, you are a senior Parliamentarian, kindly restrain yourself. Please, continue your speech on budget.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి ః నేను మాట్లాడిన దాంట్లో తప్పుందా సార్? 14.2.2010 నాడు ఒక బులిటెన్ ఇచ్చారు, స్పీకర్‌గారి ఆఫీస్ నుంచే వచ్చింది ఇది. నేను మాట్లాడవలసిన అవసరం వుంది, ఎందుకన్నది నేను చెబుతాను. కీలకమైన శాఖలను మంత్రులు నిత్యమూ పర్యవేక్షించవలసిన అవసరం వుంది. ఈరోజు పవర్ షార్టేజ్ వుంది. పల్లెల్లో పైర్లు ఎండిపోతున్నాయి. 9గంటలు ఇస్తామన్నారు, 7 గంటలు ఇస్తున్నామంటున్నారు, చివరికి 3, 4 గంటలు కూడా ఇవ్వలేకపోతున్నారు. నిరంతరమూ ఎవరైనా ఒకరు ఈ అంశాన్ని పర్యవేక్షించవలసిన అవసరం వుంది. ఓ.కె., ఇంతకు ముందు శ్రీధర్‌బాబుగారు చెప్పినట్లుగా అది మీ prerogative, అదే సమయంలో అందరినీ తీసేసీ ఒక్క ముఖ్యమంత్రిగారు మాత్రమే ఉండడమూ కూడా మాకు అభ్యంతరం లేదు. శ్రీధర్‌బాబు గారు ఒక మాట అన్నారు, తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఆవిధంగా జరిగిందని. మీరు మమ్మల్ని అంత faithful గా ఫాలో అవుతున్నారా? మేము ఏది చేస్తే అది చేస్తారా? అప్పుడు మీరెందుకు, మేమే ఉండేవాళ్లం కదా !

డాక్టర్ యస్. శైలజానాథ్ ః అధ్యక్షా, దయచేసి సీనియర్ మిత్రులు ఒక విషయాన్ని గమనించాలి. ఊరకే మాటలు ప్రయోగించవలసిన అవసరం లేదు. మొత్తం మంత్రివర్గాన్నే రద్దు చేసి, ముఖ్యమంత్రి విదేశాల నుంచి పరిపాలనను కొనసాగించిన ప్రభుత్వం వాళ్లది. ఏమంత భయం అవసరం లేదు, ఏమీ ఇబ్బంది లేదు . మా ముఖ్యమంత్రిగారు, మా మంత్రివర్గం ఈ రాష్ట్రాన్ని మీకంటే సుభిక్షంగా, గొప్పగా పరిపాలిస్తుంది. మీ యొక్క సలహాలు, సూచనలు కాస్త మీ నాయకునికి ఇస్తే బాగుంటుంది. చాలా యాక్టివ్ డిపార్టుమెంట్లన్నీ తన దగ్గర పెట్టుకున్నపుడు, నిర్ణయాధికారాలన్నీ తన దగ్గర పెట్టుకున్న ఆ రోజులను గుర్తుకు తెచ్చుకుని, మాజీ చీఫ్ విప్‌గారు కొద్దిగా తన సలహా సంప్రదింపులను ఆ ప్రక్కకు మళ్లిస్తే బాగుంటుందని నా కోరిక . దయచేసి బడ్జెటు మీద మాట్లాడాలని కోరుతున్నాను.

మ. 1.10

దయచేసి బడ్జెట్‌పై మాట్లాడమని కోరుతున్నాను.

(అంతరాయం )

MR.DEPUTY SPEAKER: That is a direction you are giving to the House. What can I do?

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిః గౌరవసభ్యులు చంద్రశేఖర్ రెడ్డిగారు అంటే మా అందరికి గౌరవం . వారు మా అందరికీ మంచి మిత్రులు. ప్రతిపక్షం నుండి బడ్జెట్ మీద మొదటి స్పీకర్‌గా మాట్లాడుతున్నారని అంటే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మరింత మెరుగైన పద్ధతిలో రాష్ట్ర ప్రజానీకానికి ఆర్థికపరమైన వెసులుబాటు కల్పించడానికి చాలా మంచి సూచనలు ఇస్తారని, ప్రభుత్వ పరిపాలనలో ప్రతిపక్షం కూడా భాగస్వామ్యం అవుతుందని మేమందరం ఆశించాము. కాని వారు ప్రారంభం నుండి బడ్జెట్ గురించి, బడ్జెట్ ప్రతిపాదనల గురించి బడ్జెట్‌లో ఉన్న అంకెల గురించి మాట్లాడడం మానివేసి ప్రభుత్వ పనితీరును, మంత్రి వర్గాన్ని ఏ విధంగా విమర్శించాలనే రీతిగా కనిపిస్తుంది. ఈ రోజు బులిటెన్ గురించి వారు మాట్లాడడం జరిగింది. బులిటెన్‌లో సభాపతి దగ్గర నుండి ప్రభుత్వం యొక్క కోరిక మేరకు శాసనసభలో ఇటువంటి బులిటెన్ విడుదల చేయడం ఆనవాయితీ. ఈ రోజు మేము వచ్చామనో, పెద్దలు రోశయ్యగారు ముఖ్యమంత్రిగా ఉన్నారనో చేసే విధానం కాదు. గతంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబుగారు ఉన్న కాలంలో శాసనసభలో కాని,

శాసన మండలిలో కాని ప్రశ్నలకు సంబంధిత మంత్రులకు కేటాయించి సమాధానం ఇప్పించే వెసులుబాటు కల్పించారు. కాని, అప్పట్లో శాసనమండలి లేదు. సభ్యులకు సమాధానం చెప్పే ప్రక్రియలో ఈ బులిటెన్ విడుదల చేయడం అనేది శాసనసభలో అనాదిగా వస్తున్న వ్యవస్థ. ఇప్పుడు దానిని సభ్యులు తప్పు పట్టే పరిస్థితిలో మాట్లాడడం సాంప్రదాయం కాదు. చంద్రశేఖర్ రెడ్డిగారు విమర్శనాత్మకంగా కాకుండా బడ్జెట్ మీద మాట్లాడండి. ఏమైనా సరిచేసుకోవలసి ఉంటే మంత్రులందరూ ఉన్నారు, నోట్ చేసుకుంటారు. సమాధానం చెప్పవలసిన సమయంలో సమాధానం చెప్పే ప్రయత్నం చేస్తాము. ఇకనైనా ఈ చర్చ బడ్జెట్ వైపు వెళ్లాలని గౌరవ సభ్యులను మీ ద్వారా కోరుతున్నాను.

MR.DEPUTY SPEAKER: We will leave it at that. Once again I am advising you, please restrain yourself. Go on with the budget.

శ్రీ రావుల చంద్రశేఖర్‌రెడ్డిః కీలకమైన శాఖలకు మంత్రులు లేరని, ఇబ్బందులున్నాయనేది నా తాపత్రయం . దానికోసం సజెస్టివ్‌గా చెబుతున్నాను. మీరెందుకు భుజాలు తడుముకుంటారు? మీకెందుకు బాధ? గతంలో ఉన్నాయి కాదనడం లేదు . రెండు బడ్జెట్లు అయిపోయాయి. మంత్రివర్గాన్ని వేయలేకపోతున్నారు. కీలకమైన శాఖలు ఖాళీగా ఉన్నాయి. ప్రజలలో తాత్కాలిక ప్రభుత్వంగా నడుపుతున్న భావన కలుగుతుంది. దయచేసి ప్రజలకు నమ్మకం కలిగించే రీతిలో చిత్తశుద్ధితో సిన్సియర్‌గా పర్యవేక్షణ ఉండవలసిన అవసరం ఉందా, లేదా? నేను quote చేస్తున్నది అన్‌పార్లమెంటరీ అయితే నేను అన్‌కండిషనల్‌గా విత్‌డ్రా చేసుకుంటాను. ఇది కొత్త సాంప్రదాయం కాదు. మనం బడ్జెట్‌లో అన్ని శాఖలకు డబ్బులు కేటాయిస్తున్నాము. ఆ క్రమంలో డబ్బులు సద్వినియోగం కావలసిన అవసరం ఉంది. మంత్రి వర్గంలో కీలకమైన శాఖలు విద్యుచ్ఛక్తి, కమర్షియల్ ట్యాక్సెస్, వుమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ మొదలైనవి ఖాళీగా ఉన్నాయి. మొన్న కిషన్ రెడ్డిగారిని ఉద్దేశించి ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ ప్రక్కన అతనిని ఖాళీ చేయించి మీరున్నారనే మాట అన్నారు. పాపం కొండా సురేఖను అందరూ రెచ్చగొట్టి రాజీనామా చేయించారు. ఆమెను ఊరికే కూర్చోపెట్టారు. మిగిలిన వారందరూ అలాగే కంటిన్యూ అవుతున్నారు. బాధ కదా సార్, పాపం . అందరూ సైలెంట్‌గా ......

డా. జె. గీతారెడ్డి(సమాచార శాఖమంత్రి)ః స్టార్టింగ్ నుండి చూస్తున్నాను. ఎన్ని సలహాలు ఇస్తారో, మంచి ఆలోచనలు షేర్ చేస్తారని ఆశిస్తే మాటిమాటికి డిస్టబ్ చేస్తున్నారు. సీనియర్ మెంబర్. ఇక్కడ, ఢిల్లీలో కూడా చేశారు. సబ్జెక్ట్ వదిలేసి, చేయవలసిన సూచనలు వదిలేసి ముఖ్యమంత్రిగారి మీద, మంత్రుల మీద , ఎమ్.ఎల్.ఎల మీద ఎందుకండీ, మీకు ఏమి అవసరం? మీరు సబ్జక్ట్‌ను లైట్‌గా తీసుకుంటున్నారు. సబ్జక్ట్స్ డిస్ట్రిబ్యూట్ చేయడం అనేది ఆనవాయితీగా జరిగేదే. మీ టర్మ్‌లో జరిగింది. ఇప్పుడు కూడా జరిగింది. అందులో కొత్త ఏమి లేదు. Please come to the subject.

శ్రీ రావుల చంద్ర శేఖర్ రెడ్డిః నేను అభినందిస్తున్నాను. నేను కరెక్ట్‌గా అనుకున్నాను. ఈ ప్రభుత్వంలో ఎవరు ప్రభుత్వం నడుపుతున్నారో కన్‌ఫ్యూజన్ ఉంది. రోశయ్యగారు కూర్చున్నారు, స్టీరింగ్ బయట ఇంకొకరి చేతిలో ఉంది. రిమోట్ ఢిల్లీలో ఉంది. కాని ఈ బస్సు ఎటు ప్రయాణం చేస్తుందో డౌట్‌ఫుల్‌గా ఉంది అందుకని అడిగాను.

(ఈ దశలో ఆనం రామనారాయణ రెడ్డిగారు మాట్లాడడానికి లేచి నిలబడ్డారు.)

ఇప్పటికి ముగ్గురు మంత్రులకు అవకాశం ఇచ్చారు.

MR.DEPUTY SPEAKER: Do not lose your time.

శ్రీ రావుల చంద్ర శేఖర్ రెడ్డిః నేను మాట్లాడినవన్నీ బడ్జెట్ పరిధిలోకి వచ్చే అంశాలే మాట్లాడాను. ఒక్కటి కూడా ప్రక్కకు పోలేదు. Out of track పోలేదు.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిః అధ్యక్షా...............

శ్రీ రావుల చంద్ర శేఖర్ రెడ్డిః నేను ఈల్డ్ అవ్వను. నేను ఇంకా స్టార్ట్ చేయలేదు. ఇప్పటికి ముగ్గురు మంత్రులకు అవకాశం ఇచ్చారు. బడ్జెట్‌కు సంబంధించి ఆలోచన చేస్తే ఆర్‌టిసిఛార్జీల గురించి, ఎలక్ట్రిసిటీ గురించి చెప్పాను. ఇంతకుముందు మాట్లాడింది కూడా బడ్జెటే. మంత్రులకు జీతభత్యాలు వద్దా? శాసనసభ పర్మిట్ చేయాలి.

MR.DEPUTY SPEAKER: Please address the Chair and continue.

శ్రీ రావుల చంద్ర శేఖర్ రెడ్డిః నేనింతకు ముందు చెప్పింది part of Budget sir. I am telling this because we are also permitting the Council of Ministers to draw the money. వారి ఎక్స్‌పెండిచర్ కూడా బడ్జెట్‌లో భాగమే. అందుకని మంత్రి వర్గానికి సంబంధించి, మంత్రి వర్గం పని తీరుగురించి చర్చించే వేదిక ఇది. మీరు కూడా బడ్జెట్ గురించి ఒకసారి సభలో మాట్లాడారు. నేను చూశాను. అప్పుడు నేను సభలో లేను. బడ్జెట్ పరిధి విస్తృతంగా ఉంటుంది. ప్రభుత్వంలో పరిస్థితి ఎలా ఉందంటే పెద్ద సమస్యలు వస్తే ఢిల్లీ పరిష్కరిస్తుంది, మిగతావి కోర్టులు పరిష్కరిస్తాయి, మేము ఊరుకుంటామన్నట్లుగా ప్రభుత్వ పాలన సాగుతుంది. నేను పాత రోజులలో షోలే ఒక సినిమా చూశాను.అందులో ఒకతను కుడివైపుకు సగం మంది, ఎడమ వైపుకు సగం మంది వెళ్లండని, మిగిలిన సగం మంది నా వెంట రండని చెబుతాడు. అలా అయింది. సగం సమస్యలు ఢిల్లీకి, సగం సమస్యలు కోర్టుకు అంటే విశ్రాంత ప్రభుత్వంలాగ ఉంది.

బడ్జెట్ ప్రతిపాదనలు ఒకసారి చూస్తే 2008-09లో ప్రణాళికేతర వ్యయం రూ.51,885 కోట్లు, ప్రణాళికా వ్యయం రూ.48,551కోట్లు, 2009-10లో ప్రణాళికేతర వ్యయం రూ.63వేల కోట్లు, ప్రణాళికా వ్యయం రు.43వేల కోట్లు, 2010-11లో నాన్‌ప్లాన్‌లో రూ.73,347 కోట్లు, ప్లాన్‌కు రూ.40వేల కోట్లు . అంటే ప్లాన్, నాన్ ప్లాన్ మధ్య మూడు సంవత్సరాల గ్యాప్‌లో ఎంత అంతరం పెరిగింది? దీనిని ఏ రకంగా డిస్ట్రిబ్యూట్ చేస్తారు? నాన్‌ప్లాన్ పెరిగిపోవడం, ప్లాన్ తగ్గడం అనేది దేనికి ఇండికేషన్? ప్రజలు ఇచ్చే డబ్బులను సద్వినియోగం చేస్తున్నామా? ఉత్పాదకా కార్యక్రమాల మీద పెడుతున్నామా? ఏదైనా క్యాపిటల్ ఇన్‌వెస్ట్‌మెంట్ మీద పెడుతున్నామా? భూముల అమ్మకం కూడా క్యాపిటల్ ఇన్‌కమ్ క్రింద చూపించారు.

మ 1.20

ఈ బడ్జెట్‌లో చూస్తే వెరీ ఇంట్రెస్టింగ్. రెవిన్యూ మిగులు వచ్చి 3,580 కోట్లు అని చూపించారు. భూముల అమ్మకం 3,500 కోట్లు రూపాయలని ఆన్ రికార్డని చూపించే బదులు భూములనే మిగల్చండి. ఎందుకు అమ్ముతున్నారు భూములను? మీరు 3,582 కోట్ల రూపాయలు రెవిన్యూ మిగులుగా చూపించినప్పుడు 3,500 కోట్ల రూపాయలు భూముల అమ్మకం ద్వారా వస్తుందని అన్నప్పుడు భూములను అమ్మవద్దు అన్నది నా సూచన. రెవిన్యూ మిగులు ఆన్ పేపర్‌గా చూపించే దానికంటే ఫిజికల్‌గా, తరతరాలుగా పనికి వచ్చే భూములను అమ్మవద్దనేది నా సూచన. ఎంత వేగంగా భూములను అమ్ముతున్నారంటే ఇవాళ హైదరాబాదులో భూముల పరిస్థితి అయిపోయింది. ఊళ్లలో భూములు అయిపోతున్నాయి. ఆఖరుకు శ్మశాన వాటికల కన్నా ప్రభుత్వ భూములు మిగులుతాయా అన్న భయం, ఆందోళన ఇవాళ ప్రజలకు వున్న మాట వాస్తవం కాదా అని చెప్పి నేను అడుగుతున్నాను.

( అంతరాయం )

సర్, ప్రతాప రెడ్డి సీటు అక్కడ వుంది, అక్కడకు మార్చండి. He is distrubing. మేము మంత్రులను భరించేదే కష్టమనుకుంటే ఇంకా ఉడ్‌బి మంత్రులు ఇట్లా వేధిస్తే ఎట్లా సర్? ప్రతాపరెడ్డి మంత్రి వర్గంలోకి రావాలనుకుంటే నాకు అభ్యంతరం లేదు, కానీ నన్ను డిస్టర్బ్ చేస్తే మంత్రి అవుతాడా ఆయన? ఇవాళ రాష్ట్రంలో ప్రభుత్వానికి సంబంధించిన భూముల అమ్మకాన్ని ఆపవలసిన అవసరం వుంది. ఎందుకంటే ఇది ఫ్యామిలీ ఆర్నమెంట్. పోయినసారి కూడా చెప్పాను. అత్యవసర, విపత్కర పరిస్థితులలోనే ప్రభుత్వ భూములను అమ్మాలి. భూములను అమ్మడం మనం అలవాటుగా మార్చుకున్నాము. వద్దు సార్ ఇది. ఇది మంచిది కాదు. భూములు వుండవలసిన అవసరం వుంది, ఇది ప్రజల ఆస్తి. మీరు ట్రస్టీలుగా వున్నారు. ట్రస్టీలుగా వున్న వాళ్లు.........

( నేర్పింది మీరే అంటూ కాంగ్రెస్ శాసనసభ్యుల నుండి అంతరాయం )

సార్, నేర్పింది మేమేనని అంటున్నారు. అన్నీ మాపే ఫాలో అయితే మీరెందుకు వచ్చారని నేను అంటున్నాను. వద్దు సార్, మీరు వెళ్లిపోండి, మేము వస్తాము కదా. ఊరికే ఒక మాట అంటేనే ఎంత భయమో చూడండి వచ్చేస్తారేమోనని. ఇవాళ ప్రజలనుకుంటే ఎవరైనా రాగలుగుతారు. ఈ సందర్భంగా పన్నుల విధానం చూస్తే విపరీతంగా పన్నులు వేసి, ఆఖరుకి గాలి మీద పన్ను వేయడం తప్ప అన్ని వస్తువుల మీద పన్ను వచ్చేసింది. సామాన్య మానవుడు జీవనం గడపడం దుర్భరం అయిపోయింది ఆంధ్ర ప్రదేశ్‌లో అనే రీతిలో ఇవాళ పన్నులు పెరిగిపోయాయి. మీరు మోటారు వెహికల్ ట్యాక్స్ ఎంత పెంచారండీ? మొన్నటికి మొన్న మీరు పెంచిన ట్యాక్స్ వల్ల, వ్యాట్ వల్ల ఎవరైనా వెహికల్స్ కొనే వాళ్లు పక్కన వున్న రాష్ట్రానికి వెళ్లి కొనే పరిస్థితి వచ్చింది. అవునా, కాదా ఒకసారి మీరు ఆత్మవిమర్శ చేసుకోండి. పధ్నాలుగున్నర శాతం తీసుకుపోయారు. దాని వల్ల విపరీతంగా వ్యాట్‌ను మీరు పెంచడం వల్ల వాహనాల కొనుగోలు ఆంధ్ర ప్రదేశ్‌లో తగ్గుముఖం పట్టింది. దయచేసి ఒకసారి వెరిఫై చేసుకోండి. పక్క రాష్ట్రాలలో కొనుక్కొని ఇక్కడకు వచ్చి తీసుకొనే పరిస్థితి వస్తే మీరేదో షార్ట్ టర్మ్ గెయిన్ అనుకుంటున్నారు గానీ ఇది లాంగ్ టర్మ్‌లో లాసెస్ వస్తాయని నేను చెప్పదలచుకున్నాను. అనేక కమాడిటీస్ మీద మీరు ఈ విధంగా ట్యాక్స్‌లు పెంచుకుంటూ పోతే పొరుగు రాష్ట్రాలలో తక్కువగా వుంది. People are tempted to go to the nearest states and buy there. అవునా, కాదా ఒకసారి దయచేసి చెప్పండి. నేను ఆర్థిక శాస్త్రవేత్తను కాదు గానీ మాకు నార్మల్‌గా తెలిసింది మా పక్కన కర్నాటక వుంటుంది. గద్వాల్ పక్కన కర్నాటకకు పోతే ట్యాక్స్‌లు తక్కువగా వున్నాయి. కార్లు కొనే పరిస్థితి గానీ, ఏవైనా వెహికల్స్ కొనాలంటే పక్క

రాష్ట్రాలలో తక్కువగా వున్నాయని చెప్తే పరిస్థితి వచ్చింది. దయచేసి ఈ పరిస్థితి మనకు వద్దని నేను మనవి చేస్తున్నాను. వ్యవసాయానికి వస్తే ఈ రోజు ప్రభుత్వానికి ప్రాధాన్యతా రంగం ఏమిటి సార్? వ్యవసాయం వుండాలి, విద్య వుండాలి, వైద్యం వుండాలి, రవాణా వుండాలి. మరి వీటిని నిర్లక్ష్యం చేస్తున్నారు. నీటిపారుదలకు సంబంధించి నిర్లక్ష్యం జరుగుతుంది. వ్యవసాయంనకు 2004-05లో మీరు పెట్టిన బడ్జెట్ 3.19 శాతం. 2005లో 3.19 శాతం. 2007-08లో 2.74 శాతం, 2008-09లో 3.81 శాతం. పోయిన సంవత్సరం పెట్టింది 2.56 శాతం, ఈసారి పెట్టింది కూడా అంతే పెట్టారు. అంటే వ్యవసాయానికి, మీ బడ్జెట్ లక్ష కోట్లు దాటినా వ్యవసాయానికి మీరు ఇస్తున్న ప్రాధాన్యత తగ్గుతూ వస్తుంది. అంకెల్లో చూస్తే ఎక్కువగా కనిపిస్తుంది. పోయినసారి కంటే ఈసారి ఎక్కువ ఫిగర్ చూపిస్తున్నారు. కానీ పర్సెంటేజీవైజ్ చూస్తే మీరు వ్యవసాయానికి పెడుతున్న పర్సెంటేజీ తగ్గుతూ వస్తుంది. దీని వల్ల వ్యవసాయం కుంటుపడే పరిస్థితి వస్తుంది. ఈ రోజు వ్యవసాయదారుడు అనేక ఒత్తిడులకు లోనై వ్యవసాయం చేసే పరిస్థితిలో వున్నాడు. వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని మీకు చెప్పవలసిన అవసరం మాకు వుందని చెప్పి మేము ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఫిగర్స్‌లో తీసుకుంటే 2008-09లో వ్యవసాయం గానీ, అనుబంధ రంగాలు గానీ అన్నీ తీసుకుంటే 3,167 కోట్ల రూపాయలు పెట్టారు. 2010-11లో 1833 కోట్ల రూపాయలకు దీనిని తగ్గించారు. వ్యవసాయ ప్రభుత్వం, రైతుల ప్రభుత్వం అని మీరు గొప్పగా చెబుతున్న ప్రభుత్వం. ఇది అంకెలలో చాలా స్పష్టంగా మన ఆలోచనా విధానం స్పష్టం చేస్తూ వుంది. 2009-10లో ఆహార ధాన్యాల ఉత్పత్తి 40 లక్షల మెట్రిక్ టన్నులకు పడిపోయింది. ఉత్పత్తి తగ్గింది. ఉత్పత్తి పెంచడానికి మీరు మార్గాలను అన్వేషించే బదులు దాని మీద వ్యయాన్ని తగ్గిస్తే, ప్రభుత్వ దృష్టి తగ్గిపోతే ఉత్పత్తి ఎట్లా పెరుగుతుంది? నేను ఇదే చెప్పదలచుకున్నాను. ఒకప్పుడు రాష్ట్రంలో, దేశంలోను మనం రెండవ స్థానంలో వున్నాము. ఇవాళ ఎక్కడికి పడిపోయాము. రాష్ట్రంలో శాఖల మధ్య అంతరాయం పెరిగింది, జిల్లాల మధ్య ఆర్థిక వ్యత్యాసాలు వచ్చాయి. ప్రాంతాల మధ్య అసమానతలు వచ్చాయి. ఫలితంగా ఈరోజు ఉద్యమాలు వచ్చాయి. నేను చెప్పదలచుకుంది మీరొకసారి గమనిస్తే మొన్న ఒక మంత్రిగారు విజయనగరంనకు మీరు వెళితే ఈనాడు పేపర్లో గణాంకాలు వచ్చాయని అన్నాడు. అదేమిటి సార్, ఎకనామిక్ సర్వే మీకు రాదా సార్. ఎకనామిక్ సర్వే తయారుచేసేటప్పుడు మీ భాగస్వామ్యం లేదా? ఈనాడు పేపర్లో వచ్చింది మా జిల్లా 23వ ర్యాంక్‌లో వుందని అంటున్నాడు. మీరు ప్రభుత్వంలో వున్నారు. జిల్లాల మధ్య పర్ క్యాపిటా ఇన్‌కం గానీ, తలసరి ఆదాయం చూస్తే విపరీతమైన తేడా వుంది. ఒక జిల్లాలో 51 వేలు వుంటే, ఒక జిల్లాలో 24 వేలు వుంది. సగానికి సగం సార్. మీరు కడప తీసుకుంటే 46,305 వుంది. మహబూబ్ నగర్ తీసుకుంటే 27 వేలు వుంది. శ్రీకాకుళం 24 వేలు వుంది. మీ నిర్వాకమే సార్. ఇంత అంతరం జిల్లాల మధ్యన పెరుగుతూ వుంటే మీరు పట్టించుకోరా? ఎందుకు ఈ అసమానతలు వున్నాయి? తలసరి ఆదాయం ఎందుకు తగ్గుతుంది? గణాంకాలు నేను ఇచ్చినవి కాదు. మీరు ఒకసారి ఎకనామిక్ సర్వే తీసుకోండి. పట్టణాలలో పేదరికం పెరిగిపోతుంది. పల్లెల కంటే పట్టణాలలో పెరుగుతూ వస్తూ వుందని ఎకనామిక్ సర్వేలో వుంది. పట్టణాలలో పేదరికం పెరుగుతూ వుందంటే మైగ్రేషన్ విపరీతంగా వస్తున్నారు. మీరు కల్పించినటువంటి సౌకర్యాలు గానీ, రాయితీలు గానీ ఎక్కడకు పోతున్నాయి? మీరు ఒకసారి ఆలోచించవలసిన అవసరం వుంది. ఇవాళ రైతుల వడ్డీ మాఫీ, పావలా వడ్డీ మీరు పెట్టారు. మహిళలకు పావలా వడ్డీ పెట్టారు. రైతులకు పావలా వడ్డీకి మీరు ఎంత ఇచ్చారు? 2009-10లో మీరు 60 కోట్లు ఇచ్చారు. దానిలో ఖర్చు పెట్టింది ఎంత? 52 కోట్లు ఇచ్చారు, 52 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. ఈ సంవత్సరం ఎంత పెట్టారు? ఒకసారి లెక్కలు తీసుకుంటే తగ్గుతూ వస్తుంది. పావలా వడ్డీ పథకం చారానా ముర్గి బారానా మసాలా అన్నట్లుగా వుంది సార్ ఇది. పావలా పథకానికి ముప్పావలా ప్రచారం చేసుకుంటున్నారు. ఎంత డబ్బులు పెడుతున్నారు, ఏం చేస్తున్నారు? నిజంగా జనాలకు చేరుతున్నాయా ఇవి?

ఒకసారి ఆలోచన చేస్తున్నారా? పావలా వడ్డీ పథకానికి ప్రభుత్వ కేటాయింపులు నామమాత్రంగా వున్నాయి. ప్రచారానికి వెచ్చించినంత డబ్బును కూడా రైతులకు గానీ, మహిళా సంఘాలకు గానీ ఇవ్వలేదు. పావలా వడ్డీకి సంబంధించి బ్యాంకులకు ఎంత అప్పు వున్నాం, ఇవాళ వాస్తవంగా ఇస్తున్నది ఎంతనేది ఒకసారి ఆత్మవిమర్శ చేసుకోవాలని చెప్పానండి. అదే విధంగా పంటల భీమా. వ్యవసాయ శాఖ మంత్రిగారు లేడు. మా కేశవ్ ఎప్పటికీ అంటూ వుంటాడు. వ్యవసాయం మీద కూడా మంత్రిగారు అప్పుడప్పుడూ మాట్లాడాలని. మేము మొన్నకసారి అనుకున్నాం మంత్రుల శాఖలన్నీ ఎవరైనా చెప్పగలుగుతారా అని. కేశవ్ ఏదో క్విజ్ టైపు పెడితే మేము చెప్పలేకపోయాము. ఎందుకంటే అప్పుడప్పుడూ వాళ్లు శాఖల గురించి కూడా మాట్లాడాలి. తెలవడం లేదు సార్, కన్‌ఫ్యూజన్‌గా వుంది మాకంతా. మా అందరిలో కేశవ్ కొంచెం ఇంటెలిజెంట్. ఆయనే అన్నీ చెప్పలేకపోయాడు. ఎందుకు ఈ పరిస్థితి వచ్చిందంటే ప్రభుత్వంలో ఒక అనిశ్చిత పరిస్థితి వుంది. ప్రభుత్వంలో కదలిక లేదు. ప్రభుత్వంలో చలనం లేదు. శాఖల మీద పట్టులేదు. అధ్యయనం చెయ్యడం లేదు. ప్రజలకు వాళ్ల శాఖల పనితీరును వివరించడంలో మంత్రివర్గం గానీ, మంత్రివర్గ సభ్యులు గానీ with due respects to you all వైఫల్యం చెందారు, ఫలితమే ప్రజలు మిమ్ములను ఆ రకంగా అనుకొనే పరిస్థితి వచ్చింది. దయచేసి కొంచెం హోం వర్క్ చేయండి, ఎక్సర్‌సైజ్ చెయ్యండి. మీ శాఖల కోసం కూడా సమయం వెచ్చించండని నేను సూచన చేస్తున్నాను. అదే విధంగా పంటల భీమా తీసుకోండి.

( అంతరాయం )

మంత్రులను నేను ఎందుకు due respects అని అన్నాను. ఒక్కొక్కసారి బాధ వుంటుంది. నిజాలు కొంచెం ఇబ్బందికరంగా వుంటాయి. పంటల భీమా వుంది. 801 కోట్ల రూపాయలు పోయినసారి వచ్చాయి. ఎటు పోతున్నాయి? కేవలం రెండు జిల్లాలకు మీరు డబ్బులంతా పెట్టి ఇవతలి ప్రాంతాలలో పంటల భీమా పథకం లేనట్లు, రైతులు వ్యవసాయం చేయనట్లు, నష్టపోయినట్లు ఈ అసమానతలు ఎందుకు వచ్చాయి. ఒక జిల్లాకు 600 కోట్ల రూపాయలు ఇస్తే పక్కనే వున్న కడప జిల్లాకు 120 కోట్ల రూపాయలు పెట్టారు. ఇంకొక జిల్లాకు 20 కోట్ల రూపాయలు.

మ.1.30

మొత్తం 801 కోట్ల రూపాయలలో దాదాపు 740 కోట్ల రూపాయలను మూడు జిల్లాలకే ఇస్తే మిగతా జిల్లాల సంగతేమిటి సార్? మిగతా జిల్లాల రైతులు వ్యవసాయం మానివెయ్యాలా? ప్రభుత్వ విధానం లోపభూయిష్టంగా ఉంది. Your policies are lopsided policies. దాని వల్లనే వ్యవసాయం కుంటుపడింది.

(ఈ సందర్భంగా డా.ఎస్. శైలజానాధ్ తమకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వవలసిందిగా పట్టుబట్టారు)

MR. DEPUTY SPEAKER: I will not permit.

శ్రీ రావుల చంద్రశేఖర రెడ్డి : సార్, ఇవ్వాళ పంటలబీమా ఆ రకంగా ఉంటే మార్కెట్ సెస్ ..........

(ఈ సందర్భంగా డా.ఎస్. శైలజానాధ్, రావుల చంద్రశేఖర రెడ్డి క్షమాపణ చెప్పాలని అన్నారు)

నేను ఎందుకు క్షమాపణ చెప్పాలి. తప్పు చేసిన మీరు క్షమాపణ చెప్పాలి.

MR. DEPUTY SPEAKER: Later the Government can reply on that matter.

శ్రీ రావుల చంద్రశేఖర రెడ్డి : మార్కెట్ సెస్ గవర్నమెంట్‌కి జమ అయ్యింది.

(డా.ఎస్. శైలజానాధ్ చే తిరిగి అంతరాయం)

మిస్టర్ డిప్యూటి స్పీకర్ : శైలజానాథ్ గారూ, కూర్చోండి. గవర్నమెంట్ రెస్పాండ్ అయినప్పుడు మీరు రెయిజ్ చెయ్యండి.

శ్రీ రావుల చంద్రశేఖర రెడ్డి : సార్, నేను ఒక్క విషయం చెప్పదలచుకున్నాను. ఆ జిల్లాలకు ఇచ్చినందుకు నేను బాధపడడం లేదు. మా జిల్లాలలోని వెనుకబడిన ప్రాంతాల రైతాంగాన్ని ఆదుకునే బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. అన్ని జిల్లాలకు సమ న్యాయం చెయ్యాలని నా డిమాండ్. ఒకరికి ఇచ్చినందుకు నేను బాధ పడడం లేదు మిగతా జిల్లాలను నిర్లక్ష్యం చేస్తున్నారని నా బాధ సార్.

(డా.ఎస్. శైలజానాధ్, శ్రీ కె. మురళీమోహన్ లచే తిరిగి అంతరాయం)

MR. DEPUTY SPEAKER: I am advising you. Please sit down.

శ్రీ రావుల చంద్రశేఖర రెడ్డి : సార్, విప్స్ మీ మాట వినకపోతే ఎట్లా? జనరల్‌గా చీఫ్ విప్, మిగతా విప్స్ సభ సజావుగా నడపడానికి కృషి చేయాలి. మీ మాటను కూడా వారు ఖాతరు చేయడం లేదు. ప్రభుత్వం వద్ద జమ అయిన వంద కోట్ల రూపాయల మార్కెట్ సెస్‌ను వాపసు చేయవలసిన అవసరం ఉంది. మార్కెట్ కమిటీల వద్ద నుండి కలెక్ట్ చేసిన డబ్బు ప్రభుత్వం దగ్గర ఉంది. మార్కెటింగ్ శాఖను ఏ మంత్రి గారు చూస్తారో తెలియదు. రైతులకు ఉపయోగించవలసిన ఆ డబ్బును ప్రభుత్వం ఇతర రంగాలకు మళ్లిస్తుంది. శ్రీధర్‌బాబు గారు ఇందాక ఇంటర్వీన్ అయ్యారు కాబట్టి దీనికి కూడా ఇంటర్వీన్ అవ్వమనండి.

SRI D. SREEDHAR BABU: Definitely sir.

MR. DEPUTY SPEAKER: Chandrasekhara Reddy garu, you have taken his (Sri D. Sreedhar Babu) name.

శ్రీ రావుల చంద్రశేఖర రెడ్డి: సార్, నేను ఇంతకు ముందు కేశవ్ పేరు కూడా ఎత్తాను.

శ్రీ డి. శ్రీధర్ బాబు (ఉన్నత విద్యాశాఖమంత్రి): అధ్యక్షా, చంద్రశేఖర రెడ్డి గారికి అనుభవం ఉంది. తెలుగుదేశం ప్రభుత్వంలో అప్పుడున్న ముఖ్యమంత్రి గారు వారి అనుభవాన్ని ఉపయోగించుకోలేదు. వారిని మంత్రిగా చూడాలని మేము అనుకున్నాము. వారిని చీఫ్‌విప్‌గా నియమించారు. వారికున్న అనుభవాన్ని మా మంత్రి మండలిలో ఉన్న సభ్యులకు తెలియజేస్తాను. వారు అనుభవాన్ని అప్రిషీయెట్ చేస్తాను. కాని ప్రతి ఒక్క విషయాన్ని sarcastic గా మాట్లాడుతూ with due respect అని అంటున్నారు. అది బాధాకరం. ప్రభుత్వ భూములు అమ్ముకున్నారని వారు మాట్లాడారు. వారు ప్రభుత్వ భూములను అమ్ముకొని ఆ వచ్చిన

డబ్బును అనుత్పాదక రంగాలలో ఉపయోగిస్తే, మేము ఉత్పాదక రంగాలకు ఉపయోగించి స్టేట్‌కి ఎసెట్స్ క్రియేట్ చేస్తున్నాము. మార్కెట్ కమిటీ డబ్బును డైవర్ట్ చేస్తున్నామని చెబుతున్నారు. Agriculture and allied sector కి ఉపయోగిస్తున్నాము. రైతుల బాగు కోసం ఉపయోగిస్తున్నాము. మేము ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ కడుతున్నాము. ఈరోజు గ్రామీణ ప్రాంతాలలోని ప్రతి ఒక్క రైతు సంతోషంగా ఉన్నాడంటే ఈ విధమైన మంచి నిర్ణయాల వల్లేనని వారికి కూడా తెలుసు అధ్యక్షా. కేవలం విమర్శల కోసమే వారు ఈ విధంగా మాట్లాడుతున్నారు. వారి పైన నాకు అమితమైన గౌరవం ఉంది. వారు సరైన విధంగా ఈ బడ్జెట్ ప్రసంగాన్ని ముందుకు తీసుకెళ్తారని కోరుకుంటున్నాను.

శ్రీ రావుల చంద్రశేఖర రెడ్డి : సార్, శ్రీధర్‌బాబు గారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ నేను రెండు విషయాలను చెప్పదలచుకున్నాను. నేను with due respect అని మంచి మనస్సుతో అన్నాను. అయితే వ్యంగ్యం అని అన్నారు. మాకు ఈ కొద్దిపాటి వ్యంగం అలవాటవ్వడానికి కారణం ముఖ్యమంత్రి గారే. మాకు ముఖ్యమంత్రి గారే స్ఫూర్తి. ఓల్డ్ హ్యాబిట్స్ డై హార్డ్ అంటారు. అవి అంత తొందరగా పోవు. వారు లేచినప్పుడల్లా వ్యంగ్యంగా మాట్లాడారు. అదే మాకు కూడా అలవాటు అయిపోయింది.

మిస్టర్ డిప్యూటి స్పీకర్: నేను మళ్లీ మిమ్మల్ని అడ్వైజ్ చేస్తున్నాను.

శ్రీ రావుల చంద్రశేఖర రెడ్డి: అధ్యక్షా, వ్యవసాయం గురించి మాట్లాడతాను. వారు ఒక మాట అన్నారు. వ్యవసాయాధారిత పరిశ్రమలు పెరిగాయన్నారు. ఫైన్. మన హయాంలో ఆరు వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. రైతుల ఆత్మహత్యల విషయంలో దేశంలో ఆంధ్రప్రదేశ్ రెండవ స్థానంలో ఉంది. మహారాష్ట్రలో ఉన్న విధర్బతోబాటు మన రాష్ట్రంలో కూడా ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. 2004 మే 14వ తేదీన డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు ఎల్.బి. స్టేడియంలో రేపటి నుండి రైతుల ఆత్మహత్యలు ఉండవని చెప్పారు. ఆరు వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ప్రభుత్వం ఒకసారి ఆలోచించుకోవాలి. నిన్న కూడా మహబూబ్‌నగర్ జిల్లాలోని ఒక మహిళ రెండు లక్షల రూపాయల అప్పు ఉందని తన ముగ్గురి పిల్లలకు విషం ఇచ్చింది. ఆమె హాస్పిటల్‌లో ఉంది. అందరి ఉద్యమ ఫలితంగా రైతుల అప్పులను కేంద్రప్రభుత్వం కొంతమేర మాఫీ చేసినా ఇప్పటికీ రైతాంగం దిక్కుతోచని స్థితిలోనే ఉంది. వ్యవసాయం ప్రారంభించినప్పుడు, వాళ్లకి పెట్టుబడి దొరకడం లేదు. నాసిరకమైన విత్తనాలుంటున్నాయి. సస్యరక్షణ చర్యలు లేవు. యూరియా విషయంలో కూడా ఆ విధంగానే ఉంది. పంట చేతికి వచ్చేసరికి అనేక ఇబ్బందులు వస్తున్నాయి. ఏప్రిల్‌లో పెంచే యూరియా ధర గురించి ఇప్పుడే చెబుతారా? కేంద్రప్రభుత్వాన్ని మీరు అడగరా? కామన్‌మ్యాన్ గా ఒకసారి ఆలోచించండి. ఏప్రిల్ నెలలో యూరియా ధరలు పెరుగుతాయని కేంద్రప్రభుత్వం చెబితే బ్లాక్‌మార్కెట్‌కి పోదా సార్? ఎట్లా సార్ ఇది? కేంద్రప్రభుత్వ నిర్ణయాలకు మనమేమి చేస్తామని ముఖ్యమంత్రి గారు అన్నారు. ఏమి మాట్లాడకుండా, ఏదిచెబితే అది పాటించినట్లయితే మన ప్రభుత్వాలు ఎందుకు సార్? రాష్ట్ర ప్రభుత్వాలు ప్రొటెస్ట్ చెయ్యాలి. కేంద్రప్రభుత్వం, ఏప్రిల్ నెల నుండి యూరియా ధర పెరుగుతుందని ఫిబ్రవరిలో చెబితే దాని ఫలితం ఏ విధంగా ఉంటుంది సార్?

డా.కె. రోశయ్య : అధ్యక్షా, గౌరవనీయ చంద్రశేఖర రెడ్డి గారు అనర్గళంగా మాట్లాడుతున్నారు. మాట్లాడమనండి. కాని డోంట్ మిస్‌కోట్. యూరియా ధరలు పెరగగానే, ఇది రైతులకు భారం అవుతుందని

ఉత్తరం రాసాను, కేంద్రప్రభుత్వానికి నిరశన తెలిపాను. పెంచుకుంటే మాకేమయ్యిందని అన్నానా? చంద్రశేఖర రెడ్డి గారూ, ఇది బాధ్యతతో మాట్లాడే మాట కాదు.

శ్రీ రావుల చంద్రశేఖర రెడ్డి : సార్, ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు. ముఖ్యమంత్రి గారు ఉత్తరం ఎప్పుడు రాస్తానన్నారు. మేము ఇక్కడ అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఇచ్చాము. దాని మీద ఇక్కడ మంత్రులందరూ లేచి ఇది కేంద్రప్రభుత్వ నిర్ణయమని చెప్పారు. నేను అదే కోట్ చేశాను. I am not mis-quoting. I am properly quoting. ఆరోజు ప్రొసీడింగ్స్ చూడండి. మేము అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఇచ్చాము. కేంద్రప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకించాలని, ఇక్కడ రిజల్యూషన్ పాస్ చెయ్యాలని మేము డిమాండ్ చేసాము. ముఖ్యమంత్రి గారు ఉత్తరం రాస్తామని మా డిమాండ్ మేరకు చెబితే, మేము అంగీకరించి కూర్చున్నాము. కేంద్రప్రభుత్వం బాధ్యతలేకుండా వ్యవహరిస్తోంది. ఏప్రిల్ లో యూరియా ధరలు పెరుగుతాయని ఇప్పుడే ప్రకటిస్తారా? అదే పెట్రోలియం ఉత్పత్తుల ధరలు అర్ధరాత్రి నుండే అమలుచేస్తారు. మార్కెట్‌లో ఎక్కడైనా యూరియా అందుబాటులో ఉందా? గ్రామీణ ప్రాంతాలకు ఒక్కసారి వెళ్లి చూసిరండి. యూరియా ఎక్కడా దొరకడం లేదు. యూరియా అంతా బ్లాక్‌మార్కెట్‌లోనే ఉంది. మేము మాట్లాడుతుంటే చాలు మంత్రి గారు గొడవకు వస్తున్నారు. అగ్రికల్చర్ మినిస్టర్ గారిని ఏ ఊరికైనా వెళ్లి యూరియా ఎక్కడైనా దొరుకుతుందేమో వెళ్లి చూసి, దొరికితే ఇక్కడికి తీసుకురమ్మనండి సార్. కేంద్రప్రభుత్వ నిర్లక్ష్యం అనాలో లేక అనాలోచితం అనాలో తెలియదు. యూరియా ధర పెంచాలని కేంద్రప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కేంద్ర వ్యవసాయ మంత్రి నిర్ణయం వల్ల ఇవ్వాళ యూరియా బ్లాక్‌మార్కెట్‌లోకి వచ్చింది.

మ.1.40

ఇది వాస్తవం. దయచేసి ఒకసారి ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను. మార్క్‌ఫెడ్ లాంటి రకరకాల ఆర్గనైజేషన్స్ ప్రభుత్వంలో ఉన్నాయి. వాటిని రంగంలోకి దించాలని కోరుతున్నాను. ఈ విషయమై డిబేట్ వస్తే మంత్రులు శ్రీ రఘువీరారెడ్డిగారు ఒక మాట అన్నారు. It is the ★★* responsibility of the Government అని ఇదే సభలో అన్నారు.

MR.DEPUTY SPEAKER: You are a senior Parliamentarian. The Minister has clarified it. I have given ruling that the word should be expunged. I have already given the ruling. How can you attribute the same thing to the Minister? You are a senior Parliamentarian. మీరు ఆ పదాలను రిపేట్ చేస్తే ఎట్లా?

శ్రీ రావుల చంద్రశేఖరరెడ్డి : సార్, నేను చెప్పేది కూడా వినండి. ఎక్స్‌పంజ్ చేస్తే మీరు కాగితాలలో చేయండి. వారు ఇంతకు ముందు ఈ సభలో మాట్లాడినది టీవీల్లో వచ్చింది, పేపర్లలో వచ్చింది. It has gone to the people. I feel that it is the sacred responsibility of the Government and not★★ responsibility. It is the sacred duty of the Government. It is the sacred responsibility of the Government.

MR.DEPUTY SPEAKER: Please do not repeat such things. All these words are expunged.

---

*. Expunged as ordered by the Chair

శ్రీ రావుల చంద్రశేఖరరెడ్డి : సార్, ఆయన అన్నది జనాలలోకి వెళ్లిపోయింది. మేం అన్నది కూడా జనంలోకి వెళ్లాలి కదా!

MR.DEPUTY SPEAKER: You have to maintain the dignity. It is not going to happen like that. It is also going into your time. I am advising you that it is all going into your time.

శ్రీ రావుల చంద్రశేఖరరెడ్డి : సార్, వారు కన్వీనియంట్‌గా అన్నీ అనేస్తే ఎలా? మంత్రులు బాధ్యతతో మాట్లాడాల్సిన అవసరముంది. వారు మాట్లాడిన ప్రతి మాటకు విలువ ఉంటుంది. ప్రజలు ఆ మాటలకు అటాచ్ అవుతారు. మంత్రులు బాధ్యతాయుతంగా పవిత్రమైన విధిగా భావించి వ్యవహరించాలి. ఆయన వాడిన పదాలు నేను మరొకసారి మాట్లాడను. Sacred responsibility and duty. పవిత్రమైన రాజ్యాంగం మీద ప్రమాణం చేసి మంత్రులుగా విధులు నిర్వహిస్తున్నప్పుడు వాడే పదజాలంలో కొంచెం జాగ్రత్తలు తీసుకోవాలి. వద్దా సార్?

విద్యుత్ రంగం విషయానికొస్తే, ఈ రంగం చాలా ప్రధానమైన రంగం. 2009-10 సంవత్సరంలో మీరు ఆరు వేల కోట్లను ఈ రంగానికి కేటాయించారు. దాంట్లో కేవలం మూడు వేల కోట్ల రూపాయలు మాత్రమే ఫిబ్రవరి 2010 వరకు విడుదల చేశారు. మిగతా నిధులు రిలీజ్ చేయలేదు. ప్రస్తుత సంవత్సరం బడ్జెట్ చూస్తే 2011-11 సంవత్సరంలో ఈ రంగానికి 4500 కోట్లు మాత్రమే కేటాయించారు. దీనివలన విద్యుత్ రంగం బాగుపడుతుందా? మెరుగవుతుందా? రైతులకు వ్యవసాయానికి తొమ్మిది గంటలపాటు విద్యుత్ ఇస్తామన్నారు. ఇంతకు ముందు ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ ఒక మాట అన్నారు. మేం అయిదు సంవత్సరాలకు మ్యానిఫెస్టో పెట్టాం అన్నారు. ఎల్‌బి స్టేడియంలో మొదటిరోజే తొలి సంతకం ఎందుకు పెట్టారు? అప్పుడే చెప్పాలి కదా సార్.

(అధికార పక్ష సభ్యుల నుంచి అంతరాయం)

MR. DEPUTY SPEAKER : It is not right.

శ్రీ రావుల చంద్రశేఖరరెడ్డి : అధ్యక్షా, ముఖ్యమంత్రిగా పదవీ ప్రమాణ స్వీకారం చేసిన మొదటి రోజే మొదటి సంతకం పెడుతూ, ఆరు కేజీల బియ్యం నుంచి ముప్పై కిలోలు, వ్యవసాయదారులకు ఉచిత విద్యుత్‌ను ఏడు గంటలనుంచి తొమ్మిది గంటలు ఇస్తామని అప్పుడు చెప్పి, కన్వీనియెంట్‌గా అయిదేళ్లకు మ్యానిఫెస్టోలో పెట్టామని, ఇపుడు కాదని అంటున్నారు. పోయినసారి కూడా ఇదే చేశారు సార్. రెండు వందల రూపాయల ఫించను అన్నారు. మొదటి విడత, రెండో విడత, మూడో విడత ఇందిరమ్మ గ్రామాలు అన్నారు. అపుడు మంజూరు చేశారు. ఇపుడు కార్డుల ఏరివేత మొదలుపెట్టారు. కార్డుల ఏరివేతలో మొదటి విడత, రెండో విడత, మూడో విడత అంటున్నారు. ఏమిటి సార్ ఇది? రాష్ట్ర ప్రభుత్వం మొన్న ఎన్నికలకు వెళ్లినపుడు పాత వాగ్దానాలు కొనసాగుతాయని, రెండే రెండు కొత్త వాగ్దానాలు చేస్తున్నామని చెబుతూ, ముప్పై కిలోల బియ్యం రేషన్ షాపుల ద్వారా ఇస్తామని, వ్యవసాయదారులకు తొమ్మిది గంటల ఉచిత విద్యుత్ ఇస్తామన్నారు. మొదటిరోజే ఆయా ఫైళ్లపై సంతకం పెట్టారు. అందుకని మేం అడుగుతున్నాం. మీరు వాగ్దానం చేసి మొదటి సంతకం చేసిన వాటి విషయంలో అమలు గురించి అడుగుతున్నాం. మొదటి సంతకం చేసిన వ్యక్తి ఇపుడు మన

మధ్య లేరు. ఇవాళ ముఖ్యమంత్రిగారు ఆయన మాట మీద నిలబడే విధంగా బడ్జెట్‌లో కేటాయింపులు లేవు. విద్యుచ్ఛక్తి రంగానికి కేటాయింపు 4500 కోట్ల రూపాయలు తగ్గించారు. 2009-10 సంవత్సరంలో విద్యుత్ కొనుగోలు వ్యయం గురించి మీరు చెప్పాల్సిన అవసరముంది. ఇపుడు కొత్తగా ఇంధన సర్‌ఛార్జ్, ఫ్యూయల్ సర్‌ఛార్జ్ అడ్జస్ట్‌మెంట్ అంటున్నారు. దీనికి 600 కోట్ల రూపాయలు అంటున్నారు. మీరు సబ్సిడీ ఇస్తారా, ప్రజల మీద భారం వేస్తారా? ఏమి చేస్తారో చెప్పాల్సిన అవసరముంది. విద్యుత్ రంగం ఎంతో ప్రధానమైన రంగం. మీరు ఇవాళ ప్రైవేట్ రంగంవైపు మొగ్గుజూపుతునానరు. ప్రైవెట్ రంగంలో ఈ మధ్యనే కొన్ని యూనిట్లకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. వాటికి ప్రభుత్వం వెచ్చిస్తున్న నిధులు ఎంత? జెన్‌కో వాటా ఎంత? రాష్ట్ర ప్రభుత్వం జెన్‌కోకు ఇప్పటికే 12 వేల కోట్ల రూపాయల అప్పు ఉంది. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సంస్థలకు ఇవ్వాల్సిన రాయితీల మొత్తం ఎంతో లెక్కలు చెప్పండి. రాష్ట్రంలో కొత్తగా విద్యుదుత్పాదన యూనిట్లు రావడం లేదు, విద్యుత్ ఉత్పత్తి లేదు. రాష్ట్ర ప్రభుత్వం ఆ రంగంలో డబ్బులు పెట్టడం లేదు కానీ ఇపుడు ప్రైవేట్ రంగం అంటున్నారు. మనం రాష్ట్రాన్ని ఎటు తీసుకపోతున్నాం? ఒకవైపు లిఫ్ట్ ఇరిగేషన్లను పెద్ద ఎత్తున మొదలుపెట్టాం. వాటికి అవసరమైన కరెంటు ఎక్కడినుంచి తెస్తారు. వాటికి ఏమైనా టైఅప్ ఉందా? ప్రాజెక్టుల కింద పెద్ద పెద్ద కాలువలు తవ్విన చోట చెట్లు మొలుస్తున్నాయి. అక్కడ నీరు ఎపుడు పారుతుందో ప్రభుత్వం ఆలోచించాలి. విద్యుత్ పంపిణీ వ్యవస్థలో చాలా లోపాలున్నాయి. ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్‌లలో లోపాలున్నాయి. విద్యుత్ చౌర్యం జరుగుతుంది. పిల్‌ఫెరేజ్, పీఎల్‌ఎఫ్ ఉంది. వీటి విషయంలో మమ్మల్ని ఒకసారి ఎన్‌లైటెన్ చేయమనండి. ఈ ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. విద్యుత్ సంస్థలలో 1200 పైగా ఇంజనీర్ల పోస్టుల ఖాళీగా ఉన్నాయి. మూడు వేల లైన్‌మెన్ పోస్టుల ఖాళీలున్నాయి. ఈ ఖాళీలను ఎపుడు భర్తీ చేస్తారు? గ్రామస్థులే ఆపరేట్ చేసుకోవడం వలన షార్ట్ సర్క్యూట్ వలన, కరెంట్ షాక్‌తో వేలాది మంది రైతులు చనిపోతున్నారు. గ్రామాలలో ఫ్యూజ్ పోతే వేయడానికి లైన్‌మెన్‌లు లేరు, పర్యవేక్షించడానికి అసిస్టెంట్ ఇంజనీర్లు లేరు. దయచేసి వీటి విషయంలో దృష్టి పెట్టాలని కోరుతున్నారు. ఈ రంగానికి అవసరమైన నిధులు ఇవ్వాల్సిన అవసరముంది. ఇప్పటికే ఈ రంగంలో తాత్కాలిక ప్రాతిపదికన పనిచేస్తున్న అన్‌స్కిల్డ్ వారికి ట్రైనింగ్ ఇచ్చి వారిని ఆయా సంస్థలలో అబ్‌జార్బ్ చేస్తారా లేదా? వారిని ఏమి చేయదలచుకున్నారు? విద్యుత్ రంగం మీద మరింత దృష్టి పెట్టాలని మీద్వారా ప్రభుత్వాన్ని మరోసారి కోరుతున్నాను. మీరు ఈ రంగానికి ఈ బడ్జెట్‌లో కేటాయించిన మొత్తం అవసరానికి తగినట్లుగా లేవు. ప్రజల అవసరాలకు తగినట్లుగా, ప్రజల డిమాండుకు తగినట్లుగా కేటాయింపులు చేయడం లేదని ప్రభుత్వం మీద మా అభియోగం .

అదే విధంగా పౌర సరఫరాల శాఖను తీసుకొంటే మంత్రిగారు ఈరోజు ఉదయం సభలో చెప్పినది మనమందరం చూశాం. మహిళా సభ్యులు ఆవేదనను, బాధను మనం చూశాం. ఆ అంశాన్ని మీరు ఇంకో సందర్భంలో చర్చిద్దామన్నారు. వాస్తవంగా ఇవాళ గ్రామాలలో రేషన్ సరకుల విషయంలో చాలా ఇబ్బంది ఉంది. రేషన్ కార్డులు ఎవరు కావాలంటే వారు రండి అని ఎన్నికలకు ముందు మైకుల్లో ప్రకటించారు. వచ్చినవారికి మీరు ఎవరికంటే వారికి ఇచ్చారు. ఇపుడు మీకు వారి అవసరం తీరిపోయింది. ఓట్లు అయిపోయాయి. ఇపుడు వెతికి వెతికి తీసివేస్తున్నారు. మొన్న మంత్రివర్గంలో చర్చకు వచ్చినట్లుగా పత్రికల్లో చూశాను. నాలుగు చక్రాల బండి అంటే తోపుడు బళ్లను కూడా నాలుగు చక్రాల బండి అని మీరు తీసివేశారు.

(అధికార పక్ష సభ్యుల నుంచి అంతరాయం)

మంత్రివర్గంలో ఒక మంత్రి ప్రశ్నించినట్లు నేను పత్రికల్లో చదివాను. కార్డుల ఏరివేత కార్యక్రమం కూడా ప్రహసనంగా మారింది. అవసరం తీరిపోయింది కనుక ప్రజల నుంచి కార్డులు తీసివేసి సబ్సిడీ భారాన్ని తగ్గించుకొనే ప్రయత్నం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఈ విషయమై తీవ్రంగా చర్చించుకుంటున్నారు. దానిమీద ప్రభుత్వం దృష్టి పెట్టాలని, వాస్తవాలను సభకు వివరించాల్సిన అవసరముందని కోరుతున్నాను. పేదలకు ఇస్తున్న కిరోసిన్ కోటా తగ్గిపోయింది. ఎల్పిజి కనెక్షన్ ఉన్నవారికి కిరోసిన్ తగ్గిస్తునానరు. కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు ఇచ్చిన కోటా తగ్గిపోయింది. గ్రామీణ ప్రాంతాలలోని డీలర్లకు మీరు స్పష్టమైన ఆదేశాలిచ్చారు.

శ్రీ జూపల్లి కృష్ణారావు : అధ్యక్షా, మీద్వారా సభ్యులకు, రాష్ట్ర ప్రజానీకానికి సమాచారం కొరకు చెబుతున్నాను. నాలుగు చక్రాల బండి గానీ, 750 చదరపు అడుగుల ఇల్లు గానీ, పర్మనెంట్ మైగ్రేషన్‌ల గురించి గానీ ఫైనల్ డెసిషన్ తీసుకోలేదు. It is at the enquiry stage. అవసరమనుకుంటే ఒకటికి నాలుగు సార్లు అయినా ఎంక్వయిరీ చేస్తాం. అర్హత ఉన్న ఏ ఒక్కరికీ కూడా కార్డులు తీసివేయబడదు. Kindly make note.

శ్రీ రావుల చంద్రశేఖరరెడ్డి : అధ్యక్షా, మీకు కూడా ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వు పంపిస్తాను. ఈ ఉత్తర్వులో చాలా స్పష్టంగా ప్రభుత్వం ఆదేశించింది. ఈ ఉత్తర్వులను కలెక్టర్‌లు తహశీల్దారులకు పంపించారు. ఎల్పీజీ కనెక్షన్ ఉంటే కిరోసిన్ ఇవ్వవద్దని రిఫరెన్స్ కూడా ఉంది. హైదరాబాదులో సివిల్ సప్లైస్ కమీషనర్ లేఖ సీసీఎస్/పీడిఎస్ నంబరు7238, తేది.3.2.2010. మన పౌర సరఫరాల మంత్రిగారి శాఖ.

శ్రీ జూపల్లి కృష్ణారావు : అధ్యక్షా, 7.1.2010 తేదీన జారీ చేసిన జీవో కిరోసిన్‌కు సంబంధించినది. గతంలో ఉన్నటువంటి విధానం ఏదైతే ఉందో, కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన కోటా అలాగే ఉంది. డిస్ట్రిబ్యూషన్‌లో ఇన్‌ఈక్వాలిటీ ఉంది కాబట్టి స్ట్రీమ్‌లైన్ చేయడం కొరకు, రెగ్యులేట్ చేసి అందరికీ అందించే ఏర్పాటు కొరకు జీవో ఇచ్చాం. పింక్ కార్డు ఉన్నవారికి ఎల్పిజి ఉంటుంది. LPG is different. దీపం కనెక్షన్ ఉన్నవారికి ఎక్కడా కూడా కట్ చేయలేదు. If you want I will give total number of ration cards municipality-wise, mandal-wise and village-wise statistics right now.

శ్రీ రావుల చంద్రశేఖరరెడ్డి : అధ్యక్షా, నేను out of context కోట్ చేయడం లేదు. నావద్ద ఆర్డర్ కాపీ ఉంది.

MR. DEPUTY SPEAKER : You send that copy.

శ్రీ రావుల చంద్రశేఖరరెడ్డి : అధ్యక్షా, నేను చెప్పిన విషయాన్ని మంత్రిగారు డినై చేయలేదు. ప్రభుత్వంనుంచి ఆదేశాలు వచ్చాయని నేను చాలా స్పష్టంగా చెప్పాను. పౌర సరఫరాల కమీషనర్ ఆ ఆదేశాలు జారీ చేశారు. ఎల్పీజీ కనెక్షన్ ఉన్నవారికి, తెల్లకార్డులు, ఎఎవై కార్డులు ఉన్నవారికి క్యాటగిరైజేషన్‌తో ఒక ఉత్తర్వు పంపించారు. ఆ ఉత్తర్వు తప్పు అయితే ఉపసంహరించుకోండి. జారీ చేసిన అధికారి మీద చర్యలు తీసుకోండి. ఓటర్ల అవసరం తీరిపోయింది కాబట్టి ఇలా చేస్తున్నారా?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : ఆ కాపీ పంపించండి.

శ్రీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి ః అధ్యక్షా, చాలా చోట్ల రేషన్ కార్డుల వెరిఫికేషన్ చేస్తున్నాం కానీ తొలగించడం లేదని మంత్రిగారు చెబుతున్నారు. కానీ ఆయా కార్డుదారులకు రేషన్ ఇవ్వడంలేదు. ఏమి చెప్పారంటే........

(అంతరాయం)

సార్, కార్డులు జారీచేసే సమయంలో ఐరిస్ టెక్నాలజీ పెట్టారు.

మ.1.50

సార్, అప్పుడు రేషన్ కార్డులు ఇచ్చేటప్పుడు ఐరిష్ అని ఏదో టెక్నాలజీ పెట్టి ఫొటోలు తీశారు కదా. ఇప్పుడు మరలా అంత తొందరగా అవి బోగస్ ఎందుకయ్యాయి? అంత తొందరగా మీ ఆలోచనలో మార్పెందుకు వచ్చింది? పాత సామెత ఒకటి, ఓడ దాటినంత సేపు ఓడ మల్లయ్య, ఓడ దాటిన తరువాత బోడి మల్లయ్య లాగా ఈ స్కీము వచ్చింది. ఎందుకు సార్ పేదవాళ్లను ఇబ్బంది పెడతారు? ఇదే సందర్భంలో పెన్షన్లకు సంబంధించి కూడా వెరిఫికేషన్ జరుగుతున్నది. అప్పుడు ఎవరు అడిగితే వాళ్లకు పెన్షన్లు ఇచ్చారు. ఎందుకంటే ఓటు కావాలి, అర్జంటు ఉంది కాబట్టి ఇచ్చారు. ఆ పెన్షన్ ద్వారా మీరు ఓటు వేయించుకొని ఇప్పుడు తొలగించడానికి కారణాలు చెబుతున్నారు. నేనడుగుతున్నాను, మొన్న శైలజానాథ్ గారు మాట్లాడుతూ, ఎవరికన్నా ఆలోచన వచ్చిందా అన్నారు. శైలజానాథ్ గారు గుర్తు పెట్టుకోవాలి. ఆంధ్రప్రదేశ్‌లో మొట్ట మొదటిసారి పేదలకు పెన్షన్లు ఇచ్చింది ఎన్‌టి రామారావు గారు. ఆ పథకం పెట్టింది ఎన్‌టి రామారావు గారు. శైలజానాథ్‌గారు కొత్తగా వచ్చినా, తెలియకపోతే ఎట్లా?

సార్ అప్పుడు రూ.30/- పెన్షన్ ఇస్తే కుటుంబం మొత్తానికి సరుకులు వచ్చేవి. చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయిన తరువాత రూ.75/- చేశారు. రూ.75/- లకి సరుకులు ఎంత వచ్చేవో, మీరిచ్చే రూ.200/-లకు ఎంతొచ్చేవో ఒక్కసారి చూడండి. మేమే మొట్టమొదటి సారి పెన్షన్లు ఇచ్చాం, మేమే మొట్ట మొదటి సారి కార్డులు ఇచ్చాం అంటే, ఇదెక్కడి అసత్య ప్రచారం సార్? ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత ఎన్‌టి రామారావు గారు ముఖ్యమంత్రిగా ఉండగానే మొట్ట మొదటిసారి పెన్షన్ల పథకం వచ్చింది. పక్కా ఇళ్ల నిర్మాణం జరిగింది. సబ్సిడీ బియ్యం పథకం వచ్చింది కాదంటారా చెప్పండని నేను అడుగుతున్నాను. ఇళ్ల నిర్మాణం కార్యక్రమాన్ని ఎవరూ క్రెడిట్ క్లెయిమ్ చేసే పరిస్థితి లేదు. సబ్సిడీ బియ్యం గానీ, పక్కా ఇళ్ల నిర్మాణం గానీ, ముసలి వాళ్లకు, బీద వాళ్లకు పెన్షన్లు ఇవ్వడం గానీ, భర్త చనిపోయిన దీనురాలికి పెన్షన్లు ఇవ్వడం గానీ, జన్మభూమి గానీ మరొకటి గానీ పెన్షన్లు ఇవ్వాలనే ఆలోచన వచ్చింది మా హయాంలోనే. మీరు అనుసరించారు తప్ప కొత్తగా తేలేదు. ఒక్కసారి ఆలోచించండి.

నిత్యావసర వస్తువుల ధర పెరిగిందంటే కందిపప్పు ధర పెరిగిందంటే ప్రభుత్వం సొల్యూషన్ ఏమిటి? శెనగపప్పు తినండి అంటున్నారు. చక్కెర ధర పెరిగిందంటే, కేంద్ర మంత్రి ఒక మాట చెప్పారు. చక్కెర తినకుండా ఉంటే చచ్చిపోతారా అన్నారు.

(ట్రెజరీ బెంచెస్ నుంచి అభ్యంతరం)

ఆ మాట అన్నారు సార్. On record అన్నారు సార్. కావాలంటే నేను మీకు పంపిస్తాను(పేపర్ చూపిస్తూ). సార్ ఇవన్నీ కూడా షార్ట్‌కట్ మెథడ్స్‌గా అనాలోచిత వ్యాఖ్యానాలు మంత్రి వర్గ స్థాయిలో ఉన్న పెద్దలు చేయకూడదు. పేదల మనోభావాలతో ఆడుకోకూడదు, పేదలను కించపరచకూడదు. సన్నబియ్యం సంపన్నులు తినాలి, పేదలేమో దొడ్డు బియ్యం తినాలి. ఇదేమి థీరీ సార్. కొత్త, కొత్త ఆలోచనలు ఈ మంత్రి వర్గానికి రావడం అత్యంత శోచనీయం, బాధాకరం. ఈ బోగస్ కార్డుల పేరుతో ఏరివేత వివక్షతతో కూడుకున్నది. రాజకీయ కోణంలో చూస్తున్నారు. వివక్షత కొనసాగుతున్నది. ఈ బోగస్ కార్డుల ఏరివేత ప్రహసనంగా మారింది. అధికార పార్టీ నాయకులు చేతివాటం అందులో చూపిస్తున్నారు. ఇది మంచిది కాదని నేను హెచ్చరిక చేస్తున్నాను.

వైద్య, ఆరోగ్యం విషయంలో ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది. మంత్రులకైతే కొరత లేదు, ముగ్గురు, నలుగురు ఉన్నట్లున్నారు. కానీ డాక్టర్ల కొరత పెద్దయెత్తున వచ్చింది. ప్రైమరీ హెల్తు సెంటర్లలో డాక్టర్లు లేరు. అదేవిధంగా రిఫరల్ హాస్పిటళ్లలో డాక్టర్లు లేరు. నేను మంత్రి గారికి ఉత్తరం రాసాను. ఆయన మొన్న మా మీద ఒక పైల్డు ఎలిగేషన్ చేశారు, ఎంఎల్ఏలు ఎవరూ హాస్పిటళ్లలో అడ్వయిజరీ మీటింగులు పెట్టడం లేదని. అది తప్పు, సత్య దూరం. మేము మీటింగులు పెడుతున్నాం. కానీ డాక్టర్లు లేరు, మందులు లేవు. పేషెంట్లను 108 కార్పోరేట్ హాస్పిటళ్లకు తీసుకు వెళుతుంది గానీ ప్రభుత్వ హాస్పిటళ్లలో వైద్యం జరగడం లేదు. దయచేసి దీనిమీద దృష్టి పెట్టవలసిన అవసరం ఉందని నేను ఈ సందర్భంగా కోరుతున్నాను. బడ్జెట్ కేటాయింపులు కూడా కేవలం ఆరోగ్యశ్రీకి తప్ప మిగతా వాటికి ప్రపోర్షనేట్‌గా పెరగలేదు. 2008-09, 2009-10, 2010-11 మేము కంపేర్ చేశాము. ప్రపోర్షనేట్‌గా మన ఆదాయానికి తగ్గట్టుగా, అవసరాలకు తగ్గట్టుగా ప్రభుత్వ ఆసుపత్రుల నిర్వహణ లోపభూయిష్టంగా ఉంది. వాటిని నిర్వీర్యం చేస్తున్నారు. వాటి మీద దృష్టి పెట్టండి. ప్రభుత్వ ఆసుపత్రులలో డాక్టర్లు ఉండవలసిన అవసరం ఉంది. కాబట్టి వీటి మీద దృష్టి పెట్టవలసిన అవసరం ఉందని నేను ఈ సందర్భంగా కోరుతున్నాను. విద్యారంగం విషయానికొస్తే, డ్రాపవుట్లు విపరీతంగా పెరుగుతున్నాయి.

MR.DEPUTY SPEAKER : You have taken lot of time Chandrasekhara Reddy garu.

(తెలుగు దేశం పార్టీ సభ్యుల అభ్యంతరం)

I am just reminding the Member. Why are you getting excited?

శ్రీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి : సార్, సోషియో ఎకనమిక్ సర్వే పేజీ నెం.262, ఇది ప్రభుత్వం మాకు ఇచ్చింది. డ్రాపవుట్లు ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు తీసుకుంటే 60 శాతం ఉంది. మన ప్రభుత్వ పాఠశాలలు ఎట్లా పని చేస్తాయి? మనం రకరకాల సక్సెస్ స్కూళ్లంటున్నాము. టోటల్‌గా ఫెయిల్ అయ్యాయి. ఇంగ్లీషు మీడియం అన్నాము. పుస్తకాలే రాకపోయే. టీచర్ల రిక్రూట్‌మెంట్ నిలిచిపోయింది. మీరు డిఎస్సీ ఎన్ని సార్లు కండక్ట్ చేశారు? ఒకే ఒక్కసారి డిఎస్సీ కండక్ట్ చేశారు. ఇప్పటిదాకా టీచర్ల నియామకం లేదు. ఎట్లా జస్టిఫై చేస్తారు? ఇది శ్రేయో రాజ్యం అనుకోవాలా? సంపన్న రాజ్యం అనుకోవాలా? ఏమనుకోవాలి. 2008, డిఎస్సీ తరువాత చెప్పండి ఎన్ని డిఎస్సీలు నిర్వహించారో? రిక్రూట్‌మెంట్ నిలిపి వేసి ఇప్పటికీ ఇంకా ఆర్డర్స్ ఇవ్వలేదు. అనేక పాఠశాలల్లో తరగతి గదులు లేవు, టాయిలెట్స్ లేవు. మధ్యాహ్న భోజన పథకానికైతే వంట గదులు లేవు. త్రాగడానికి గ్లాసులు లేవు. తినడానికి ప్లేటు లేదు. వండడానికి పాత్రలు లేవు. ఇది అధ్వాన్న భోజన పథకం

కింద మీరు మార్చేశారు. ప్రజలు మీ గురించి ఆలోచన చేస్తున్నారు. మిడ్‌డే మీల్సు స్కీము ప్రహసనంగా మారింది. క్వాలిటీ లేదు. ఆఖరుకి వంట చేసిన వాళ్లకు వేతనాలు కూడా ఇవ్వడం లేదు. కేంద్ర ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకొన్నది. మధ్యాహ్న భోజన పథకాన్ని నీరుగార్చారు. డ్రాపవుట్లు పెరిగాయి. దుర్వినియోగం అవుతున్నది. వంటచేసిన బీద మహిళలకు కూడా మీరు కన్వర్షన్ ఛార్జిలు ఇవ్వడం లేదు. వాళ్లను ఇబ్బందుల పాలు చేస్తున్నారు. దయచేసి విద్యా రంగాన్ని ఇంత నిర్లక్ష్యం చేయడం భావ్యం కాదని నేను ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను. మహిళలు ఈ డబ్బులు అడగడానికి పోతే వాళ్ల మీద లాఠీ ఛార్జి చేస్తున్నారు. సార్, హోం మంత్రి గారిని నేను తప్పు పట్టడం లేదు గానీ మహిళల మీద లాఠీఛార్జి చేయడం అన్యాయం కదా సార్. ఏమైనా అంటే మీరున్నప్పుడు అవి చేశారు, ఇవి చేశారు అంటారు. ఎన్నేళ్లు మా గురించి మాట్లాడి పబ్బం గడుపుకుంటారు?

సర్వశిక్షాఅభియాన్ స్కీము వచ్చింది. ఈ డబ్బులన్నీ సరసంగా కొట్టేశారు. ఆ కేసు ఏమైందో ఎవరికీ తెలియదు. రెసిడెన్షియల్ స్కూళ్లు వచ్చాయి. ఆ నిర్మాణం వెలుగుబంటికి ఇచ్చారు. ఆ కేసు ఏమైందో ఎవరికీ తెలియదు. What happened to Velugubanti Suryanarayana? What happened to Sarva Siksha Abhyaan? సార్ ఈ సర్వాశిక్షా అభియాన్‌లో దుర్వినియోగమైన డబ్బుల కేసు ఏమైంది? సార్, తమరే ఛైర్మన్‌గా ఉన్నారని అంటున్నారు. సార్ రెసిడెన్షియల్ స్కూళ్లకు సంబంధించి వెలుగుబంటి సూర్యనారాయణ వల్లనే అన్ని తప్పులు జరిగాయని మంత్రులు చెబుతున్నారు.

MR.DEPUTY SPEAKER : Please don't take his name.

శ్రీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి : సార్ ఆయన నేరస్థుడు సార్. ఆయన పేరు కూడా తీసుకోకూడదా? Allegation is made against him. నాకు తెలిసిన దానికంటే మీకే లోతుగా తెలుసని మావాళ్లు చెబుతున్నారు సార్. ఒక్కసారి ఎకనమిక్ సర్వే తెలియచేయమనండి. లిటరసీ మీద గానీ, స్కూల్ డ్రాపవుట్ల మీద గానీ అదేవిధంగా గరల్ ఛైల్డ్‌కు సంబంధించిన లిటరసీ పర్సెంటేజీ గానీ ఎలార్మింగ్‌గా ఉంది. దయచేసి దృష్టి పెట్టాలి. హయ్యర్ ఎడ్యుకేషన్ మినిస్టర్ గారున్నారు. యూనివర్సిటీలు ఎడాపెడా ప్రారంభించాము. యూనివర్సిటీలు పెట్టాలి కానీ ఈ సంవత్సరం మీరు యూనివర్సిటీ బిల్డింగులకు రూ.20 కోట్లు కేటాయించారు. అవి ఎందుకు పనికొస్తాయి? ఒక దగ్గర గోడ కడతారా? ఒక దగ్గర కాంపౌండ్ వాల్ కడతారా? ఎట్లా చేస్తారు?

మ.2.00

ఈ రూ.20 కోట్లతో యూనివర్సిటీలకు భవనాలు ఎట్లా వస్తాయో దయచేసి మీరు చెప్పాలి. టెక్నికల్ ఎడ్యుకేషన్ గాని, మెడికల్ ఎడ్యుకేషన్ గాని, ఇంజనీరింగ్ గాని, మీరు ఏ రంగం తీసుకున్నా కూడా వ్యవసాయాన్ని ఎట్లాగైతే కుప్పకూల్చారో అట్లాగే విద్యా రంగాన్ని కూడా అదే రకంగా చేయబోతున్నారు. నిన్న మొన్న మనం చూశాం. మెస్ చార్జీలు లేకపోతే మూడు రోజులపాటు ఆదిలాబాద్‌లో ఆడపిల్లలకు అన్నం పెట్టకపోతే స్పృహ కోల్పోయారు, వాళ్లని రిమ్స్ హాస్పిటల్‌లో చేర్చారు. మెస్సులన్నీ కూడా మెస్ చేసిపడేశారు. వాటి నిర్వహణ లోపభూయిష్టంగా వుంది. వాటిని పట్టించుకోవాలి. మంచిర్యాలకు వేణుగోపాలాచారి గారు వెళ్లొచ్చారు. మంచిర్యాలలో నడిచే ఆడపిల్లల హాస్టల్లో మూడు రోజులపాటు భోజనాలు లేవు. మధ్యాహ్న భోజన పథకం కోసం ధర్నా. హాస్టల్లో భోజనం కోసం ధర్నా. కన్వర్షన్ చార్జెస్ కోసం ధర్నా. స్కాలర్‌షిప్పులకు ధర్నా, ఉపకారవేతనాలు

అదేవిధంగా ఫీజు రీఇంబర్స్‌మెంట్ కోసం ధర్నా. దేనికి సార్ ధర్నాలు జరగందీ? అన్నింటికి ధర్నాలు చేస్తేనే తప్ప, ప్రభుత్వంలో చలనం గాని, కదలిక గాని లేని దుస్థితి రావడం ఇది దౌర్భాగ్యం కాదా? మీరు చెప్పండని చెప్పి ఈ సందర్భంగా మిమ్మల్ని అడుగుతున్నాను. సార్, ఇవాళ ఎడ్యుకేషన్‌కు సంబంధించిన కేటాయింపులు కూడా మన అవసరానికి తగ్గట్టుగా లేవు. నేను వివరాల్లోకి వెళ్లడం లేదు. మీరు నా వైపు చూస్తున్నారు. నేను ముగించాల్సిన అవసరముంది. మూడు, నాలుగు అంశాలు చెప్పి నేను ముగిస్తాను. సార్, సంక్షేమ రంగం తీసుకుంటే అత్యంత సంక్షోభంలో వుంది.

MR. DEPUTY SPEAKER: How much time more do you need Chandra Sekhar Reddy garu?

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి : సార్, మా పార్టీకి మీరిచ్చిన సమయం 90 నిమిషాలు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : ఔనండీ.. నేను మిమ్మల్ని అడుగుతున్నాను. పూర్తి చేయడానికి మీకు ఇంకా ఎంత సమయం కావాలి?

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి : సార్, ఈ డిస్టబెన్సెస్ లేకపోతే అయిపోయేది.

MR. DEPUTY SPEAKER: We also have to do some self-introspection. Why is the disturbance coming అనేది కూడా మనం చూడాలి.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి : రేపు కంటిన్యూ చేయమంటారా సార్?

MR. DEPUTY SPEAKER: Yes. The House is adjourned to meet again at 9-00 AM tomorrow, i.e, Friday, the 26th of February, 2010.

(The House then adjourned at 2-23 PM to meet again at 9-00 AM on Friday, the 26th of February, 2010)